


ESTD: 1999

www.voodayam.com

# వుదయం




వరంగల్ | 14-03-2026 శనివారం | సంపుటి : 11 | సంచిక : 266 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur | Follow us on

# మూసీపై వెనకడుగులేదు

## హైదరాబాద్‌ను కాపాడుకోవాలంటే మూసీ ప్రక్షాళన తప్పదు



● నగరానికి మూసీ నది లైఫ్‌లైన్ ● మూసీ నదిపై 30 ఏళ్లుగా మంచి పాలసీ ఏదీ లేదు ● మేం ఉత్తమ విధానాన్ని ఎంచుకుంటున్నాం ● ప్రతిపక్షాలు ఎందుకు వద్దంటున్నాయో అర్థం కావడం లేదు

**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్ మహా నగరాన్ని అన్ని విధాలుగా కాపాడుకోవాలంటే మూసీ నది ప్రక్షాళన తప్పనిసరి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాబోయే రోజుల్లో 2 కోట్ల జనాభాకు చేరుకునే ఈ నగరానికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలంటే ఉత్తమమైన కార్యాచరణ ప్రణాళికను అనుసరించాలని చెప్పారు. తెలంగాణకు ఆయువుపట్టైన హైదరాబాద్ నగరం ఆర్థికంగా, పర్యావరణ పరంగా, సాంస్కృతిక పరంగా, వారసత్వ పరంగా మరింత ఎత్తుకు ఎదగాలంటే జీవరేఖగా ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింపజేయాలని అభిలషించారు. ఇందుకోసం తాను 2 ఏండ్ల నుంచి నిరంతరం అధ్యయనం చేస్తున్నానని, అనేక మంది నిపుణులతో చర్చిస్తున్నాని సీఎం తెలిపారు.

గండిపేట నుంచి బాపూఘాట్ వరకు మూసీ నదిని తొలిదశలో 7 వేల కోట్ల రూపాయలతో శుద్ధి చేసి సుందరీకరించనుంది. 21 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాంతాన్ని తొలి ఫేజ్‌లో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్ విడుదలైంది. ఈ మేరకు అధికారులు శుక్రవారం జరిగిన రివర్ మూసీ రిజునివేషన్ కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎం.డి. ఈ వెంకట నర్సింహారెడ్డి మూసీ పునరుద్ధరణ వివరాలను ప్రజంటేషన్ గా ఇచ్చారు. 5 జోన్లుగా విభజించి నగరంలో గండిపేట నుంచి మొదలై గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవునా ప్రవహించే మూసీ నదిని సుందరీకరణ నిమిత్తం 5 జోన్లుగా విభజించారు.

అంతర్జాతీయ కంపెనీలైన మెన్ హార్డ్, కృష్‌మాన్ అండ్ వేక్ ఫీల్డ్ రియోస్ కన్సార్షియమ్‌కు మాస్టర్ ప్లానింగ్ బాధ్యతలు అప్పగించారు. జలమండలికి కేటాయించి ఉన్న గోదావరి జలాలు 20 టీఎంసీల్లో 1.75 టీఎంసీ తాగునీటికి..2.5 టీఎంసీలను మూసీ పునరుద్ధరణ కోసం వినియోగిస్తారు. 365 రోజులు మూసీలో నీళ్లు ప్రవహిస్తూ ఉండేలా గోదావరి జలాలను వాడుకుంటారు. 55 కిలోమీటర్ల పొడవునా 9 కొత్త వంతెనలు, 3 బ్యారేజీలు నిర్మిస్తారు. ఇప్పటికే ఉన్న 5 వంతెనలను పునరుద్ధరిస్తారు.

## దద్దరిల్లిన దుబాయ్

### 13వ రోజు యుద్ధం మరింత ఉద్రిక్తం

● పేలుళ్లతో కకావికలైన పశ్చిమాసియా అర్థిక కేంద్రం ● వరుసగా బాంబు పేలుళ్లతో దట్టమైన పొగలు ● ఇరాన్ నూతన సుప్రీం లీడర్ ప్రాణాలకు ముప్పు? ● ఖమెనీ సజీవంగానే ఉన్నప్పటికీ తీవ్రంగా గాయపడి ఉంటారు : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ● శాంతి దౌత్యం కోసం భారత్ వైపు చూస్తున్న యుఎఇ, ఇరాన్ ● ఇరాక్‌లో కూలిన అమెరికా విమానం, నలుగురు మృతి ● నాలుగు విమానాలను కోల్పోయిన అమెరికా ● టెహ్రాన్‌లో పేలుడు



**వుదయం డెస్క్, మార్చి 13 :** మధ్య ప్రాచ్య ఆర్థిక కేంద్రంగా ఉన్న దుబాయ్‌లోని భవనాలను కుదిపేస్తూ శుక్రవారం పలు ప్రాంతాలలో పేలుళ్లు చోటు చేసుకున్నాయి. దీనితో నగర నడిబొడ్డు ప్రాంతం నుంచి దట్టమైన పొగలు వెలువడ్డాయని ఎఎఫ్‌పి వార్తా సంస్థ విలేకరి వెల్లడించారు. తొలి పేలుడు సమయంలో ఘటనా స్థలి దగ్గర ఉన్న ఎఎఫ్‌పి విలేకరి మాట్లాడుతూ, ఆ పేలుడు దగ్గర ఉన్న భవనాలను కుదిపివేసేంత శక్తిమంతమైందని పేర్కొన్నారు. మరి కొద్ది సేపట్లోనే భారీ పేలుడు ఒకటి చోటు చేసుకుందని చెప్పారు. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకొని ఉన్నట్టు చూపుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లోకి వచ్చాయి. దూసుకువస్తున్న డ్రోన్లను, క్షిపణులను అడ్డుకునే చర్య ఫలితంగా ఏర్పడిన శిథిలాలు, మధ్య దుబాయ్‌లోని ఒక భవనం వెలుపల ఒక చిన్న సంఘటనకు దారితీశాయని దుబాయ్ మీడియా కార్యాలయం తెలిపింది. విజయవంతంగా క్షిపణులను అడ్డుకోవడం నుంచి వచ్చిన శిథిలాలు సెంట్రల్ దుబాయ్‌లోని ఒక భవనం ముఖభాగంలో ఒక చిన్న సంఘటనకు కారణమయ్యాయని అధికారులు ధృవీకరిస్తున్నారు. ఎవరికీ గాయాలు కాలేదని తెలుస్తోంది అని దుబాయ్ మీడియా ఆఫీస్ ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న విస్తృత ప్రాంతీయ సంఘర్షణకు సంబంధించిన దాడుల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించిన నేపథ్యంలో, గురువారం నాడు నగరంలోని ఆర్థిక కేంద్రానికి సమీపంలో ఒక డ్రోన్ కూలిపోయింది; దీంతో ఆ ప్రాంతంలోని పలు సంస్థలు ముందు జాగ్రత్త చర్యగా తమ ఉద్యోగులను అక్కడి నుండి తరలించాయి. మధ్య ప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాన్‌కు ఆపాదించిన వరుస దాడులను ఎదుర్కొంటోంది; దుబాయ్‌లోని పలు కీలక ప్రాంతాలు ఈ దాడులకు గురైనట్లు సమాచారం.

### రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్రంగూడ

పర్యావరణ, అటవీశాఖ అధికారిక ఉత్తర్వులు

అక్కడ మరో భారీ అర్బన్ పార్క్ ఏర్పాటుకు కసరత్తు



2

## మేము ఎప్పుడూ జనంలోనే



### దోపిడీ ఉన్నంతకాలం మావోయిజం ఉంటుంది

● ఆపరేషన్ కగార్ మా ముందు చిన్న విషయం ● గెరిల్లా ఎత్తుగడుల ముందు ఏదీ పని చేయదు ● పార్టీ తప్పుడు నిర్ణయాలతోనే ఈ పరిస్థితి ● మావోయిజాన్ని విస్తరించలేక పోయాం ● ప్రాణాలకు భయపడి మేం పోలీసులకు లొంగిపోలేదు ● కగార్‌కు ముందు అనేక ఆపరేషన్లలో అడవిలో ఉన్నాం ● మా కార్యకర్తలను సమన్వయం చేసుకునేందుకు బయటికి వస్తే అరెస్ట్ చేశారు ● సమాజంలో దోపిడి పూర్తి పోలేదు ● అది ఉన్నంత కాలం మావోయిజం ఉంటుంది ● హిడ్మాది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటర్ ● బస్వరాజుకు కోల్పోవడం బాధించింది ● 2023 తర్వాత గణపతిని చూడలేదు ● మావోయిస్ట్ మాజీ అగ్రనేతలు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి



3

### సిఇసి తొలిగింపుకి ఉభయ సభల్లోనూ ప్రతిపక్షం నోటీసు



3

### ఒమన్‌పై డ్రోన్ దాడి ఇద్దరు భారతీయుల మృతి



### ఉమ్మడి ఎపి మాజీ డిజిపి దొర మృతి

**హైదరాబాద్, మార్చి 13 (వుదయం):** వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, సమర్థవంతంగా హింసను అరికట్టేందుకు గణనీయ కృషి చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర...

మిగతా 2లో...

# గ్యాస్ కొరత లేదు

## పుకార్లు నమ్మొద్దు



● ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు ● అన్ని జిల్లాల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ● జిల్లాకో సమన్వయ కమిటీ ● జిల్లా కలెక్టర్లు పరిస్థితిని ప్రతిరోజు సమీక్షించాలి ● బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు ● మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అసత్య ప్రచారానికి తెరదించి... గ్యాస్ బ్లాక్ మార్కెట్ కు తరలకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎల్‌పిజి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌పిజి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇలాంటి గందరగోళం ఏర్పడడంతోనే రోజు వారీగా 72 శాతం బుకింగ్స్..

మిగతా 2లో...

### ఆర్టిసి సిబ్బంది సమ్మె నోటీసు

రెండు వారాల్లో సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెబాట



**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. తమ డిమాండ్లను తీర్చాలంటూ ఆర్టీసీ జేఏసీ నేతలు రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేశారు. ఫిట్‌మెంట్, ప్రభుత్వంలో విలీనం, పెండింగ్ బకాయిలు, ఆంక్షలు ఎత్తివేయాలంటూ పలు డిమాండ్లు చేశారు. ఈ మేరకు జేఏసీ నాయకులు శుక్రవారం ఆర్టీసీ ఎండీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్నకు, కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. మొత్తం 31 డిమాండ్లతో ఈ సమ్మె నోటీసును సమర్పించినట్లు జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో...

మిగతా 2లో...

## బ్యాంకులకు భారీ టోకరా

### బీఎన్ఆర్ ఇన్‌ఫ్రా , ఎలైట్ ఇన్‌ఫ్రా ఆస్తులు జప్తు

ఎస్ బీ ఐకి రూ. 8.20 కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు రూ. 26.86 కోట్ల నష్టం



**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** నకిలీ పత్రాలతో బ్యాంక్ రుణాలు పోంది మోసాలకు పాల్పడిన బీఎన్ఆర్ ఇన్ఫ్రా, ఎలైట్ ఇన్ఫ్రా సంస్థలకు ఈడీ షాకిచ్చింది. ఆ సంస్థలకు చెందిన ఆస్తులను హైదరాబాద్ జోనల్ కార్యాలయం ఈడీ అధికారులు శుక్రవారం జప్తు చేశారు. రెండు సంస్థలు రూ. 35.05కోట్ల మోసాలకు పాల్పడ్డట్టు వెల్లడించారు. జప్తు చేసిన ఆస్తులు బీఎన్ఆర్ ఇన్ఫ్రా నిర్వహకులు బీరెడ్డి నరసింహారెడ్డి, కంఫార్ట్ సెక్యూరిటీ లిమిటెడ్ డైరక్టర్ అనిల్ బెనిప్రసాద్ అగర్వాల్‌లకు చెందినట్లుగా తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి సుమారు రూ.8.20 కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు రూ.26.86 కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు. మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఈడి అధికారులు వెల్లడించారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా చూపెట్టడం, వివాదాస్పద భూములను బ్యాంక్ గ్యారెంటిలుగా సమర్పించినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఎస్‌బీఐ నుంచి రూ.1 కోటి విలువైన 'బ్యాంక్ గ్యారెంటీ'ని పొందే ఉద్దేశంతో, నిందితులకు కంఫర్ట్ సెక్యూరిటి లిమిటెడ్ ( డైరెక్టర్ అనిల్ బెనిప్రసాద్ అగర్వాల్ )కు మధ్య నకిలీ ఒప్పందం సృష్టించి మోసాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. మోసపూరితంగా పొందిన రుణాలను దారి మళ్ళించి ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు.

## సినిమా టిక్కెట్ ధరల పెంపుపై పాత విధానమే



### 90 రోజుల ముందు జివొ పద్ధతిపై 'సుప్రీం' స్టే

అప్పటికప్పుడు రేట్లు పెంచుకునేందుకు మళ్లీ అవకాశం?

3



## జాతీయ స్థాయిలో నెలసరి సెలవు విధానం మహిళలకు మేలు చేయదు

3

వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీయవచ్చు మూసవిధానం మంచిది కాదు

ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కిస్తూ సుప్రీం కోర్టు వ్యాఖ్య

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టండి

● దర్యాప్తు సంస్థలకు విచారణ ఆదేశించండి ● అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది ● తెలంగాణలో విచారణ సంస్థలు, పోలీసులు అధికార పార్టికి అండగా నిలిచారు ● కేంద్ర హోం, ఆర్థిక శాఖల మంత్రులకు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణలో కొనసాగుతోన్న విచారణ సంస్థలు, పోలీసు అధికారులను నమ్మే పరిస్థితి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో దిగజారిన పరిస్థితులను గాడిలో తీసుకురావాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను.. కేటీఆర్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర తాజా పరిస్థితులను వివరిస్తూ శుక్రవారం హోంశాఖ మంత్రికి లేఖ రాశారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ కేఎల్ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాటెక్ కంపెనీ పైన నమోదైన కేసులు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సాక్ష్యాధారాలను తారుమారు చేసిందని ఆరోపించారు. సేకరించిన సాక్ష్యాధారాలు పోయాయి అని ప్రభుత్వ అధికారులు కోర్టులో చెప్పడం దారుణమన్నారు.

మిగతా 2లో...

## ఇండియాయే శరణ్యం : ఇరాన్, యుఎఇ

**వుదయం డెస్క్, మార్చి 13 :** ఇరాన్, యుఎస్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం 13వ రోజులోకి ప్రవేశించింది. ఆ ప్రాంత వ్యాప్తంగా డ్రోన్, క్షిపణి దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. పేలుళ్లు, విధ్వంసం మౌలిక సదుపాయాలను ఛిన్నాభిన్నం చేసి, పశ్చిమాసియాను హద్దుల అంచుకు తీసుకువెడుతున్నాయి. తొందరలోనే సంఘర్షణ నిలిచిపోకపోతే, అది ప్రపంచ ఆర్థిక, మానవీయ పరిణామాలకు దారి తీయగలదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సంక్షోభం నడుమ, శాంతిని ప్రోత్సహిస్తూ, యుద్ధం చేస్తున్న రెండు పార్టీల మధ్య మధ్యవర్తిత్వం చేయగల సామర్థ్యం ఉన్న కీలక దేశంగా భారత్ అవతరించింది.

సంభావ్య శాంతిదూతగా భారత్‌ను చూస్తున్న యుఎఇ ఇటీవలే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి వెలువడిన ప్రకటనలు ఈ సంఘర్షణలో భారత్ ప్రత్యేక స్థానాన్ని పట్టి చూపుతోంది. భారత్ అటు ఇరాన్‌తోనూ, ఇటు యుఎస్– ఇజ్రాయెల్‌తోనూ బలమైన సంబంధాలను భారత్ కలిగి ఉందని యుఎఇ మాజీ రాయబారి హుస్సేన్ హసన్ మీర్జా సహా పలువురు యుఎఇ అధికారులు పేర్కొంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి ఒక్క ఫోన్ కాల్, ఈ సంఘర్షణను నిలవరించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. గల్ఫ్ ప్రాంతంలో భారత్‌కు గల గౌరవం, ప్రభావాన్ని వారు ఉదహరిస్తున్నారు. అలాగే, ఈ ప్రాంతంలో భారతదేశ దౌత్యపరమైన ప్రభావాన్ని బలోపేతం చేస్తూ, తమ భౌగోళిక ప్రాంతాన్ని ఏ దేశానికి వ్యతిరేకంగానూ దాడులు చేయడానికి ఉపయోగించడాన్ని తాము అంగీకరించమని యుఎఇ నొక్కి చెప్పింది.

**భారత్ సమతుల పాత్రను గుర్తించిన ఇరాన్..**

ఈ సంఘర్షణ సందర్భంగా భారత్ అనుసరిస్తున్న నిర్మాణాత్మక, సమతుల వైఖరిని ఇరాన్...

మిగతా 2లో...

# సినిమా టిక్కెట్ ధరల పెంపుపై పాత విధానమే

## 90 రోజుల ముందు జివో పద్ధతిపై 'సుప్రీం' స్టే

## అప్పటికప్పుడు రేట్లు పెంచుకునేందుకు మళ్లీ అవకాశం?

హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :



తెలుగు రాష్ట్రాల్లో సినిమా టికెట్ ధరల పెంపుపై నెలకొన్న సందిగ్ధతకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు విషయంలో గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు స్టే ఇస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. సినిమా టికెట్ ధరలు పెంచుకోవాలంటే, సదరు చిత్రం విడుదలకు కనీసం 90 రోజుల ముందే ప్రభుత్వం జీవో జారీ చేయాలని హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిర్ణయంతో పెద్ద సినిమాల విడుదలకు, వాటి బడ్జెట్ రికవరీకి ఇబ్బందులు తలెత్తుతాయని చిత్ర పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు హైకోర్టు ఇచ్చిన ఈ 90 రోజుల నిబంధనను సవాల్ చేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్‌లతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధిస్తూ.. టికెట్ ధరల పెంపు విషయంలో ఇప్పటి వరకు అనుసరిస్తున్న పాత విధానాన్నే పాటించాలని స్పష్టం చేసింది. తాజాగా రేట్ల పెంపుపై సుప్రీంకోర్టు స్టే విధించడంతో పెద్ద సినిమాలు విడుదలైనప్పుడు ప్రభుత్వ అనుమతితో అప్పటికప్పుడు రేట్లు పెంచుకునే అవకాశం మళ్లీ లభించినట్లయింది.

# మేము ఎప్పుడూ జనంలోనే

హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :

కేంద్రం నిర్వహించిన ఆపరేషన్ కగార్ తమ ముందుకు చిన్న విషయం అని మావోయిస్ట్ మాజీ అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ కగార్ తో భయపడో... లేక ప్రాణాలకు భయపడో తాము జనజీవనం స్రవంతిలో కలవలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగారుతో పాటు అంతకు ముందు జరిగిన అనేక ఆపరేషన్ల సమయంలో అడవుల్లోనే ఉన్నామన్న ఆయన అప్పుడు కూడా అనేక దాడులు జరిగాయన్నారు. విభిన్న ప్రాంతాల్లో ఉన్న కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం కోసమే తాము అడవి బయటకు వచ్చామని ఇంతలో పోలీసులు అరెస్టు చేశారన్నారు. బయటకు వచ్చిన మమ్మల్నీ పట్టుకుని మీడియా ముందు ప్రవేశపెట్టారు తప్ప ప్రాణభయంతో మేము బయటకు రాలేదన్నారు. గెరిల్లా ఎత్తుగడలు అజేయమన్న ఆయన వాటిని సరైన విధంగా ఆచరించకపోవడంతోనే పార్టీ నిర్వీర్యమైందని వెల్లడించారు. అయితే సమాజంలో దోపిడీ పూర్తిగా తొలగిపోలేదన్న దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి.. అది రూపం మార్చుకుందని చెప్పారు. దోపిడీ ఉన్నంతకాలం మావోయిస్టు ఉద్యమం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరిస్థితులపై తాము పోరాటం చేస్తూనే ఉంటామని కీలక ప్రకటన చేశారు. మావోయిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేసి, జైళ్లలో ఉన్న మావోయిస్టులను రాజకీయ ఖైదీలుగా గుర్తించి విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు.

- ఆపరేషన్ కగార్ మా ముందు చిన్న విషయం
- గెరిల్ల ఎత్తుగడుల ముందు ఏదీ పని చేయదు
- పార్టీ తప్పుడు నిర్ణయాలతోనే ఈ పరిస్థితి
- మావోయిజాన్ని విస్తరించలేక పోయాం
- ప్రాణాలకు భయపడి మేం పోలీసులకు లొంగిపోలేదు
- కగార్ కు ముందు అనేక ఆపరేషన్లలో అడవిలో ఉన్నాం
- మా కార్యకర్తలను సమన్వయం చేసుకునేందుకు బయటికి వస్తే అరెస్ట్ చేశారు
- సమాజంలో దోపిడి పూర్తి పోలేదు అది ఉన్నంత కాలం మావోయిజం ఉంటుంది
- హిడ్మాది ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటర్
- బస్వరాజుకు కోల్పోవడం బాధించింది
- 2023 తర్వాత గణపతిని చూడలేదు

మావోయిస్ట్ మాజీ అగ్రనేతలు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి

కేంద్ర, రాష్ట్ర బలగాల ముందు మావోయిస్టు అగ్ర నేతలు, పార్టీ సభ్యులు లొంగిపోవడానికి కారణాలను వారిద్దరు వివరించారు. ప్రచారం జరుగుతున్నట్లు అసలు తాము పోలీసుల ఎదుట లొంగిపోలేదని స్పష్టం చేశారు. తాము మొదటి నుంచీ జనజీవన స్రవంతిలోనే ఉన్నామన్నారు. పార్టీ అత్యంత కీలక సమయాల్లో తప్పుడు నిర్ణయాలు తీసుకోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. మరోవైపు మావోయిస్టు పార్టీని విస్తరించడంలో తాము విఫలమయ్యామని వారు అంగీకరించారు. కేంద్రం తాను చేపట్టిన 'ఆపరేషన్ కగార్'గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటోందన్నారు. వాస్తవానికి ఆపరేషన్ కగార్ తమ ముందు చాలా చిన్న విషయమని దేవ్ జీ,మల్లా రాజిరెడ్డి పేర్కొన్నారు. పార్టీలో లక్షలాది మంది ప్రజలతో కలిసి పట్టణాల్లో, మైదానాల్లో, అడవుల్లో దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించినట్లయితే.. అంతటి ప్రజా పునాది కలిగిన మావోయిస్టు పార్టీని ఏ 'ఆపరేషన్ కగార్' కూడా ఏమీ చేయలేదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయంగా సకాలంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడమే పార్టీకి నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ లోపాన్ని సరిదిద్దుకునే అవకాశం లేకుండా కేంద్ర బలగాలు తమపై ఎడతెరిపి లేకుండా దాడులు చేశాయని తెలిపారు. మావోయిస్టు పార్టీ తన వైఫల్యాలను సమీక్షించుకునే లోపే ప్రభుత్వం 'పిచ్చుకపై బ్రహ్మాస్త్రం' లాగా ఈ ఆపరేషన్ చేపట్టిందని ఆయన అన్నారు. ఒక్కో పార్టీ కార్యకర్త లేదా గెరిల్లా వెనుక వంద నుంచి రెండొందల మంది బలగాలను మోహరించి, మూడునాలుగు అంచెలుగా సైనిక దాడి జరిపారని దేవ్ జీ,మల్లా రాజిరెడ్డి వివరించారు. ఒక చిన్న గెరిల్లా దళాన్ని నిర్మూలించడానికి దేశవ్యాప్తంగా 8.5 లక్షలకు పైగా పోలీసు, పారా మిలటరీ, వివిధ రకాల కమాండో దళాలతో పాటు భారత సైన్యం, వాయుసేనను కూడా రంగంలోకి దించి కేంద్రం యుద్ధం చేసిందని పేర్కొన్నారు. తమ లొంగుబాటుకు ఇవన్నీ సెంకడరీ కారణాలైతే.. రాజకీయంగా ఒక బలమైన నినాదాన్ని తీసుకుని ప్రజల ముందుకు వెళ్లకపోవడమే ప్రధాన పొరపాటని ఆయన విశ్లేషించారు.

## దోపిడి ఉన్నంత కాలం మావోయిజం ఉంటుంది





**బస్వరాజుకు కోల్పోవడం బాధించింది**

ప్రధానంగా మావోయిస్టు పార్టీ నిర్వీర్యం కావడానికి 'ఆపరేషన్ కగార్' కంటే పార్టీ తీసుకున్న తప్పుడు రాజకీయ నిర్ణయాలే ప్రధాన కారణమని దేవ్ జీ,మల్లా రాజిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ కగార్ యుద్ధం మొదలయ్యే సమయంలో బస్వరాజు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోలేదనీ అందుకే ప్రతిఘటన అనివార్యమైందని చెప్పారు. ఈ పోరాటంలో బస్వరాజును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బస్వరాజ్ మరణం తర్వాత కొందరు అడవుల్లో.. జనంలో ఉండాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఈ క్రమంలోనే హిడ్మా ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎదుట లొంగిపోవాలనుకున్నారని వివరించారు.. విజయవాడలో కొందరు నమ్మకస్తులు(పోలీస్ డిపార్ట్మెంట్‌లో) ఉన్నారని చెప్పారు. తమకు అనుమానం వచ్చి వద్దని వారించామన్నారు. కానీ హిడ్మా వినకుండా మాకే సర్దిజెప్పే ప్రయత్నం చేశారన్నారు. చాలారోజుల పాటు పరిశీలించి చివరకు ఆయన లొంగిపోయేందుకు అనుమతి ఇచ్చినట్లు దేవ్ జీ,దేవ్ జీ,మల్లా రాజిరెడ్డి చెప్పారు. అయితే హిడ్మా అంచనాలు సరైనవి కావన్న దేవ్ జీ.. తాము ఊహించిన విధంగానే హిడ్మాను ట్రాప్ చేసి, అరెస్ట్ చేసి, చిత్రహింసలకు గురిచేసి చంపేశారని ఇది వందశాతం బూటకపు ఎన్‌కౌంటర్ అని దేవ్ జీ,మల్లా రాజిరెడ్డిసంచలన వ్యాఖ్యలు చేశారు.

**గణపతి ఆరోగ్యం సహకరించదు:**

మావోయిస్టు అగ్రనేత గణపతి ప్రస్తుతం ఉద్యమాన్ని నడిపే పరిస్థితి లేదని దేవ్ జీ, దేవ్ జీ,మల్లా రాజిరెడ్డి చెప్పారు. ఆయన ఆరోగ్యం సహకరించకపోవడంతోనే ఉద్యమ బాధ్యతలు ఇతరులకు అప్పగించి ఆయన బయటకు వెళ్లిపోయారన్నారు. రెండేళ్ల క్రితం ఆయనను కలిశామన్నారు. 2023లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలోనే గణపతిని చూసినట్లు చెప్పారు. ఆ తర్వాత ఆయన తన దారిలో వెళ్లారనీ మళ్లీ కనిపించలేదన్నారు. మావోయిస్టు ఉద్యమం బలహీనపడిపోయిందనేది స్పష్టంగా తెలుస్తోందన్న ఆయన మిగిలి ఉన్న కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు ఇప్పటికీ ప్రజల మధ్యే తిరుగుతున్నారన్నారు. వారంతా ఏదైనా ఆలోచన చేస్తే భవిష్యత్ కార్యాచరణ నిర్ధారించుకోవచ్చని సూచించారు. వారికి తమ సహకారం కూడా ఉంటుందన్నారు. తమతో వారు ఏకీభవిస్తారా లేదా అనేది వారి ఇష్టం అన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న మాజీ మావోయిస్టులు, అమరవీరుల కుటుంబ సభ్యులను కలిసే కార్యక్రమం చేపట్టబోతున్నామని దేవ్ జీ,దేవ్ జీ,మల్లా రాజిరెడ్డి చెప్పారు. తమ శేష జీవితం ప్రజల కోసమే ఉండబోతుందనేది ప్రజలకు వివరిస్తామన్నారు. మిగిలిన మావోయిస్టులను అజ్ఞాతం నుంచి బయటకు పిలవాలని ఇంటెలిజెన్స్ అధికారులు తమతో చెప్పారన్నారు. అప్పటి వరకు ఆపరేషన్ కగార్‌ను తాత్కాలికంగా వాయిదా వేయిస్తామని చెప్పారన్నారు. అదే విషయాన్ని బహిరంగ ప్రకటన చేస్తే వారిని పిలవడానికి మేము సిద్ధమే అని తాము చెప్పామన్నారు.రాజకీయాల్లోకి వచ్చే ప్రస్తే లేదని రాజిరెడ్డి స్పష్టం చేశారు. ఈ దశలో మేము ఏ రాజకీయ పార్టీలో చేరబోమని, పార్లమెంటరీ రాజకీయాల్లోకి వెళ్లాల్సిన గత్యంతరం అయితే మాకు లేదన్నారు. ప్రజాసమస్యలపై పోరాటాలకు మా మద్దతు ఉంటుందన్నారు.

# గ్యాస్ కొరత లేదు



మొదటి పేజీ తరువాయి..

జరుగుతున్నాయన్నారు. అయితే గృహ వినియోగదారులతో పాటు ఆస్పత్రులు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 810 ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్‌పిజి కనెక్షన్లు ఉండగా రోజు వారీగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామని చెప్పారు. ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్‌పిలు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్‌పిజి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్రంగూడ

హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించింది. ఈ మేరకు పర్యావరణ, అటవీశాఖ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మరో భారీ అర్బన్ పార్క్ ఏర్పాటుకు అటవీ శాఖ కసరత్తు చేస్తోంది. మొత్తం 424.31 ఎకరాల అటవీ భూభాగాన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడంతో పాటు పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా అటవీశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగర శివార్లలోని అటవీ భూములను సంరక్షిస్తూ, వాటిని పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ వల్ల పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ అర్బన్ పార్కులు 'గ్రీన్ లంగ్స్' (పచ్చని ఊపిరితిత్తులు)గా పనిచేస్తాయి. గతంలో గండిపేట, కొత్వాలగూడ వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పార్కులకు వస్తున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు నిర్మించబోయే పార్కులో మరిన్ని అత్యాధునిక వసతులు, బయోడైవర్సిటీ పాయింట్లు ఉండేలా అటవీ శాఖ కసరత్తు చేస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సర్వే, ఫెన్సింగ్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

# ఉమ్మడి ఎపి మాజీ డిజిపి దొర మృతి

మొదటి పేజీ తరువాయి..



కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం ఉదయం డయాలసిస్ చేయించుకునేందుకు నిమ్స్‌కు వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో పడిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్స్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు.

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో 1943లో హెచ్‌జే దొర జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎకనమిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన 1965లో ఐపీఎస్‌లో చేరారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, సమర్థవంతమైన పోలీసింగ్ ద్వారా హింసను తగ్గించేందుకు విశేషకృషి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గానూ 'పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ' అవార్డు లభించింది.

ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకున్న ఆయన హైదరాబాద్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా తన ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఆ తర్వాత కృష్ణా జిల్లా ఎస్పీగా పని చేశారు. సీబీఐలో ఎస్పీగా పని చేసిన సమయంలో అంతర్రాష్ట్ర, ఆర్థిక నేరాలను ఛేదించడంలో నైపుణ్యం సంపాదించారు. స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గానూ, సీఐడీ హెడ్‌గానూ సేవలందించారు. 1996 నవంబర్‌లో ఏపీ డీజీపీగా నియమితులై.. ఫిబ్రవరి 2002 వరకు ఐదేళ్లకుపైగా ఆ పదవిలో కొనసాగారు. డీజీపీగా పదవీ విరమణ చేసిన తర్వాత, సెప్టెంబర్ 11, 2002న సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గానూ సేవలందించారు. అవినీతి నిర్మూలన, ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత కోసం ఆయన కృషి చేశారు. 'ఇంపాక్ట్ ఆఫ్ ట్రైనింగ్ ఆన్ ది పెర్ఫార్మెన్స్ ఆఫ్ ఐపీఎస్ ఆఫీసర్స్', 'ఎన్టీఆర్‌తో నేను' అనే రెండు పుస్తకాలు రాశారు. అంతేకాకుండా 'జర్నీ త్రూ టర్బులెంట్ టైమ్స్' పేరిట ఆత్మకథ రాశారు.

# ఇండియాయే శరణ్యం

మొదటి పేజీ తరువాయి..

బహిరంగంగా గుర్తించింది. గురువారం రాత్రి ప్రధానమంత్రి మోడీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ మధ్య ఫోన్ కాల్ తర్వాత, ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించేందుకు, మధ్యవర్తిత్వానికి చేస్తున్నకృషికి ఇరాన్ భారత్‌ను ప్రశంసించింది. సంక్షోభాన్ని తగ్గించడంలో భారతదేశం సృజనాత్మక పాత్ర పోషించిందని అధ్యక్షుడు పెజెష్కియన్ అంగీకరించారు. భారతదేశం విశ్వసనీయ స్నేహితుడని ధృవీకరించారు. శాంతికి భారత్ నిరంతరం మద్దతు ఇస్తోందని, బ్రిక్స్, షాంఘై సహకార సంస్థ వంటి అంతర్జాతీయ వేదికలలో చర్చలు, సహకారాన్ని ప్రోత్సహించడంలో భారత్ బాధ్యతాయుతంగా వ్యవహరించిందని ఆయన పేర్కొన్నారు.

**హోర్ముజ్ జలసంధిలో భారత్ ప్రభావం**

ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఘర్షణ తర్వాత ఇరాన్‌తో భారతదేశానికి గల సంబంధపు వ్యూహాత్మక ప్రాముఖ్యత స్పష్టమైంది. హోర్ముజ్ జలసంధిని తాత్కాలికంగా మూసివేయడంతో సహా ఇరాన్ ప్రతీకార చర్యల తర్వాత, భారత్ తన నౌకలను ఆ వ్యూహాత్మక జలమార్గం ద్వారా సురక్షితంగా ప్రయాణించడానికి అనుమతి పొందింది. జలసంధిని దాటడానికి భారతీయ జెండాలు కలిగిన ట్యాంకర్లను అనుమతించారు, అయితే ఇతర దేశాల ఓడలు నిరోధించారు.ఈ చర్య భారతదేశ విశ్వసనీయతను, న్యూఢిల్లీతో తమ సంబంధాలపై ఇరాన్ ఉంచిన విశ్వాసాన్ని ప్రదర్శించింది. విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి మధ్య ఇటీవల జరిగిన దౌత్యం ద్వారా ఈ నిర్ణయం బలోపేతం అయిందని, భారత నౌకలకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారిస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**భారత్ శాంతియుత వైఖరికి గుర్తింపు**

భారతదేశ దీర్ఘకాల శాంతి వాదనలో దాని దౌత్య కృషి మూలాలు ఉన్నాయి. అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో జరిగిన సంభాషణలో, సంఘర్షణ మరింత తీవ్రతరం కాకుండా నిరోధించాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతూ, చర్చలు, సయోధ్యను కొనసాగించాలని ప్రధాని మోదీ ఇరాన్‌ను కోరారు. భారతదేశ సమతుల వైఖరిని, సంఘర్షణను తగ్గించడానికి కట్టుబడి ఉండటాన్ని ఇరాన్ గుర్తించింది. ఈ ఘర్షణ పెరిగితే, అంతర్జాతీయ ఇంధన ధరలు తీవ్రం అయ్యి, ద్రవ్యోల్బణాన్ని చుక్కలనంటించి, విస్తృతమైన ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పశ్చిమాసియాకే కాక అంతర్జాతీయ స్థిరత్వానికి మధ్యవర్తిత్వం, చర్చలను నిర్వహించడంలో భారత్ పాత్ర కీలకం.

# రాష్ట్రాన్ని గాడిలో పెట్టండి

మొదటి పేజీ తరువాయి..

సీఎం తన బినామీ కంపెనీ కోసమే అధికారుల పైన ఒత్తిడి తీసుకువచ్చి సాక్ష్యాధారాలను మాయం చేయించారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్న కేటీఆర్.. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు నమ్మకం పోయిందని ఆరోపించారు. కేఎల్ఎస్ ఆర్ కంపెనీ దివాలా తీసిన తర్వాత కూడా రేవంత్ రెడ్డి కాంట్రాక్టులు కేటాయిస్తున్నారనీ అందుకే ఆ సంస్థ పైన ఉన్న విచారణను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

కేఎల్ఆర్ఆర్ కంపెనీ పైన ఉన్న ఆర్థిక పరమైన ఆరోపణలు, కేసులపైన పక్షపాతం లేకుండా, ఒత్తిడి లేకుండా నిష్పాక్షిక విచారణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దివాలా ప్రక్రియ కొనసాగుతున్న కంపెనీ కోసం రేవంత్ రెడ్డి రూ. 2500కుకోట్లకు పైగా భారీ కాంట్రాక్టులను కేటాయించారని చెప్పారు. సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులతో పాటు యంగ్ ఇండియా స్కూల్ ప్రాజెక్టులు, రోడ్డు నిర్మాణ పనులను అడ్డగోలుగా రేవంత్ రెడ్డి దివాలా తీసిన ఈ కంపెనీకి అప్పచెబుతున్నారని ఫిర్యాదు చేశారు. కేఎల్ఎస్ ఆర్ కంపెనీకి రేవంత్ రెడ్డికి ఉన్న అనుబంధం అందరికీ తెలుసనీ కంపెనీ కోసం నేషనల్ లా ట్రిబ్యునల్ విచారణలో కూడా రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ కంపెనీ అంశంలో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు తగిన విచారణ చేసి నిజాలు నిగ్గుతేల్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు సూచించిందని చెప్పారు. అయినా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ కాబట్టి వెంటనే ఈ కంపెనీ చేస్తున్న నేరాలు, ఈ కంపెనీకి ముఖ్యమంత్రి చేస్తున్న అనుచిత లబ్ధి నేపథ్యంలో సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వంటి ఏజెన్సీలతో సంపూర్ణ దర్యాప్తు చేయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాతో పాటు ఇతర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, కార్పొరేట్ గవర్నెన్స్ బాధ్యతలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కి, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కి కూడా కేటీఆర్ లేఖలు పంపించారు.

# కాంగ్రెస్ అవకాశవాద రాజకీయం

హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ నేతలు అవకాశవాదం కోసం వాడుకుంటున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్ అధికారికంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఇచ్చిన బీ ఫాంతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. ఇది ఊహాగానమో, వదంతో కాదన్న ఆయన ప్రజా రికార్డుల్లో ఉన్న నిజం అన్నారు. అయినా దానం పార్టీ మారారు అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని శాసనసభ స్పీకర్ చెప్పడం ఆశ్యర్యానికి గురి చేసిందన్నారు. ఒక పార్టీకి చెందిన ఎమ్మెల్యే మరో పార్టీ బీ ఫాంపై ఎన్నికల్లో పోటీ చేయడం కూడా ద్రోహానికి ఆధారం కాకపోతే, పదో షెడ్యూల్ ప్రకారం ద్రోహానికి ఆధారం అంటే అర్థం ఏంటో దేశం మొత్తం తెలుసుకోవాల్సిన ప్రశ్నగా మిగిలిపోయిందన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని కాపాడే విధానం? దేశానికి మీరు బోధించే రాజ్యాంగ నైతికత ఇదేనా? అని నిలదీశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సమర్థిస్తారా? లేక చర్యలకు ఆదేశిస్తారా? అని మాజీ మంత్రి హరీశ్ రావు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు.

# ఆర్గానిక్ ఫార్మింగ్‌లో స్వయం సహాయక సంఘాలు

హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :

రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను ఆర్గానిక్, నేచురల్ ఫార్మింగ్‌లో భాగస్వాములుగా చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా కూరగాయలు, పూల సాగు చేయించి ఆ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రైతు వేదికలు, వ్యవసాయ మార్కెట్ గోడౌన్లు, వేర్ హౌసింగ్ గోదాములపై సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. ఈ వ్యవస్థ ద్వారా వ్యవసాయ శాఖకు విద్యుత్ ఖర్చులు మిగలడంతో పాటు అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్తును విక్రయించుకునే అవకాశం, ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లతో కలిసి ప్రీ బడ్జెట్ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సంస్థలపై సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటుకు సంబంధించి రెడ్కో సంస్థను సంప్రదించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. గత ప్రభుత్వ కాలంలో చేపట్టని అనేక సంక్షేమ పథకాలను రైతుల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు పెద్ద సంఖ్యలో పంపిణీ చేస్తుందనీ , విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని ఈ అంశాన్నిరైతులకు చక్కగా వివరించాలని మంత్రులు సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య పాల్గొన్నారు.

# దర్యాప్తు సంస్థలకు విచారణ ఆదేశించండి

హైదరాబాద్, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :

తెలంగాణలో కొనసాగుతోన్న విచారణ సంస్థలు, పోలీసు అధికారులను నమ్మే పరిస్థితి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో దిగజారిన పరిస్థితులను గాడిలో తీసుకురావాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను.. కేటీఆర్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర తాజా పరిస్థితులను వివరిస్తూ శుక్రవారం హోంశాఖ మంత్రికి లేఖ రాశారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ కేఎల్ఎస్ ఆర్ ఇన్‌ఫ్రాటెక్ కంపెనీ పైన నమోదైన కేసులు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సాక్ష్యాధారాలను తారుమారు చేసిందని ఆరోపించారు. సేకరించిన సాక్ష్యాధారాలు పోయాయి అని ప్రభుత్వ అధికారులు కోర్టులో చెప్పడం దారుణమన్నారు. సీఎం తన బినామీ కంపెనీ కోసమే అధికారుల పైన ఒత్తిడి తీసుకువచ్చి సాక్ష్యాధారాలను మాయం చేయించారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్న కేటీఆర్.. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు నమ్మకం పోయిందని ఆరోపించారు. కేఎల్ఎస్ ఆర్ కంపెనీ దివాలా తీసిన తర్వాత కూడా రేవంత్ రెడ్డి కాంట్రాక్టులు కేటాయిస్తున్నారనీ అందుకే ఆ సంస్థ పై ఉన్న విచారణను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

కేఎల్ఆర్ఆర్ కంపెనీ పైన ఉన్న ఆర్థిక పరమైన ఆరోపణలు, కేసులపైన పక్షపాతం లేకుండా, ఒత్తిడి లేకుండా నిష్పాక్షిక విచారణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దివాలా ప్రక్రియ కొనసాగుతున్న కంపెనీ కోసం రేవంత్ రెడ్డి రూ. 2500కుకోట్లకు పైగా భారీ కాంట్రాక్టులను కేటాయించారని చెప్పారు. సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులతో పాటు యంగ్ ఇండియా స్కూల్ ప్రాజెక్టులు, రోడ్డు నిర్మాణ పనులను అడ్డగోలుగా రేవంత్ రెడ్డి దివాలా తీసిన ఈ కంపెనీకి అప్పచెబుతున్నారని ఫిర్యాదు చేశారు. కేఎల్ఎస్ ఆర్ కంపెనీకి రేవంత్ రెడ్డికి ఉన్న అనుబంధం అందరికీ తెలుసనీ కంపెనీ కోసం నేషనల్ లా ట్రిబ్యునల్ విచారణలో కూడా రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ కాబట్టి వెంటనే ఈ కంపెనీ చేస్తున్న నేరాలు, ఈ కంపెనీకి ముఖ్యమంత్రి చేస్తున్న అనుచిత లబ్ధి నేపథ్యంలో సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వంటి ఏజెన్సీలతో సంపూర్ణ దర్యాప్తు చేయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాతో పాటు ఇతర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, కార్పొరేట్ గవర్నెన్స్ బాధ్యతలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కి, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కి కూడా కేటీఆర్ లేఖలు పంపించారు.

# ఆర్టీసీ సిబ్బంది సమ్మె నోటీసు

మొదటి పేజీ తరువాయి..



విలీనం చేసి ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని, 2017 పీఆర్‌సీ అమలు చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, 2021 పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం, కార్మికులపై విధించిన శిక్షలను రద్దు చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జెసి వైస్ చైర్మన్ థామస్ రెడ్డి కోరారు. డ్యూటీలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు తగిన పరిహారం ఇవ్వడం, ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా ఆర్టీసీ ద్వారానే నడపాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏలను చెల్లించడం, రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ ప్రయోజనాలు ఇవ్వడం, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం వంటి వంటి డిమాండ్లను కూడా నెరవేర్చాలని ప్రస్తావించారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే మార్చి 26నుంచి సమ్మె ప్రారంభిస్తామని జేఏసీ స్పష్టం చేసింది. జేఈసీ కన్వీనర్ ఎండి మౌలానా, కో కన్వీనర్లు యాదయ్య, సురేష్, యాదగిరి పాల్గొన్నారు.

గతేడాది సమ్మె చేసేందుకు సిద్ధమైన ఆర్టీసీ కార్మికులు.. ప్రభుత్వ హామీతో వెనక్కి తగ్గారు. తమ సమస్యలను పరిష్కరించుకునే వరకు ఈసారి సమ్మెను విరమించకూడదని ఆర్టీసీ కార్మిక సంఘాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లో డిమాండ్లను సాధించుకునే వరకు వెనక్కి తగ్గకూడదని నిర్ణయించుకున్నారు. రెండు వారాల్లోపు ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె తప్పదని నేతలు హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే సమ్మె తేదీపై రెండు వారాల తర్వాత నిర్ణయం తీసుకోనున్నారు. ఈ క్రమంలో గతంలో ఆర్టీసీకి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని కార్మిక సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు పణంగా పెట్టి ఏళ్లుగా ఆర్టీసీకి సేవలు అందిస్తున్నా తమకు మాత్రం ఎదుగుదల లేదని వాపోయారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా బస్సు చక్రం ఆగిపోక తప్పదని ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ హెచ్చరించింది. ఇప్పటికే ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక జేఏసీ నేతలు.. తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేయాలని నిర్ణయించారు. ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టేందుకు కార్మిక సంఘాలు రెడీ అవుతున్నాయి.

**విలీనమే ప్రధాన డిమాండ్**

తమ చిరకాల కోరిక అయిన రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం డిమాండ్‌ను జేఏసీ నాయకులు ప్రధాన డిమాండ్‌గా పేర్కొన్నారు. ఆ ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో 2021 వేతన సవరణను 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని కోరారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లను ఎలాంటి కోతలు లేకుండా ఆర్టీసీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రావాల్సిన రూ.2,500 కోట్ల పాత పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. అదే సమయంలో ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఆర్టీసీ ట్రేడ్ యూనియన్లపై ప్రభుత్వం గతంలో విధించిన ఆంక్షలను పూర్తిగా ఎత్తివేసి.. వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఆర్టీసీలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులపై ప్రస్తుతం ఉన్న అధిక పని భారాన్ని తగ్గించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

**ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లు..**

పూర్తిస్థాయిలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి.

ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే అమలు చేయాలి.

రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను రిలీజ్ చేయాలి.

ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కొత్త బస్సులను ప్రవేశపెట్టాలి. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.

# మూసీపై వెనకడుగులేదు

మొదటి పేజీ తరువాయి..

ఏమేం చేస్తారు...

మూసీ నది వెంట ఉన్న బఫర్ జోన్‌లో ఆక్రమణలను తొలగిస్తారు. 27 నాలాలు మూసీలో కలుస్తున్నాయి. ఇతర చిన్న నాలాలు చాలా ఉన్నాయి. నాలాల నుంచి వచ్చే నీళ్లను ఎస్టీపీలో శుద్ధి అయిన తర్వాతే మూసీలోకి వదలుతారు.ఘన వ్యర్థాల డంపింగ్ జరగకుండా చూస్తారు.

జోన్ 1 గండిపేట గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్లు , జోన్ 2 గాంధీ సరోవర్ నుంచి పురానాపూల్ 6 కిలోమీటర్లు , జోన్ 3 పురానాపూల్ నుంచి ఎంజీబీఎస్ 4 కిలోమీటర్లు , జోన్ 4 ఎంజీబీఎస్ నుంచి ఉప్పల్ 8 కిలోమీటర్లు జోన్ 5 ఉప్పల్ నుంచి ఓఆర్ ఆర్ 16 కిలోమీటర్లు,కాగా, రాష్ట్ర ప్రభుత్వం తొలి దశలో 21 కిలోమీటర్ల మేర పునరుద్ధరింపజేసి సుందరీకరించనుంది.



# జాతీయం-అంతర్జాతీయం



## దేశాన్ని మేమే నడపాలని కోరుకుంటున్నారా?

**న్యూఢిల్లీ, మార్చి 13 (వుదయం) :**
దేశమంతా మేమే నడపాలని కోరుకుంటున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం సుప్రీం కోర్టు ఒక పిటిషన్‌ను కొట్టివేసింది. రహదారులు, వంతెనలు, విద్యుత్ వైరింగ్‌లు సహా ప్రజా భద్రతను నిర్ధారించడానికి విస్తృతమైన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ పిటిషన్ అన్ని రకాల ఉపశమనాలను కోరుతూ రూపొందించిన ఒక షాపింగ్ మాల్ వంటిదని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తి జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.
లేవనెత్తిన అంశాలు నిర్దిష్టంగా ఉంటే తప్ప, ఆదేశాలను జారీ చేయడం దాదాపు అసంభవమని ధర్మాసనం పేర్కొంది. ఈ రిట్ పిటిషన్‌ను విచారించడానికి మేము నిరాకరిస్తున్నాం. అయితే, తగిన విధంగా రూపొందించిన పిటిషన్ ద్వారా, సంబంధిత అధికార పరిధి గల హైకోర్టును ఆశ్రయించే వెసులుబాటును పిటిషనర్‌కు కల్పిస్తున్నాం, అని ధర్మాసనం పేర్కొంది. ఈ అంశపు గుణదోషాలపై తాము ఎటువంటి వ్యాఖ్యలు చేయడం లేదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మీరు అత్యంత విస్తృతమైన ఆదేశాలను కోరుతున్నారు, అని పిటిషనర్ తరపు న్యాయవాదితో ప్రధాన న్యాయమూర్తి అన్నారు.
పిటిషన్‌లో కోరిన ఆదేశాల వల్ల ఆర్థికపరమైన పర్యవసానాలు ఉంటాయని, సంబంధిత రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవడానికి ఆయా రాష్ట్రాల హైకోర్టులే అత్యంత సముచితమైనవని ధర్మాసనం పేర్కొంది.
రోడ్లు, వంతెనలు, విద్యుత్ వైరింగ్ వంటి ప్రజా మౌలిక సదుపాయాల నిర్వహణ, సాధారణ తనిఖీ, క్రమం తప్పకుండా ఆడిట్ చేయడంతో సహా ప్రజా భద్రతను నిర్ధారించడానికి కేంద్రం, ఇతరులకు అనేక రకాల ఆదేశాలను పిటిషన్ కోరింది. మెట్రోపాలిటన్, సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రజా వినియోగాలు, పౌర మౌలిక సదుపాయాల కాలానుగుణ భద్రత, నిర్వహణ ఆడిట్‌లను నిర్వహించడానికి సివిల్ ఇంజనీర్లు, మౌలిక సదుపాయాల నిపుణులు, ఫోరెన్సిక్ పరిశోధకులు, పౌర సమాజం, మానవ హక్కుల సంస్థల ప్రతినిధులతో కూడిన ఉన్నత స్థాయి స్వతంత్ర భద్రతా ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించాలని కూడా ఇది కోరింది.
2020 నుండి మౌలిక సదుపాయాల సంబంధిత మరణాలకు సంబంధించిన అన్ని డేటాను సేకరించి, డిజిటలైజ్ చేసి ప్రచురించాలని, ప్రతి త్రైమాసికంలో జిల్లాల వారీగా నివేదికలను సుప్రీంకోర్టులో సమర్పించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కూడా పిటిషన్ కోరింది.

## నెలసరి సెలవు విధానం మహిళలకు ప్రతికూలం

**న్యూఢిల్లీ, మార్చి 13 (వుదయం) :**
దేశవ్యాప్తంగా మహిళలకు నెలసరి సెలవు విధానాన్ని అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు తిరస్కరించింది. అటువంటి విధానాన్ని తప్పనిసరి చేయడం అన్నది మహిళల ఉపాధి అవకాశాలను దెబ్బ తీస్తుందని హెచ్చరించింది. అది మహిళలను మూసపద్ధతిలో చూసే విధానాన్ని బలోపేతం చేయవచ్చని ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అలాంటి చట్టాలు చేస్తే, కంపెనీలు మహిళలను తీసుకోవని అభిప్రాయపడింది. ఆ సెలవుకు సంబంధించిన నియమాలను రూపొందించేలా రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. అలాంటి చట్టం తాము పురుషుల కంటే తక్కువ అనే భయం ఉద్యోగాలు చేసే మహిళల్లో సృష్టించే అవకాశం ఉంది. రుతుక్రమం అంశంపై అవగాహన కల్పించడం వేరు..దానిని సంచలనం చేయడం వేరు. ఈ సెలవును తప్పనిసరి చేస్తూ చట్టాన్ని తీసుకువచ్చిన మరుక్షణం ఎవరూ వారిని నియమించుకోరు. సంస్థల యాజమాన్యాల మనస్తత్వం మీకు తెలియదు అంటూ పిటిషనర్‌ను ఉద్దేశించి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు.
ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది ఎంఆర్ షంషద్ తన వాదనలు వినిపించారు. 2013లో ప్రభుత్వం ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థినులకు నెలసరి సెలవును మంజూరుచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేటు కంపెనీలు కూడా అలాంటి వెలుసుబాటును కల్పించాయని కోర్టుకు వెల్లడించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ, అవన్నీ స్వచ్ఛందంగా తీసుకున్న చర్యలన్నారు. ఆ సెలవును తప్పనిసరి చేస్తే మహిళల కెరీర్ ముగుస్తుందని మరోసారి ప్రస్తావించారు.
మహిళల కెరీర్‌ను దృష్టిలోపెట్టుకొని గతంలో ఈ అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఇందులో రెండు పార్శ్వాలు ఉన్నాయి. నెలసరి సెలవులు ఇస్తే ఉద్యోగాల్లో చేరేందుకు మరింత మంది మహిళలను ప్రోత్సహించినట్లవుతుంది. అయితే, వీటిని తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీయవచ్చు. మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చు. అది మేం కోరుకోవట్లేదు. ఎందుకంటే మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చు" అని ధర్మాసనం వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## సిఇసి తొలిగింపుకు నోటీసు ఇచ్చిన ప్రతిపక్షం

**న్యూఢిల్లీ, మార్చి 13 (వుదయం):**
స్పీకర్‌పై అవిశ్వాసం వీగిపోయిన తర్వాత తాజాగా ప్రతిపక్ష పార్టీలు ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించాలంటూ పార్లమెంటులో విపక్షాలు నోటీసు ప్రవేశపెట్టాయి. ఇండీ కూటమికి చెందిన నేతలు శుక్రవారం నాడు దీనిని ఉభయ సభల్లోనూ ప్రవేశపెట్టారు. దీనిపై 193 మంది ఎంపీలు సంతకాలు చేశారు. వీరిలో 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఈ తీర్మానానికి సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ ఇచ్చిన నోటీసు లోక్‌సభ సెక్రటేరియట్‌కు అందిందని, నోటీసు పరిశీలన ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇండీ కూటమికి దూరంగా ఉంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ సైతం తీర్మానం నోటీసుపై సంతకాలు చేసింది. పలువురు ఇండిపెండెంట్ ఎంపీలు కూడా ఇందులో ఉన్నారు. ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను తొలగించడానికి నోటీసు ఇవ్వడం భారత



పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసారి.
పార్లమెంటు వర్గాల ప్రకారం, నోటీసులో సిఇసిపై ఏడు అభియోగాలు నమోదు చేశారు. వాటిలో పనిలో పక్షపాత, వివక్షతతో కూడిన ప్రవర్తన నుంచి ఎన్నికల మోసం దర్యాప్తును ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, సామూహికంగా ఓట్ల తొలగింపు వరకు ఉన్నాయి. కొన్ని పార్టీలకు అనుకూలంగా పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని కూడా నోటీసులో పేర్కొన్నాయి. తమ ఆరోపణలకు బలంచేకూర్చే పలు సుప్రీంకోర్టు తీర్పులను సైతం నోటీసులో ప్రస్తావించాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా సీఈసీ వ్యవహరిస్తున్నారని ఆరోపించాయి. రాజ్యాంగ నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలోనే సీఈసీని తొలగించాల్సి ఉంటుంది. ఇందుకు లోక్‌సభలో 100 మంది, రాజ్యసభలో 50 మంది సంతకాలు అవసరం. స్పీకర్ నోటీసును అంగీకరిస్తే ముగ్గురు సభ్యులతో విచారణ కమిటీ ఈ ఆరోపణలను పరిశీలిస్తుంది. ఆరోపణలు నిజమని తేలితే తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. ఉభయసభల్లోనూ హాజరైన ఎంపీల్లో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తే తీర్మానం నెగ్గుతుంది.

## టిఎంసి నేతలకు నో టైం అన్న రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, మార్చి 13 (వుదయం) :**
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ నేతలు భంగపడ్డారు. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే, వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి.

## మొజ్తాబా ఆరోగ్య పరిస్థితి ఏమిటి?

### యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వుదయం డెస్క్, మార్చి 13 :**
ఇరాన్ నూతన సుప్రీం నాయకుడు మొజ్తాబా ఖమేనీ సజీవంగానే ఉన్నప్పటికీ, తీవ్రంగా గాయపడి ఉంటాడని తన అభిప్రాయమని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల జరిగిన దాడులలో అతను తప్పించుకొని బయటపడి ఉంటాడని తాను భావిస్తున్నానని ఫాక్స్ న్యూస్ రేడియోతో గురువారం చెప్పారు.
అతని పరిస్థితి దారుణంగా ఉండి ఉంటుందని అనుకుంటున్నాను, కానీ ఏదో ఒక రూపంలో బతికే ఉన్నాడనుకుంటున్నానని యుఎస్ అధ్యక్షుడు అన్నారు.



**ఖమేనీ పరిస్థితిపై ఊహాగానాలు**
సంఘర్షణ ప్రారంభమైన తర్వాత మొజ్తాబా ఖమేనీ ప్రజల ముందుకు రాకపోవడంతో, ఆయన ఆరోగ్యం, దేశాన్ని నడిపించగల ఆయన సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
తండ్రి అలీ ఖమేనీ ఫిబ్రవరి 28న యుఎస్ ఇజ్రాయెల్ దాడులలో మరణించిన తర్వాత ఇరాన్ సుప్రీం నాయకుడిగా బాధ్యతలు స్వీకరించారు.
అదే దాడిలో 56 ఏళ్ల మతాధికారి తీవ్రంగా గాయపడి ఉంటాడని పలు వార్తలు చెబుతున్నాయి. సన్ పత్రిక ప్రకారం, దాడులలో ఒక కాలు కోల్పోయి, పొట్ట లేదా కాలేయానికి తీవ్రంగా దెబ్బ తగిలి కోమాలో ఉన్నాడని పేర్కొంది. అతడికి అత్యంత భద్రత మధ్య సీనా యూనివర్సిటీ ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారని, తమ వర్గాలు పేర్కొన్నట్టు ఆ పత్రిక పేర్కొంది.

**నాయకుడు కోలుకుంటున్నాడన్న ఇరాన్**
మొజ్తాబా ఖమేనీ గాయపడిన మాట వాస్తవమే కానీ ఆయన సురక్షితంగా ఉన్నారని, కోలుకుంటున్నారని ఇరాన్ అధికారులు ఖరారు చేశారు. కాగా, దాడులలో ఖమేనీకి కాళ్లకు, చేతికీ కూడా దెబ్బలు తగిలాయని సైప్రస్‌కు ఇరాన్ రాయబారి అలీరెజా సలారియాన్ గార్డియన్ పత్రికకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో ఉన్నారని, బహిరంగంగా కనిపించడం లేదా ఉపన్యాసాలు ఇచ్చే పరిస్థితిలో లేడని అన్నారు.

**ప్రభుత్వ టీవీలో తొలి సందేశం ప్రసారం**
అధికారం చేపట్టిన తర్వాత ఖమేనీ తొలి సందేశంగా చెబుతున్న దానిని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ఇటీవలే ప్సారం చేసింది. అయితే, ఆ ప్రకటనను నాయకుడు కాకుండా న్యూస్ ప్రజెంటర్ చదివారు.
ఈ ఘర్షణలో మరణించిన వారికి ప్రతీకారం తీర్చుకుంటామని, ఈ ప్రాంతంలోని యుఎస్ సైనిక స్థావరాలపై చర్య తీసుకుంటామని ఈ సందేశంలో ఖమేనీ హెచ్చరించారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు తీవ్రంగా కొనసాగుతున్న నేపథ్యంలో, నూతన సుప్రీం నాయకుడు ప్రజల కళ్ళకు కనిపించకపోవడం ఆయన ఆరోగ్యానికి సంబంధించిన ఊహాగానాలకు మరింత ఆజ్యం పోస్తూనే ఉంది.

## కూలిన అమెరికా సైనిక ఇంధన సరఫరా విమానం

### నలుగురు మృతి

**వుదయం డెస్క్, మార్చి 13:**
అమెరికా వైమానిక దళానికి చెందిన ఇంధనం నింపే విమానం పశ్చిమ ఇరాక్‌లో కూలిపోవడంతో అందులో ఉన్న ఆరుగురు సిబ్బందిలో నలుగురు మరణించారు. శుక్రవారం అమెరికా సైనిక అధికారులు ఈ మరణాలను ధృవీకరించారు, మిగిలిన ఇద్దరు సిబ్బందిని గుర్తించి సహాయం చేయడానికి శోధన, సహాయ బృందాలు ఇంకా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న విమానం కెసి135 ట్యాంకర్ సాధారణంగా సుదీర్ఘ మిషన్ల సమయంలో ఇతర విమానాలకు ఇంధనం నింపడానికి యుఎస్ సైన్యం ఉపయోగించే విమానం.

**కొనసాగుతున్న దర్యాప్తు**
మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించే యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ ఈ సంఘటనను ధృవీకరించింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ప్రకటనలో, ప్రమాదానికి గల కారణాన్ని ఇంకా దర్యాప్తు చేస్తున్నామని కమాండ్ తెలిపింది. శత్రువు కాల్పుల ద్వారా లేదా స్నేహపూర్వక కాల్పుల ద్వారా విమానం కూలిపోయిందనడానికి ప్రస్తుతం ఎటువంటి ఆధారాలు లేవని అధికారులు స్పష్టం చేశారు. మరణించిన సిబ్బంది సభ్యుల గుర్తింపులను వారి కుటుంబాలకు అధికారికంగా తెలియజేసే వరకు సైనిక అధికారులు ఈ వార్తను కనీసం 24 గంటలు దాచి ఉంచారు. బతికి ఉన్న ఇద్దరు సిబ్బందిని చేరుకోవడానికి బృందాలు ప్రయత్నిస్తుండగా, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి.

**సురక్షితంగా ల్యాండ్ అయిన మరో విమానం**
ట్యాంకర్ విమానం కూడా ఒక సంఘటనలో చిక్కుకుందని యునైటెడ్ స్టేట్స్ వైమానిక దళం తెలిపింది. మరొక విమానం కూడా ఇదే స్థితిలో చిక్కుకుంది. అందులో కెసి135 కూలిపోగా, రెండవ విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. కెసి135 ఎగురుతూనే ఇతర విమానాలకు ఇంధనం నింపే విధంగా రూపొందించారు. ఇది సైనిక కార్యకలాపాల సమయంలో యుద్ధ విమానాలు, బాంబర్లు ఎక్కువసేపు గాలిలో ఉండటానికి వీలు కల్పిస్తుంది. ఈ పాత్ర కారణంగా, ట్యాంకర్ విమానాలను సుదూర మిషన్లకు కీలకమైనవిగా భావిస్తారు.

**బాధ్యత వహించిన ఇరాన్‌కు చెందిన గ్రూపులు**
ఈ ప్రమాదం గురించి వార్తలు వ్యాపించిన తర్వాత, విమానాన్ని కూల్చివేసింది ఇరాక్‌లోని ఒక మిలీషియా గ్రూప్ అని ఇరాన్ రాష్ట్ర మీడియా పేర్కొంది. ఆ గ్రూప్ ఇరాక్‌లోని ఇస్లామిక్ రెసిస్టెన్స్ అని పేర్కొన్నారు, ఇది ఇరాన్ మద్దతుగల సాయుధ దళాల అగ్ర సంస్థ అని విశ్వసిస్తారు.
అయితే, వాషింగ్టన్ ఈ వాదనను తిరస్కరించింది. విమానం క్షిపణి లేదా ఇతర దాడికి గురైందనడానికి ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంది.



**సంఘర్షణలో నాలుగువ విమానాన్ని కోల్పోయిన యుఎస్**
ఇరాన్‌తో జరుగుతున్న వివాదంలో కోల్పోయిన నాల్గవ అమెరికన్ సైనిక విమానం ఇది. ఈ నెల ప్రారంభంలో, మూడు ఎఫ్15ఇ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్‌లు ఒక ప్రమాదంలో ధ్వంసమైనట్లు సమాచారం. నివేదికల ప్రకారం, ఒక ఎఫ్/ఎ 18 హార్నెట్ పైలట్ ఒక శిక్షణ లేదా కార్యాచరణ కార్యక్రమంలో పొరపాటున క్షిపణులను ప్రయోగించి, కువైట్ మీదుగా మూడు జెట్‌లను కూల్చివేసాడు.

**యుఎస్ ఆపరేషన్లలో కీలక విమానం**
బోయింగ్ కెసి135 స్ట్రాటోట్యాంకర్ ఆరు దశాబ్దాలకు పైగా యుఎస్ సైనిక దళంలో భాగంగా ఉంది. 1950ల చివరలో, 1960ల ప్రారంభంలో బోయింగ్ నిర్మించిన ఈ విమానం గాలిలో ఇంధనం నింపే మిషన్లకు కీలకమైన సాధనంగా మిగిలిపోయింది. సాధారణంగా, కెసి135 ముగ్గురు సభ్యుల సిబ్బందితో పనిచేస్తుంది: పైలట్, కోపైలట్, విమాన ప్రయాణ సమయంలో ఇతర విమానాలకు కనెక్ట్ అయ్యి ఇంధనం నింపే పరికరాలను నియంత్రించే బూమ్ ఆపరేటర్.

**ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు**
మధ్యప్రాచ్యంలో అస్థిరత పెరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఫిబ్రవరి చివరలో టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు చేసినప్పుడు వివాదం తాజా దశ ప్రారంభమైంది. అప్పటి నుండి, పోరాటం ఈ ప్రాంతం అంతటా విస్తరించింది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలలో అమెరికన్ , ఇజ్రాయెల్ సైనిక స్థానాలతో పాటు ఇంధన మౌలిక సదుపాయాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది.
అదే సమయంలో, ఇరాన్ కీలకమైన హొర్ముజ్ జలసంధిని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంది. ఇది ప్రతిరోజూ దాదాపు 20 మిలియన్ బ్యారెళ్ల చమురు ప్రయాణించే ఇరుకైన జల మార్గం. ఈ అంతరాయం ఇంధన సరఫరాలు, చమురు ధరల గురించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలను రేకెత్తించింది. ప్రస్తుతానికి, విమాన ప్రమాదంపై జరుగుతున్న దర్యాప్తు, తప్పిపోయిన ఇద్దరు సిబ్బంది కోసం అన్వేషణ మాత్రమే తమ ప్రాధాన్యత అని అమెరికా అధికారులు చెబుతున్నారు.

## నోటరీ పోర్టల్‌కు డిజిటల్ రూపురేఖలు




**వుదయం డెస్క్, మార్చి 13:**
నోటరీల చట్టం 1952కూ, నోటరీల నియమావళి 1956కూ సంబంధించిన పనులను దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్‌లో సేవల్ని అందించడానికి ఒక ప్రత్యేక వేదికగా నోటరీ పోర్టల్‌ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. నోటరీలకీ, ప్రభుత్వానికీ మధ్య వేర్వేరు సేవలు ఉదాహరణకు నోటరీలుగా నియామకం కోసం దరఖాస్తులను దాఖలు చేయడం, నోటరీలుగా నియామకం పూర్తి కావడానికి అర్హతను సరిచూడటం, డిజిటల్ మాధ్యమం ద్వారా సంతకం చేసిన ప్రాక్టీస్ ధ్రువపత్రాన్ని జారీ చేయడం, అభ్యాస ధ్రువపత్రం రెన్యువల్, ప్రాక్టీస్ ఏరియాలో మార్పు, వార్షిక రిటర్ను దాఖలు మొదలైన వాటి కోసం ఒక ఆన్‌లైన్ ఇంటర్‌ఫేస్‌ను అందుబాటులోకి తీసుకురావడం దీని ఉద్దేశం. సరళతరమైన, కాగితంతో పని ఉండని, పారదర్శక, సమర్థ వ్యవస్థను నోటరీ పోర్టల్ అందిస్తుంది. ప్రస్తుతం, కేవలం దస్తావేజులను సరిచూడటం, అర్హతను సరిచూడటం, కొత్తగా నియామకం పూర్తి అయిన నోటరీలకు డిజిటల్ రూపంలో సంతకాలు అయిన ప్రాక్టీస్ ధ్రువపత్రాన్ని జారీ చేయడానికి సంబంధించిన మాడ్యుల్ మాత్రమే పనిచేస్తోంది. నోటరీ పోర్టల్‌ను ప్రారంభించడాని కన్న ముందు, ప్రాక్టీస్ సర్టిఫికెట్‌ను నోటరీలకు కాగితాల రూపంలో జారీ చేసే వారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన కొత్తగా నియామకం జరిగిన నోటరీలకు 2026 మార్చి నెల 6వ తేదీ నాటి వరకూ 36,269 ప్రాక్టీస్ సర్టిఫికెట్లను సంతకాల ప్రక్రియను నోటరీ పోర్టల్‌ను ఉపయోగించి డిజిటల్ మాధ్యమంలో పూర్తి చేసి, జారీ చేశారు. ఈ సమాచారాన్ని కేంద్ర చట్ట, న్యాయ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర), పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఈ రోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో అందించారు.

## ట్రాన్స్ జెండర్ల ఖచ్చితమైన నిర్వచనం కోసం లోక్ సభలో బిల్లు

**న్యూఢిల్లీ, మార్చి 13 (వుదయం) :**
ట్రాన్స్ జెండర్ అనే పదానికి ఖచ్చితమైన నిర్వచనం ఇవ్వడానికి, అటువంటి వ్యక్తులపై కలిగించే హాని తీవ్రతను ప్రతిబింబించే శ్రేణి శిక్షలను అందించడానికి ఉద్దేశించిన బిల్లును శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఇది ఒక ట్రాన్స్‌జెండర్ వ్యక్తి అంటే, విభిన్న లైంగిక ధోరణులు, స్వీయ లైంగిక గుర్తింపులు కలిగిన వ్యక్తులు కాదు. వారిని ఎప్పటికీ అందులో చేర్చకూడదు అని కూడా నొక్కి చెబుతుంది.
ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సవరణ బిల్లును సామాజిక న్యాయ, సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ప్రవేశపెట్టారు.
ప్రస్తుత చట్టం ప్రయోజనాలు అందవలసిన ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సరైన, ఖచ్చితమైన గుర్తింపు, రక్షణ కోసం నిర్ధారిత నిర్వచనం ఇవ్వడం అత్యవసరం అని ఇది పేర్కొంది. ప్రస్తుత 2019 చట్టం కింద కల్పించిన రక్షణలు, ప్రయోజనాలు అత్యంత విస్తృతమైనవి. కనుక, ఏదైనా కృత్రిమంగా తెచ్చుకున్న లక్షణాల ఆధారంగా గానీ, వ్యక్తిగత ఎంపిక ఆధారంగా గానీ, లేదా ఒక వ్యక్తి స్వయం ప్రకటిత గుర్తింపు ఆధారంగా కానీ అటువంటి గుర్తింపును విస్తరింపచేయకుండా తగిన జాగ్రత్త వహించాలి.
ఈ బిల్లులో, అవసరమైతే నిపుణుల సలహా కోరే వెసులుబాటు కలిగిన ఒక అధికార సంస్థను నియమించడం గురించిన నిబంధనలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర పాలిత ప్రాంత పరిపాలన ద్వారా నియమితమైన ప్రధాన వైద్య అధికారి లేదా ఉప ప్రధాన వైద్య అధికారి నేతృత్వంలోని వైద్య మండలిని, అధికార సంస్థగా ఒక కొత్త నిబంధన నిర్వచిస్తుంది. ట్రాన్స్ జెండర్ల రక్షణ చట్టం అమలులో ఉన్న క్రమంలో, కాలక్రమేణా ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల నిర్వచనపు పరిధికి సంబంధించి, కొన్ని సందేహాలు, ఇబ్బందులు తలెత్తాయని, భవిష్యత్తులోనూ తలెత్తే అవకాశం ఉందని ఆ బిల్లు పేర్కొంది.

> **కిన్నర్, హిజ్రా, అరవాణి, జోగ్తా వంటి సామాజిక-సాంస్కృతిక గుర్తింపులను కలిగిన వ్యక్తిని, లేదా నపుంసకుడిని, లేదా అంతర్లింగ వైవిధ్యాలు కలిగిన వ్యక్తిని, లేదా పుట్టుకతోనే స్త్రీ లేదా పురుషుల శారీరక వికాసంతో పోల్చినప్పుడు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లైంగిక లక్షణాలలో సహజసిద్ధమైన వైవిధ్యం కలిగిన వ్యక్తిని 'ట్రాన్స్ జెండర్'గా నిర్వచించడం జరుగుతుందని ఒక కొత్త ఉప-నిబంధన పేర్కొంటుంది.**

అలాగే, బలవంతంగా, ప్రలోభపెట్టడం, ఒత్తిడి చేయడం, మోసం చేయడం లేదా అనవసర ప్రభావం ద్వారా, సమ్మతితో లేదా లేకుండా, బలవంతంతో ఏ వ్యక్తి లేదా బిడ్డకి అయినా, మ్యుటిలేషన్, ఎమాస్క్యులేషన్, కాస్ట్రేషన్, అంగచ్ఛేదం లేదా ఏదైనా శస్త్రచికిత్స, రసాయన లేదా హార్మోన్ల ప్రక్రియ లేదా ఇతరత్రా ద్వారా లింగమార్పిడి చేసినప్పుడు ఈ నిర్వచనంలో చేర్చబడతారు.
ప్రస్తుత చట్టం ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై వివక్షను, దుర్వినియోగాన్ని నిషేధిస్తుందని, అయితే దాని శిక్షా నిబంధన సాధారణ తప్పులు, క్రిమినల్ నేరాలను మాత్రమే పరిష్కరిస్తుందని, గరిష్టంగా రెండు సంవత్సరాల జైలు శిక్షను నిర్దేశిస్తుందని పేర్కొంది. ఆచరణలో అసాధారణ తీవ్రత కలిగిన నేరాలను ఇది తగినంతగా పరిష్కరించదు. పెద్దలు, పిల్లలను అపహరించడం, వైకల్యం, ఎమాస్క్యులేషన్, విచ్ఛేదనం, హార్మోన్ చికిత్సలు లేదా ఇతర సారూప్య చికిత్సలు లేదా రసాయన మార్పుల ద్వారా వారికి తిరిగి మార్చలేని శారీరక హాని కలిగించడం, వారు లింగమార్పిడి గుర్తింపును బలవంతంగా తమపై రద్దుకోవడం వంటివి భారతీయ న్యాయ సంహిత, 2023, జువెనైల్ జస్టిస్ చట్టం, 2015లలో చెల్లాచెదురుగా ఉన్న నిబంధనల కింద కవర్ చేశారు.
కానీ ప్రస్తుతం ఉన్న ఏ నిబంధన కూడా అపహరణ, శాశ్వత శారీరక హాని, బలవంతపు గుర్తింపు అన్న ఈ కలయికను ఏకీకృత శిక్షా విధానంగా పరిగణించదు. హాని తీవ్రత, కోలుకోలేని గాయం, బాధిత పిల్లల ప్రత్యేక దుర్బలత్వాన్ని ప్రతిబింబించే గ్రేడెడ్ శిక్షలతో నిర్దిష్ట నేరాలను సృష్టించాలని బిల్లు ప్రతిపాదిస్తుంది. గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని పొంది, తద్వారా ట్రాన్స్‌జెండర్‌గా ప్రకటితమైన వ్యక్తికి తన జనన ధృవీకరణ పత్రంలోనూ, తన గుర్తింపుకు సంబంధించిన ఇతర అధికారిక పత్రాలన్నింటిలోనూ తన మొదటి పేరును మార్చుకునే హక్కు ఉంటుంది.






“ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి చేయడం తప్పు. ఆత్మరక్షణ చర్య అన్నవాదన సమర్థనీయం కాదు. చర్చలు జరుగుతున్న సమయంలో, ఇరాన్ తన నుంచి కోరిన వాటన్నింటినీ స్పష్టంగా అంగీకరిస్తున్నట్లు కనిపిస్తున్న తరుణంలో, ఆత్మరక్షణ హక్కును వినియోగించుకోవడం సమర్థనీయం కాదు. అయితే, మరోవైపు యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనని, పొరుగుదేశాలపై దాడులు చేస్తూ, అమాయక పౌరులకు హాని కలిగిస్తున్నందుకు ఇరాన్ నింద భరించవలసిందే. ఈ దాడుల్లో ఇద్దరు లేదా ముగ్గురు భారతీయులు కూడా ప్రాణాలు కోల్పోయారు; వాస్తవానికి, వారికీ ఇరాన్‌కూ మధ్య ఎటువంటి యుద్ధమూ లేదు. ఒక ట్యాంకర్‌పై దాడి చేశారు. అది థాయ్ జెండా కలిగిన ట్యాంకర్. మన విదేశాంగ మంత్రి గల్ఫ్ దేశాలలోని తన సహచరులతో కూడా మాట్లాడుతున్నారు. భారతదేశం చురుకుగా ఉండాలని నేను భావిస్తున్నాను. మనం నిష్క్రియగా కూర్చోలేం.”

**- శశి థరూర్, కాంగ్రెస్ ఎంపి**

## వే'మన'పద్యం

**తల్లిదండ్రులపయి దయలేని పుత్రుండు**
**పుట్టనేమివాడు గిట్టనేమి**
**యింటబుట్టి పెరిగి యిల్లాలి బంటురా**
**విశ్వదాభిరామ వినురవేమ.**



## సంపాదకీయం

# క్రిమిలేయర్‌లో సామాజికం !

వెనుకబడిన తరగతుల విద్యా ఉద్యోగారులకు సుప్రీం కోర్టు ఒక మంచి మేలు చేసింది.బిసి ల్లో క్రీమీ లేయర్ ను నిరారించేటప్పుడు కేవలం తలిదండ్రుల ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే సరిపోదని, వారు ఎటువంటి ఉద్యోగాలు చేస్తున్నారు, వాటి హోదా ఏమిటి అనే విషయాన్ని కూడా ప్రాతిపదికగా తీసుకోవాలని న్యాయమూర్తులు పి ఎస్ నరసింహ, ఆర్ మహదేవన్ ల తో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం గురువారం నాడు ఇచ్చిన తీర్పు గణనీయమైనది.వాస్తవానికి విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ లు సమానత్వ సూత్రానికి విరుద్ధమైనవి. కాని తరతరాలుగా సంప్రదాయ, సనాతన భారతీయ సమాజం నిచ్చెనమెట్ల కులవ్యవస్థను కఠోరంగా అమలు చేసి మెజారిటీ ప్రజలను విద్యకు దూరం చేసినందున వారందరినీ ఉన్నతవర్గాలతో సమాన స్థాయికి తీసుకురావలసిన అవసరాన్ని రాజ్యాంగ కర్తలు గుర్తించారు.అంటే సానుకూల వివక్ష అవసరాన్ని దృష్టిలో పెట్టుకున్నారు. అందుకోసమే సామాజిక, విద్యావిషయక రిజర్వేషన్ లనేవి రూపుదిద్దుకున్నాయి.దీని ద్వారా దేశ సిరిసంపద లన్నిటినీ ఎస్ సి, బి సి లకు దోచిపెడుతున్నట్టు గగ్గోలు పెట్టి ఉన్నత వరాలు 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏకాయేకీ 10 శాతం ఆరిక రిజర్వేషన్ లను తమకోసం కేటాయింప జేసుకున్నారు. రాజ్యాంగ ం 340(1),15(4),16(4) అధికరణలు ప్రధానంగా సామాజిక, విద్యాపరమైన రెజర్వేషన్ ల కోసం అవతరించాయి.అయితే వీటి మౌలిక లక్ష్య ప్రయోజనాలు బి సి లకు పూర్తిగా అనుభవంలోకి రావడం లేదు. దేశ జనాభాలో అత్యధికంగా గల బి సి ల రిజర్వేషన్లు 27 శాతం వద్ద ఆగిపోవడం వారికి జరిగిన అన్యాయమనే చెప్పాలి. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని సుప్రీం కోర్టు విధించిన పరిధి వారికి గుదిబండ అయింది.నిజానికి 50 శాతం పరిధి రాజ్యాంగంలో లేదు. సుప్రీం కోర్టు మాత్రం దానిని .విధించింది.అలాంటిదే క్రీమీ లేయర్ కూడా.ఏటా ఎనిమిది లక్షల రూపాయలు ఆదాయం ఉన్న బి సి కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్లు వర్తింప జేయరాదని క్రీమీ లేయర్ లక్ష్మణరేఖ చెబుతున్నది. కేవలం ఆరిక రాబడి ఒక్కటే కాదు, క్రీమీ లేయర్ కిందికి వస్తారో లేదో నిర్ణయించడానికి ముందు వారి తలిదండ్రులు చేస్తున్న ఉద్యోగాల స్థాయిని సైతం దృష్టిలో ఉంచుకోవాలని ఇప్పుడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సామాజిక స్థితిని గమనంలోకి తీసుకొనే వైపు ఒక గొప్ప అడుగు కాగలదు.ఈ తీర్పు వల్ల ప్రభుత్వ రంగ సంస్థల, ప్రైవేటు ఉద్యోగుల పిల్లలకు మేలు జరుగుతుందని అంటున్నారు.సామాజిక విద్యావిషయక వెనుకబాటు తనాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలన్న మలుపు సాధ్యం కావొచ్చు. అలాగే రిజర్వేషన్లకు హద్దు కూడా తొలగిపోవచ్చు.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసా లను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# అరువు తెచ్చుకున్న హోదా.. అప్పుల్లో మునిగిన జీవితం!

ఈ రోజుల్లో మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిశితంగా గమనిస్తే ఒక విచిత్రమైన, ఆందోళనకరమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది. స్మార్ట్‌ఫోన్ తెరను తాకగానే ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, ఫేస్‌బుక్ పోస్ట్‌లు మనల్ని ఒక అద్భుత లోకంలోకి తీసుకెళ్తున్నాయి. అక్కడ ప్రతిరోజూ పండుగే, ప్రతి క్షణం ఒక వేడుకే. మెరిసే లగ్జరీ కార్లు, చేతికి లక్షల విలువైన గడియారాలు, విదేశీ తీరాలలో విహారయాత్రలు, ఖరీదైన డిజైనర్ దుస్తులు, మరియు ఐదు నక్షత్రాల హోటళ్లలో విలాసవంతమైన విందులు,ఇవన్నీ ఒక వరదలా మన కళ్లముందు ప్రవహిస్తున్నాయి. ఈ గ్లామర్ మెరుపులో చిక్కుకుని, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు తమ వాస్తవ జీవన ప్రమాణాలను మర్చిపోతున్నాయి. తాము లేని దానికోసం, తాము కా లేని దానికోసం నిరంతరం పరుగులు తీస్తున్నాయి. ఈ క్రమంలో వారు తమ ఆర్థిక భద్రతను, మానసిక ప్రశాంతతను, చివరికి కుటుంబ సామరస్యాన్ని కూడా పణంగా పెడుతున్నారు. సాంకేతికత పెరిగిన తర్వాత ప్రతి వ్యక్తి జేబులో ఒక ప్రపంచం దాగి ఉంది. ఆ స్మార్ట్‌ఫోన్ ద్వారా ప్రపంచంలోని ఏ మూలన జరిగే విలాసవంతమైన జీవితమైనా సెకన్లలో మన కళ్లముందుకు వస్తోంది. సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్స్ అని పిలవబడే వ్యక్తులు తమ పర్ఫెక్ట్ జీవితాలను నిరంతరం ప్రదర్శిస్తుంటారు. ఐదు లక్షల రూపాయల హ్యాండ్‌బ్యాగ్ వాడటం, కోట్లాది రూపాయల విలువైన విల్లాలో నివసించడం అనేది చాలా సాధారణ విషయం అన్నట్లుగా వారు చిత్రీకరిస్తారు. కానీ, ఈ రంగుల తెర వెనుక ఉన్న నిష్ఠుర సత్యం వేరేలా ఉంది. చాలా మంది ఈ లగ్జరీ జీవితాన్ని కేవలం కెమెరా కోసమే నిర్మించుకుంటున్నారు. వారు అద్దెకు తీసుకున్న కార్లలో షికారు చేస్తూ, అద్దె దుస్తులు ధరించి, షూటింగ్ కోసం కేటాయించిన విల్లాల్లో ఫోటోలు దిగి అప్‌లోడ్ చేస్తుంటారు. ఈ మాయాజాలం తెలియని సామాన్య మధ్యతరగతి ప్రజలు, ఆ జీవితమే వాస్తవమని భ్రమపడుతున్నారు. వారందరూ అంత గొప్పగా ఎంజాయ్ చేస్తుంటే, మనం ఎందుకు వెనుకబడి ఉండాలి? అనే ఒక అభద్రతా భావం వారిని నిరంతరం వెంటాడుతోంది. దీనినే సామాజిక శాస్త్రవేత్తలు ఎఫ్‌ఓఎంఓ (ఫియర్ ఆఫ్ మిషన్ ఔట్) అని పిలుస్తున్నారు. సాధారణంగా మధ్య తరగతి అంటే నెలకు ముప్పై వేల నుంచి లక్ష రూపాయల లోపు ఆదాయం ఉండి, గౌరవప్రదమైన జీవితం గడపాలని ఆశించే వర్గం. వీరి జీవితం ఇప్పటికే అనేక సవాళ్లతో ముడిపడి ఉంటుంది. పెరిగిన ఇంటి అద్దెలు, పిల్లల భారీ స్కూల్ ఫీజులు, ఆరోగ్య బీమా ప్రీమియాలు, నెలవారీ కిరాణా ఖర్చులు, కరెంటు బిల్లులు,ఇవన్నీ సర్దుబాటు చేయడం ఒక సర్కస్ ఫీటు లాంటిది. ఇలాంటి స్థితిలో కూడా సోషల్ మీడియా గ్లామర్ వారిని తప్పుదోవ పట్టిస్తోంది. ఒక కొత్త మోడల్ ఐఫోన్ మార్కెట్లోకి వచ్చిందంటే, అది తమ బడ్జెట్‌కు మించినా సరే, సమాజంలో తమ హోదాను నిలబెట్టుకోవడానికి దానిని కొనాలని తాపత్రయపడతారు. ఆఫీసులో కొలీగ్ విదేశాలకు ట్రిప్ వెళ్తే, వీరు కూడా అప్పు చేసైనా సరే ఫ్లైట్ ఎక్కాలనుకుంటున్నారు. పొరుగువారు కొత్త కారు కొంటే, అది అవసరం ఉన్నా లేకున్నా వీరు కూడా గ్యారేజీలో కొత్త కారు నిలపాలని కలలు కంటారు. అభివృద్ధి చెందాలనే కోరిక మంచిదే, కానీ అది మన ఆర్థిక పునాదులను కదిలించేలా ఉండకూడదు. ఈ లగ్జరీ జీవనశైలిని అనుకరించడానికి నేడు మధ్యతరగతికి దొరుకుతున్న అతిపెద్ద ఆయుధం క్రెడిట్ కార్డ్ మరియు పర్సనల్ లోన్ . ఒక తాజా సర్వే ప్రకారం, భారతదేశంలోని మధ్యతరగతి కుటుంబాలలో సుమారు 60 శాతం మంది తీవ్రమైన క్రెడిట్ కార్డ్ రుణాల్లో చిక్కుకుని ఉన్నారు. వీరు నెలనెలా కేవలం మినిమం అమౌంట్ లేదా వడ్డీ మాత్రమే చెల్లిస్తూ, అసలును ఎప్పటికీ తీర్చలేని స్థితికి చేరుకుంటున్నారు. ఈజీ ఈఎంఐ అనే నినాదం వినడానికి చాలా హాయిగా ఉంటుంది. నెలకు ఐదు వేలే కదా అని ఒక వస్తువు, మరో పది వేలే కదా అని ఇంకో వస్తువు కొంటూ పోతే, నెలాఖరుకు జీతంలో 70 శాతం కేవలం ఈ ఈఎంఐలకే సరిపోతోంది. మిగిలిన 30 శాతంతో సంసారాన్ని

> నిజమైన లగ్జరీ అంటే ఏమిటి? కోట్ల విలువైన కారులో కూర్చున్నా ట్రాఫిక్ జామ్ నుంచి తప్పించుకోలేం. ఐదు నక్షత్రాల హోటల్లో భోజనం రుచిగా ఉండవచ్చు, కానీ అది అమ్మ చేతి వంట ఇచ్చే తృప్తిని, ఆరోగ్యాన్ని ఇవ్వలేదు. బ్రాండెడ్ బట్టలు మన శరీరాన్ని కప్పగలవు కానీ మన వ్యక్తిత్వాన్ని నిర్మించలేవు. నిజమైన ఆనందం అనేది వస్తువులలో లేదు, అది మన అనుబంధాల్లో, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ఉంది. ఈ అప్పుల ఊబి నుండి బయటపడటానికి మార్గాలు ఆర్థిక అక్షరాస్యత అవసరం మనకు ఎంత వస్తోంది, ఎంత పోతోంది అనే దానిపై స్పష్టమైన లెక్క ఉండాలి. ఒక వస్తువు కొనేముందు అది మనకు అవసరమా లేదా కేవలం కోరికా అని ప్రశ్నించుకోవాలి. డిజిటల్ డిటాక్స్,సోషల్ మీడియాలో గడిపే సమయాన్ని తగ్గించండి. అక్కడ కనిపించే ప్రతిదీ నిజం కాదని గ్రహించండి.




ఈడ్చడం అసాధ్యం అవుతోంది. ఫలితంగా అత్యవసర సమయాల్లో చేతిలో చిల్లిగవ్వ లేక, పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న డబ్బును కూడా వాడేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన రవి (పేరు మార్చబడింది) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కథే దీనికి నిదర్శనం. నెలకు డెబ్బై వేల రూపాయల జీతం వచ్చే రవి, తన స్నేహితుల ఒత్తిడితో మరియు సోషల్ మీడియా ప్రభావంతో ఒక ఖరీదైన ఎస్‌యూవీ కారును ఈఎంఐలో కొన్నాడు. దానికి తోడు క్రెడిట్ కార్డులతో ఖరీదైన గ్యాడ్జెట్లు కొన్నాడు. రెండేళ్లు గడిచేసరికి అతని అప్పులు పాతిక లక్షలకు చేరాయి. చివరకు వడ్డీలు కట్టలేక ఇంటిని అమ్మాల్సి వచ్చింది. ఈ ఆర్థిక సంక్షోభం అతని వైవాహిక జీవితాన్ని కూడా దెబ్బతీసింది. ఇదొక రవి కథ మాత్రమే కాదు, వేల కుటుంబాల విషాదం. ఆర్థిక ఒత్తిడి కేవలం జేబుకే పరిమితం కాదు, అది నేరుగా మెదడుపై ప్రభావం చూపుతుంది. నిద్రలేమి, తీవ్రమైన ఆందోళన, మరియు డిప్రెషన్ వంటి సమస్యలు మధ్య తరగతిలో విపరీతంగా పెరుగుతున్నాయి. రేపు బ్యాంకు వాయిదా ఎలా కట్టాలి? క్రెడిట్ కార్డ్ రికవరీ ఏజెంట్ల ఫోన్లు వస్తే ఏం చేయాలి? అనే భయం మనిషిని లోలోపల కాల్చేస్తుంది. ఈ ఒత్తిడి వల్ల భార్యాభర్తల మధ్య మనస్పర్థలు పెరిగి, విడాకుల వరకు వెళ్తున్న కేసులు కూడా తక్కువేమీ లేవు. బెంగళూరుకు చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ వర్ధన్ అభిప్రాయం ప్రకారం, గత ఐదేళ్లలో ఆర్థిక కారణాల వల్ల మానసిక సమస్యలతో వచ్చే యువతీయువకుల సంఖ్య 45 శాతం పెరిగింది. సోషల్ మీడియాలో ఇతరుల కృత్రిమ ఆనందాన్ని చూసి, తాము ఏదో కోల్పోతున్నామనే భావన వారిని కుంగదీస్తోంది. తల్లిదండ్రుల ఈ ప్రదర్శన బుద్ధి పిల్లల మీద కూడా విష ప్రభావాన్ని చూపుతోంది. స్కూళ్లలో ఇతర పిల్లలు తెచ్చుకునే బ్రాండెడ్ బ్యాగులు, షూలు చూసి తమ పిల్లలు చిన్నబోకూడదని తల్లిదండ్రులు శక్తికి మించి ఖర్చు చేస్తున్నారు. పుట్టినరోజు వేడుకలు ఇప్పుడు ఆత్మీయత కంటే ఆడంబరాలకే వేదికలవుతున్నాయి. దీనివల్ల పిల్లల్లో శ్రమ విలువ తెలియకుండా పోతోంది. అడిగింది వెంటనే వచ్చేయాలి అనే ఒక మొండితనం వారిలో పెరుగుతోంది. ఇది రేపటి తరాన్ని మరింత బాధ్యతారాహిత్యంగా మార్చే ప్రమాదం ఉంది.

నిజమైన లగ్జరీ అంటే ఏమిటి? కోట్ల విలువైన కారులో కూర్చున్నా ట్రాఫిక్ జామ్ నుంచి తప్పించుకోలేం. ఐదు నక్షత్రాల హోటల్లో భోజనం రుచిగా ఉండవచ్చు, కానీ అది అమ్మ చేతి వంట ఇచ్చే తృప్తిని, ఆరోగ్యాన్ని ఇవ్వలేదు. బ్రాండెడ్ బట్టలు మన శరీరాన్ని కప్పగలవు కానీ మన వ్యక్తిత్వాన్ని నిర్మించలేవు. నిజమైన ఆనందం అనేది వస్తువులలో లేదు, అది మన అనుబంధాల్లో, ఆరోగ్యకరమైన జీవనశైలిలో ఉంది. ఈ అప్పుల ఊబి నుండి బయటపడటానికి మార్గాలు ఆర్థిక అక్షరాస్యత అవసరం మనకు ఎంత వస్తోంది, ఎంత పోతోంది అనే దానిపై స్పష్టమైన లెక్క ఉండాలి. ఒక వస్తువు కొనేముందు అది మనకు అవసరమా లేదా కేవలం కోరికా అని ప్రశ్నించుకోవాలి. డిజిటల్ డిటాక్స్,సోషల్ మీడియాలో గడిపే సమయాన్ని తగ్గించండి. అక్కడ కనిపించే ప్రతిదీ నిజం కాదని గ్రహించండి. ఇతరుల హైలైట్ రీల్ ను మీ బిహైండ్ ద సీన్స్ తో పోల్చుకోకండి. ఎమర్జెన్సీ ఫండ్,ఏదైనా ఆపద వస్తే కనీసం ఆరు నెలల పాటు కుటుంబం గడవడానికి సరిపడా డబ్బును ముందుగా పొదుపు చేయాలి. ఆ తర్వాతే విలాసాల గురించి ఆలోచించాలి. క్రెడిట్ కార్డ్ నియంత్రణ,క్రెడిట్ కార్డును ఒక వరంలా కాకుండా, అత్యవసర ఆయుధంగా మాత్రమే వాడండి. సాధ్యమైనంత వరకు డెబిట్ కార్డు లేదా నగదుతోనే లావాదేవీలు జరపండి. జీవితంలో విజయం సాధించడం అంటే ఖరీదైన వస్తువులను పోగుచేయడం కాదు. అప్పులు లేని జీవితం, ప్రశాంతమైన నిద్ర, కుటుంబంతో గడిపే నాణ్యమైన సమయం ఇవే అసలైన లగ్జరీ. మధ్యతరగతి కుటుంబాలు ఈ సత్యాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. పొరుగువారిని ఇంప్రెస్ చేయడానికి మన జీవితాలను బలివ్వడం మూర్ఖత్వం. మనం ఎంత సంపాదిస్తున్నాం అన్నది ముఖ్యం కాదు, ఉన్న దానితో ఎంత సంతృప్తిగా, భద్రంగా జీవిస్తున్నాం అన్నదే ముఖ్యం. గ్లామర్ అనేది ఒక రంగుల కల, కానీ ఆర్థిక భద్రత అనేది ఒక శాశ్వతమైన పునాది. ఆ పునాదిని నిర్మించుకోవడమే నేటి కాలంలో మనం చేయవలసిన అతిపెద్ద సాహసం. గుర్తుంచుకోండి, మెరిసేదంతా బంగారం కాదు, అలాగే సోషల్ మీడియాలో కనిపించేదంతా నిజమైన జీవితం కాదు.



డా.సూర్యదేవర రామకృష్ణ,
+91 9490754169

# ఇండియా : సమర సవాళ్లు

ప్రపంచం మళ్లీ ఒక అస్థిర దశలోకి జారుతోంది. ఒకప్పుడు దూర ప్రాంతాల్లో జరిగే యుద్ధాలు మన రోజువారీ జీవితాలను అంతగా ప్రభావితం చేయవని భావించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. గ్లోబలైజేషన్ యుగంలో ఒక ప్రాంతంలో చెలరేగిన ఘర్షణ కూడా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలను కుదిపేస్తోంది. ఇటీవలి కాలంలో జరిగిన రష్యా – ఉక్రెయిన్ వార్ మరియు మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ – హమాస్ వార్ వంటి సంఘటనలు ప్రపంచ శాంతి ఎంత సున్నితంగా మారిందో గుర్తు చేస్తున్నాయి. ఇలాంటి సంఘర్షణలు కేవలం యుద్ధభూముల్లోనే కాదు – ఇంధన ధరలు, ఆహార భద్రత, వాణిజ్యం, రాజకీయ సమీకరణాలు వంటి అనేక రంగాల్లో ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియా కూడా ఈ ప్రభావాల నుండి పూర్తిగా తప్పించుకోలేని స్థితిలో ఉంది.



**ఇంధన భద్రత – ఆర్థిక వ్యవస్థపై మొదటి దెబ్బ..**

భారత్ తన అవసరమైన చమురు లో భారీ భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధం చెలరేగితే చమురు సరఫరా మార్గాలు దెబ్బతింటాయి. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరుగుతాయి. దాని ప్రభావం దేశీయ ఆర్థిక వ్యవస్థపై వెంటనే కనిపిస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అంటే రవాణా ఖర్చులు పెరగడం. రవాణా ఖర్చులు పెరగడం అంటే దాదాపు అన్ని వస్తువుల ధరలు పెరగడం. ఈ విధంగా యుద్ధం మన ఇళ్లలోని కిచెన్ వరకు చేరుతుంది.

**ఆహార భద్రతకు కొత్త సవాళ్లు..**

ప్రపంచ ఆహార సరఫరా వ్యవస్థ కూడా యుద్ధాల వల్ల తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఉక్రెయిన్, రష్యా ప్రపంచానికి గోధుమలు, ఎరువులు అందించే ప్రధాన కేంద్రాలు. ఈ ప్రాంతాల్లో యుద్ధం జరిగితే గ్లోబల్ సరఫరా గొలుసు దెబ్బతింటుంది. ఎరువుల ధరలు పెరగడం, ధాన్యాల కొరత వంటి సమస్యలు రైతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్న కోట్లాది భారతీయులకు ఇది పెద్ద సవాల్. రైతు ఖర్చులు పెరిగితే చివరికి వినియోగదారుడే ఎక్కువ ధర చెల్లించాల్సి వస్తుంది.

**వాణిజ్యం, ఉద్యోగాలపై ప్రభావ...**

ప్రపంచ యుద్ధ వాతావరణం పెట్టుబడులను కూడా భయపెడుతుంది. అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టడంలో జాగ్రత్త పడతాయి. వాణిజ్య మార్గాలు అస్థిరంగా మారుతాయి.

భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది ద్వంద్వ పరిస్థితిని సృష్టిస్తుంది. ఒకవైపు ఎగుమతులు తగ్గే ప్రమాదం ఉంటుంది. మరోవైపు విదేశీ పెట్టుబడులు కూడా మందగించే అవకాశం ఉంటుంది. ఇది ఉద్యోగ అవకాశాలపై కూడా ప్రభావం చూపుతుంది.

**భద్రతా సమీకరణాలు - వ్యూహాత్మక నిర్ణయాల కాలం..**

ప్రపంచం అస్థిరంగా మారుతున్న కొద్దీ దేశాలు తమ భద్రతా వ్యూహాలను పునర్విమర్శిస్తున్నాయి. భారత్ కూడా ఇందుకు మినహాయింపు కాదు. ప్రాంతీయ భద్రతా సమీకరణాలు మారుతున్నాయి. సరిహద్దు భద్రత, రక్షణ ఖర్చులు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు అన్నీ మరింత ప్రాముఖ్యత పొందుతున్నాయి. ఈ పరిస్థితుల్లో భారత విదేశాంగ విధానం సమతుల్యతను కాపాడుతూ ముందుకు సాగాలి. ఒకవైపు ప్రపంచ శాంతిని ప్రోత్సహించాలి; మరోవైపు దేశ ప్రయోజనాలను రక్షించాలి.

**సంక్షోభంలో అవకాశాలు...**

ప్రపంచ సంక్షోభాలు ఎప్పుడూ సవాళ్లే కాదు – కొన్ని అవకాశాలను కూడా తీసుకొస్తాయి. గ్లోబల్ సరఫరా గొలుసులు పునర్వ్యవస్థీకరణ అవుతున్నాయి. అనేక కంపెనీలు కొత్త తయారీ కేంద్రాల కోసం చూస్తున్నాయి.ఇది భారతదేశానికి ఒక పెద్ద అవకాశం కావచ్చు. సరైన విధానాలు, మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలన ఉంటే భారత్ ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగగలదు. వ్యవసాయం, ఔషధాలు, ఐటీ వంటి రంగాల్లో కూడా భారత్ తన స్థానాన్ని మరింత బలపరచుకోగలదు. యుద్ధం ఎక్కడ జరిగినా దాని ప్రతిధ్వని ప్రపంచమంతా వినిపిస్తుంది. ఆధునిక ప్రపంచంలో శాంతి కేవలం ఒక విలువ మాత్రమే కాదు – అది ఆర్థిక అభివృద్ధికి, సామాజిక స్థిరత్వానికి అవసరమైన మౌలిక స్థంభం.భారత్ వంటి దేశాలకు ఈ కాలం ఒక పరీక్ష. ఒకవైపు ప్రపంచ అస్థిరతను ఎదుర్కోవాలి; మరోవైపు తన ఆర్థిక, వ్యూహాత్మక శక్తిని పెంచుకోవాలి. ప్రపంచం యుద్ధాల నీడలో నిలబడిన ఈ సమయంలో ఒక నిజం మరింత స్పష్టంగా కనిపిస్తోంది: శాంతి కోసం పోరాడటం కూడా ఒక గొప్ప రాజకీయ ధైర్యం.



– శ్యామ్ మోహన్
+91 9440595858

# వంటగదిలో యుద్ధ మేఘాలు

దేశంలో సామాన్యుడి పరిస్థితి ఇప్పుడు "పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు" తయారైంది. ఎప్పుడెప్పుడు తగ్గుతాయా అని ఎదురుచూస్తున్న వంట గ్యాస్ ధరలు, తగ్గక పోగా ఒక్కసారిగా భారీగా పెరగడం సగటు మనిషి నడ్డి విరుస్తోంది. గృహ వినియోగ సిలిండర్‌పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ. 115 పెరగడం అనేది కేవలం అంకెలు కావు.. అది ఒక పేదవాడి ఆకలి కేక, ఒక మధ్యతరగతి గృహిణి కన్నీటి వ్యధ.

ప్రశ్న ఏమిటంటే..ఎక్కడో పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ కొట్టుకుంటే, మన వంటింట్లో మంట ఎందుకు పుడుతోంది..? భారత్ తన గ్యాస్ అవసరాల కోసం సగానికి పైగా ఇతర దేశాల మీద ఆధారపడుతోంది. అక్కడ యుద్ధ వాతావరణం ఉంటే, గ్యాస్ సరఫరా ఆగిపోతుందేమో అన్న భయంతో ప్రపంచ మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. దాంతో మన దేశంలోని చమురు సంస్థలు కూడా ధరలను పెంచేస్తాయి. కానీ, అంతర్జాతీయంగా ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనం సామాన్యుడికి అంత వేగంగా చేరకపోవడమే ఇక్కడ విషాదం. గ్యాస్ సిలిండర్ ధర పెరగడాన్న సామాన్య విషయంగా చూడకూడదు. ఒక సిలిండర్ ధర పెరిగితే అది కేవలం గ్యాస్‌తోనే ఆగదు. హోటళ్లలో టిఫిన్ ధరలు పెరుగుతాయి, భోజనం ఖరీదవుతుంది. బయట దొరికే ఆహార పదార్థాల ధరలు పెరుగుతాయి. రవాణా, సూక్ష్మ పరిశ్రమల ఖర్చులు కూడా పెరుగుతాయి. ఇది పరోక్షంగా సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతుంది. మరోవైపు జీతాలు పెరగడం లేదు కానీ, నెలనెలా ఖర్చులు మాత్రం కొండలా పెరుగుతున్నాయి. దీంతో సామాన్యుడు తన పిల్లల చదువుకో లేదా ఆరోగ్యం కోసమో దాచుకున్న డబ్బును వంట గ్యాస్ కోసం ఖర్చు చేయాల్సి వస్తోందనేది గమనించాల్సిన వాస్తవం.

మన దేశంలో ఒకవైపు ఆర్థిక వృద్ధి రేటుపై గణాంకాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సగటు మనిషి తన ఆదాయంలో ప్రధాన భాగాన్ని కేవలం ఇంధనం, నిత్యావసరాలకే వెచ్చించాల్సి రావడం గమనార్హం. ఈ లెక్కన తాజా ధరల పెరుగుదల కేవలం ఆర్థిక అంశమే కాదు, అది సామాజిక సంక్షోభానికి దారితీసే అంశంగా కూడా చూడాల్సిన అవసరం ఉంది.

ఇక ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' (పీఎంయూవై) కింద కోట్లాది మంది పేద మహిళలకు కనెక్షన్లు అందాయి. అయితే, ధర రూ. 900 దాటితే, ఆ కనెక్షన్లు కేవలం



అలంకారప్రాయంగా మారే ప్రమాదం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మళ్లీ పొగచూరిన కట్టెల పొయ్యి వైపు మళ్లే పరిస్థితి పెరిగితే ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా వెనకడుగు వేయడమే అవుతుంది. సబ్సిడీలను కేవలం ఉజ్వల లబ్ధిదారులకే పరిమితం చేసినా, పెరిగిన ధరల నేపథ్యంలో వారు కూడా రీఫిల్లింగ్ భారాన్ని భరించలేకపోతున్నారు. ఉజ్వల లబ్ధిదారులకు ధరల్లో మార్పు లేదని చెబుతున్నప్పటికీ, గ్యాస్ రీఫిల్లింగ్ శాతం క్రమంగా తగ్గుతుండటం గమనార్హం. ప్రారంభంలో ఉచిత కనెక్షన్ ఇచ్చినా, పెరిగిన ధరల వల్ల రీఫిల్ చేయించుకోలేక మళ్లీ కట్టెల పొయ్యి వైపు మళ్లుతున్న గ్రామీణ మహిళల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది.

భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో దాదాపు 55% దిగుమతులపైనే ఆధారపడుతోంది. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో రవాణా నెమ్మదించడం వల్ల భవిష్యత్తులో స్టాక్ కొరత ఏర్పడవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి. దీంతో ధరలు ఇంకా పెరుగుతాయనే ఆశతో కొంతమంది డీలర్లు స్టాక్ హోర్డింగ్ (నిల్వ చేయడం) చేసే అవకాశం ఉంది. ఇది సామాన్య వినియోగదారుడికి సిలిండర్ బుక్ చేసినా సకాలంలో అందకుండా చేస్తోంది.

ఈ పరిస్థితులపై గ్యాస్ కొరతను అధిగమిస్తామని ప్రధానమంత్రి హామీ ఇస్తున్నప్పటికీ ఆచరణ ఎలా ఉంటుందో చూడాల్సిన అంశం. ప్రభుత్వ ప్రతిపక్షాల వాదనలు చూస్తే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ఇప్పుడు పశ్చిమాసియా సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా గ్యాస్ ధరలు పెరిగాయని, ఇది మన ప్రభుత్వం చేతుల్లో లేని అంశమని, చమురు సంస్థలు నష్టాల్లో ఉన్నాయని, దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడాలంటే ధరల సర్దుబాటు తప్పదనే వాదనలు ఉన్నాయి. ధరలు పెరిగినా 'ఉజ్వల' పథకం లబ్ధిదారులకు ప్రత్యేక సబ్సిడీ ద్వారా రక్షణ కల్పిస్తున్నామని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. అయితే ప్రతిపక్షాలు ఈ ధరల పెంపును 'నిరంకుశ నిర్ణయం'గా అభివర్ణిస్తూ అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు సామాన్యుడిపై భారం వేసే ప్రభుత్వం, ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నిస్తున్నాయి. గ్యాస్‌పై ఉన్న జీఎస్టీ ఇతర పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరలు వెయ్యి రూపాయలకు చేరువవుతుంటే 'ఉజ్వల' కనెక్షన్లు ఉండి ఏం లాభం..? పేదవాడు సిలిండర్ నింపుకోలేక మళ్లీ కట్టెల పొయ్యి వాడుతున్నాడని విమర్శిస్తున్నాయి. చమురు కంపెనీల లాభాల కోసం సామాన్యుడిని బలి చేస్తున్నారని ఆరోపిస్తున్నాయి. ప్రతిపక్షం వాదనలో నిజం ఉందనేది అర్థం చేసుకోవాలి.

ఏదిఏమైనప్పటికీ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే రాజధర్మం. ఈ రాజధర్మాన్ని పాటించి పెరిగిన ధరల నుంచి ఉపశమనం కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నుల వాటాను తగ్గించాలి. కంపెనీలు ఇష్టానుసారంగా ధరలు పెంచకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. కేవలం అంతర్జాతీయ కారణాలను సాకుగా చూపకుండా, పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం లేదా పన్నులను హేతుబద్ధీకరించడం వంటి ధైర్యమైన నిర్ణయాలు తీసుకోవాలి. గ్యాస్ కొరత లేకుండా బఫర్ స్టాక్‌ను పెంచాలి. ఆకాశమే హద్దుగా పెరుగుతున్న ధరల మధ్య సామాన్యుడు ఊపిరి పీల్చుకోవడమే కష్టంగా మారుతున్న పరిస్థితుల్లో యుద్ధాలు ఎక్కడ జరిగినా, ఆర్థిక సంక్షోభాలు ఎక్కడున్నా.. వాటి ప్రభావం పేదవాడి పళ్లెం మీద పడకుండా చూడాల్సిన బాధ్యత పాలకులకుంది. పాలకుల నిర్ణయాలు వంటింట్లో మంటలను ఆర్పేలా ఉండాలి కానీ, సామాన్యుడి కడుపు కాల్చేలా ఉండకూడదు. గ్యాస్ మంటలు ఆరిపోవాలి.. పేదవాడి వంటింట్లో పొయ్యి వెలగాలి. అప్పుడే అది నిజమైన అభివృద్ధి అనిపించుకుంటుంది.

– రాజేందర్ దామెర (దారా),
సీనియర్ జర్నలిస్ట్
rajenderdamera@mail.com



# గ్రేటర్ హైదరాబాద్



## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి



**వికారాబాద్, మార్చి 13 (ఉదయం ప్రతినిధి):**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పట్టణం లో గల చౌక ధరల పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర, తదితర అవసరమైన సరుకుల నిల్వలను పరిశీలించారు. అలాగే సరుకులు లబ్ధిదారులకు సమయానికి అందుతున్నాయా, లేదా అన్న విషయాన్ని డీలర్ ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. వేఇంగ్ మిషన్ లో కొలతలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణి జరిగింది, ఇంకా ఎంత మిగిలి ఉంది అని పూర్తి వివరాలు డీలర్ ను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని కలెక్టర్ సదరు డీలర్ ను ఆదేశించారు. సరుకుల బరువు, విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు విధిగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ,డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి ఎరువులు అందించాలి

**వికారాబాద్, మార్చి 13 (ఉదయం ప్రతినిధి):**

సమయానికి జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఎరువుల దుకాణాల యజమానులను ఆదేశించారు. శుక్రవారము వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం/ఎస్ గుల్షన్ బ్రదర్స్ మరియు ఎం/ఎస్ శ్రీ లక్ష్మి నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు మరియు రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను ఆయన పరిశీలించారు.



రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు.

దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని యజమానులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్ , ఎం ఎ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ సరఫరా సక్రమంగా జరగాలి

**వికారాబాద్, మార్చి 13 (ఉదయం ప్రతినిధి):**



జిల్లాలో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సరఫరా సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంభందిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీ విధానం, బుకింగ్ ప్రక్రియ మరియు వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ బుకింగ్ నుండి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## దుద్దాగు గ్రామంలో అగ్ని ప్రమాదం

### గ్యాస్ హెడ్ లెటర్ పైపు నుంచి లీక్ కారణంగా మంటలు

**చేవెళ్ల, మార్చి13 (ఉదయం) :**



చేవెళ్ల మండల పరిధిలోని శుక్రవారం తల్లారం గ్రామపంచాయితీకి చెందిన దుద్దాగు గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామనికి చెందిన గూడెం వెంకటయ్య నివాసంలో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి.సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ కావడంతో మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటలు మరింత వ్యాపించకుండా గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై చర్యలు చేపట్టారు. అయితే మంటలను పూర్తిగా అదుపులోకి తేవడం కష్టంగా మారింది.ఈ ఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా,వారు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్సై రవీందర్ రెడ్డి గ్యాస్ లీకేజ్ కి కారణాలు చెప్పడం జరిగింది. రెగ్యులేటర్ పైప్ మార్చుకోనందున సంవత్సరానికి 2 టైమ్స్ చేంజ్ చేసుకోవాలి లేనిచో గ్యాస్ లీకేజీలు జరుగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఫైర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐపై పట్టు సాధించాలి

### గీతం కాంక్లేవ్ లో అభిప్రాయపడ్డ పరిశ్రమ నిపుణులు




**పటాన్చెరు (ఉదయం):**

కృత్రిమ మేధస్సు (ఏఐ) విస్తృత వినియోగం వల్ల తొలి దశలో కొన్ని ఉద్యోగాలు పోయినా, మున్ముందు మరిన్ని అందుబాటులోకి వస్తాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను ఏఐ స్థానభ్రంశం చేయవచ్చని, అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులో వస్తాయని అంచనా వేశారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) ఆధ్వర్యంలో 'భవిష్యత్తును ఇంజనీరింగ్ చేయడం: ప్రధాన రంగాలలో ఆవిష్కరణలు' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన మూడవ దఫా ఇండస్ట్రీ కాంక్లేవ్ విజయవంతంగా ముగిసింది.

రానున్న రోజులలో ఉద్యోగ మార్కెట్ విస్తరిస్తూనే ఉంటుందని, అయితే ఏఐ ఆధారిత యుగానికి తగిన నైపుణ్యాలను విద్యార్థులు సమకూర్చుకోవాలని నిపుణులు సూచించారు. ముఖ్యంగా ఇంటర్న్ షిప్ లు, పరిశ్రమల సందర్శన, ఆచరణాత్మక అభ్యాసం ద్వారా తమ జ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరచుకోవాలన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన ఏఐపై పట్టు సాధించాలని ప్రోత్సహించారు. పరిశ్రమతో సహకారం, చురుకైన అభ్యాసం, సానుకూల దృక్పథం యొక్క ప్రాముఖ్యతను కూడా వారు నొక్కి చెప్పారు. సాంకేతిక నైపుణ్యాలు, జ్ఞానానికి మించి నియామకాలలో 75 శాతం విజయానికి ఆయా అభ్యర్థుల ప్రవర్తన, వైఖరి కారణమని వారు స్పష్టీకరించారు. కోర్ ఇంజనీరింగ్ కు పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడంపై గీతం యాజమాన్యాన్ని అభినందించారు. దీనివల్ల పరిశ్రమ విద్యా సంస్థల మధ్య అంతరం తగ్గి అందరికీ మేలు జరుగుతుందన్నారు.

ఈ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో ఎన్ఎక్స్‌పీ సెమీకండక్టర్స్ లో ఇండియా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ అధిపతి ప్రీత్ యాదవ్, స్టెల్లాంటిస్ లో డెలివరీ లీడ్ సుమన్ గోర్లా ముఖ్య అతిథులుగా పాల్గొని, కీలకోపన్యాసాలు చేశారు. కోర్ ఇంజనీరింగ్ రంగాల భవిష్యత్తును రూపొందించడంలో ఆవిష్కరణ, పరిశ్రమ విద్యా సంస్థల సహకారం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వారు ప్రధానంగా ప్రస్తావించారు. ఇండస్ట్రీ కాంక్లేవ్ లో భాగంగా, ప్రముఖ పరిశ్రమ నిపుణులతో మూడు ప్యానెల్ చర్చలు జరిగాయి. 'పారిశ్రామిక భవిష్యత్తును నడిపించడం: శక్తి, చలనశీలత, తయారీ' శీర్షికన జరిగిన తొలి ప్యానెల్ చర్చలో యాక్సిస్ ఎనర్జీ మానవ వనరుల విభాగాధిపతి వీణ పుత్రేవుల; ప్రజ్ ఇండస్ట్రీస్ డీజీఎం యోగేష్ ఖటాలే; ఓడీఎఫ్ డీజీఎం కె.సి. మోహన్; అల్ట్రాటెక్ అధిపతి (ఆపరేషన్స్ సెల్) ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. దీనిని మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జయ ప్రకాష్ శ్రీవాస్తవ సమన్వయం చేశారు.

**'వ్యూహాత్మక మార్పు:** హార్స్ పవర్ నుంచి కంప్యూట్ పవర్'కు అనే అంశంపై నిర్వహించిన రెండో ప్యానెల్ చర్చలో డ్రోనవేషన్ ఇండస్ట్రియల్ ఏఐ డ్రోన్ సీఈవో డాక్టర్ సౌరభ్ శ్రీవాస్తవ; ఎంటెసార్ట్స్ సీటీవో డాక్టర్ ఎ. కృష్ణకాంత్; అనలాగ్ పోర్ట్ లో అనలాగ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ వై. షమీర్; బాష్ ఫంక్షనల్ ఎక్సలెన్స్ లీడ్ వంశీ మగపు; గ్లోబల్ ఫౌండ్రీస్ ఎస్ఎంటీఎస్ డిజైన్ ఇంజనీర్ ప్రియాంకర్ మాథురియా పాల్గొన్నారు. దీనిని గీతం బీటెక్ (ఈఈసీఈ) మూడో ఏడాది విద్యార్థిని పర్ణిక సురేష్ సూరిసెట్టి సమన్వయం చేశారు.

'సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం: కోర్ ఇంజనీరింగ్ లో అవకాశాలు' శీర్షిక జరిగిన మూడో ప్యానెల్ చర్చలో బాష్ యూనివర్సిటీ రిలేషన్స్ ప్రణీత్ సరన్; స్టెల్లాంటిస్ లోని టాలెంట్ అక్విజిషన్ లీడ్ నిషితా రాయ్ పాల్గొనగా, సీజీసీ ప్రతినిధి ఎల్. వంశీకృష్ణ సమన్వయం చేశారు.

ఈ సందర్భంగా ప్యానలిస్టులు గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను సందర్శించారు. అధునాతన అభ్యాసం, పరిశోధనలకు మద్దతుగా ప్రపంచ స్థాయి సౌకర్యాలను ఏర్పాటు చేసినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని వారు అభినందించారు. తొలుత, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు స్వాగతోపన్యాసం చేయగా, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సూచించారు. సీజీసీ అసిస్టెంట్ మేనేజర్ కె.వాసుదేవ్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఇందులో సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతారెడ్డి, కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో 15శాతం విద్యా రంగానికి కేటాయించాలి



**మేడ్చల్ | మల్కాజిగిరి, మార్చి 13 (ఉదయం ప్రతినిధి ):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్ కూకట్పల్లి జిల్లా కెపిహెచ్బి నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రగతి డిగ్రీ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నాగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఎటు చూసినా అన్యాయమే జరుగుతుందని, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 9,000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్లో ఉందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేకదని, రానున్న రోజుల్లో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి తప్పకుండా రాష్ట్ర బడ్జెట్ లో 15% ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఫీజు రియాబర్స్మెంట్ రద్దు చేయాలి, స్కూల్, కాలేజీలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయులతో బోధన కొనసాగించాలి, డైట్ రద్దు చేయాలి, ఎస్ఎస్సి బోర్డును రద్దు చేయాలి,1 నుండి 12వ తరగతి వరకు ఒకే విద్యావిధానం కొనసాగాలి, 12వ తరగతి పాస్ పర్సంటేజ్ 45 శాతానికి పెంచాలి, డిగ్రీ, పీజీ విద్యార్థుల పాస్ పర్సంటేజ్ 50 శాతం చేయాలని,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్లను అన్నిటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రగతి భవన్ ముట్టడి, అసెంబ్లీ అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెపిహెచ్బి నగర కార్యదర్శి ఆకాష్, సంయుక్త కార్యదర్శి కార్తీక్, కార్యకర్తలు బెన్నీ, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు

### రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి

**చేవెళ్ల, మార్చి 13 (ఉదయం) :**



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని ఆమె నివాస కార్యాలయంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కప్పాటి పాండురంగారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు సాంస్కృతిక చైతన్యాన్ని ప్రజల్లో రగిలించిన తెలంగాణ జాగృతి, ఇప్పుడు ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయ పార్టీగా అవతరించడం ఒక చారిత్రాత్మక ఘట్టం అని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ అస్థిత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసిన కల్వకుంట్ల కవిత అదే స్ఫూర్తితో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టడం హర్షణీయమైన పరిణామం అని అన్నారు.త్వరలోనే తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారి ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని కప్పాటి పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.

## అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**బీరంగూడ, మార్చి 13 ( ఉదయం):**



గ్రామ అభివృద్ధి కమిటీలు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసి ఆదర్శంగా నిలవాలని అమీన్‌పూర్ సీఐ నరేష్ సూచించారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమీన్‌పూర్ సీఐ నరేష్ మరియు ఎస్ఐ విజయరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కమిటీలు సమగ్ర ప్రణాళికలు రూపొందించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. అదెల్లి రవీందర్ నాయకత్వంలో కమిటీ గ్రామ అభివృద్ధి కోసం సమర్థంగా పని చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ మాట్లాడుతూ, సీఐ నరేష్ సూచనలు కమిటీకి మార్గదర్శకంగా ఉంటాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగి శాశ్వత అభివృద్ధి సాధించేందుకు కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్, ఉపాధ్యక్షులు పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య, కార్యదర్శులు బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్, కోశాధికారి బంటు శివ, కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్, ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు

**చేవెళ్ల మార్చ్ 13 (ఉదయం)**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డ్ దామరగిద్దలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం ఒక ఫామ్ హౌస్‌లో రాంచందర్, హనోక్ ఆనంద్, భీంరాజ్, ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసి జీవించాలని పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, తాలపల్లి నర్సిములు, మధుసూదన్ రెడ్డి, అడ్వకేట్ గోపాల్ గౌడ్, టీచర్ అంజయ్యతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్లు, దోమల సమస్య పరిష్కరించండి



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (ఉదయం ప్రతినిధి ):**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులన్నింటిని తక్షణమే మరమ్మతులు చేయాలని కోరుతూ నిర్వహించిన నిరసన కార్యక్రమం అనంతరం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే రోడ్ల మరమ్మతులు చేపట్టారని, మిగతా ప్రాంతాల్లో ఇంకా పనులు చేపట్టాల్సి ఉందని అకుల సతీష్ బృందం తెలిపారు. ఈ నేపథ్యంలో మిగిలిన అన్ని ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. నిజాంపేట్ సర్కిల్ ప్రాంతంలో తీవ్రంగా పెరుగుతున్న దోమల సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు చెరువుల్లో పెరిగిన గుర్రపు డెక్క కారణంగా దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఆ చెరువుల్లో గుర్రపు డెక్క నిర్మూలన కోసం ప్రత్యేక స్ప్రే చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి చట్టం ప్రకారం ప్రతి వారానికి ఒకసారి దోమల ఫాగింగ్ నిర్వహించాలని అధికారులను కోరారు, తద్వారా ప్రజలు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుంచి రక్షించబడతారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, రహదారి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (ఉదయం ప్రతినిధి ) :**

నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 273 డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లో దావత్‌ఇఫ్తార్ ఐక్యత, ఆశీర్వాదాల చిరస్మరణీయ సమావేశంగా మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ఉపవాస పవిత్ర రోజుల్లో సామరస్యం, సోదరభావం, కరుణతో ఆత్మీయత, అనుబంధం ఏర్పడుతుందని రంజాన్ మత సామరస్యానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వాకలపూడి రవి కిరణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొబ్బా శ్రీను, తాళ్లూరి ప్రదీప్, ప్రవీణ్ గౌడ్, కదరయ్య, మున్నా, ముస్లిం సోదరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లు పంపిణీ



**శేర్లింగంపల్లి, మార్చి 13 (ఉదయం) :**

శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగళ్ళ డివిజన్ పరిధిలో గల గోపనపల్లి తండాలో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ కిడ్స్ ను ప్రముఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం మల్లికార్జున యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో పాల్గొనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ ను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్సాహంగా పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా రానున్న ఎగ్జామ్స్ లో మంచి మార్కులు సాధించి తల్లితండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆయన కోరారు. పిల్లలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మేడ్వాన్ చేయూత అభినందనీయం

### విద్యార్థులకు విద్యా, క్రీడా సామగ్రి పంపిణీ

**సంగారెడ్డి, మార్చి 13 (ఉదయం):**

పటాన్‌చెరు మండల పరిధిలోని యూపీఎస్ పోచారం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు విద్యా మరియు క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పార్కర్ హనీఫిన్ ఇండియా సంస్థ సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, బెల్ట్, టై, షూస్, కంపాస్ బాక్స్, పెన్, పెన్సిల్‌లు, అలాగే లైబ్రరీ పుస్తకాలు అందజేశారు. అదనంగా విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ కిట్లు, స్పోర్ట్స్ మెటీరియల్, ప్లే జోన్ ఫర్నిచర్ కూడా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని, విద్యార్థుల సంఖ్య పెరగాలని ఆశిస్తున్నామని అన్నారు. గత ఐదేళ్లుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ విధమైన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, అందరి సహకారంతో పాఠశాలలో మంచి మార్పులు వచ్చాయని తెలిపారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా పాఠశాల అభివృద్ధికి సంస్థ ఎంతో తోడ్పడుతోందని తెలిపారు. పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తరపున మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పార్కర్ కోఆర్డినేటర్ హాఫీజ్, ఆమదాయ్య కోఆర్డినేటర్ తదితరులు హాజరయ్యారు.


**IN THE COURT OF THE HONBLE V ADDL UNIOR CIVIL JUDGE; HYDERABAD DISTRICT, CITY CIVIL COURT AT ; HYDERABAD**
**OS NO 599 OF 2026**

**Between:**
Gangala Renuka
**...Plaintiffs**

**AND**
**All Concerned and another**
**...Defendant**

**COURT NOTICE**

Please take notice that the above O.S 599 of 2026 has been filed by the Plaintiff, that the suit for Declaration to declare the legal heirs of late P.Balaraju and the matter is coming for notice to Defendant no 1, but the Defendant no 1 is made as a party for All concerned, as such that the Honble court directed to publication in the Voodayam Telugu daily newspaper and intimate adjournment of the suit who ever interested to objection to declare the plaintiff as a legal heir of late P.Balaraju.

That the order of the Honble court, to serve the notice to the defendant no 1 in the above suit through this publication and also directed to appear before the above Honble court on 30-03-2026 at 10;30 am to answer the claim in the above matter, either in person or through an advocate, otherwise the Honble court will be passed an appropriate order.

**(BY ORDER OF THE COURT)**

Sd/-
**KASALA GOVARDHAN REDDY**
**ADVOCAT**
**Office: # 22-45/1,**
**Rallaguda, Shamshabad,**
**R R Dist – 501 218.**
**Mobile: 9866378143**

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు



## భయం వీడండి

**ధైర్యంతో పరీక్షలను జయించండి!**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి మార్చి 13(వుదయం జిల్లా ప్రతినిధి):

విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు శనివారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయనున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు పరీక్షలకు ముందు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు చేసిన చదువుపై నమ్మకం ఉంచి ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. జిల్లా యంత్రాంగం పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించామని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. 10 వతరగతి పట్టా విద్యార్థుల జీవితానికి తొలి పట్టా అని పేర్కొన్నారు.

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు

*10వ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు*

*సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత*



వరంగల్ క్రైం, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :

పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సెంట్రల్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 64,వరంగల్ 47, జనగామ 39) ఏప్రిల్ 16 వరకు ఉదయం పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.

పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ హెచ్చరించారు

# లక్ష్య సాధనే ధ్యేయం

**99 రోజుల కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలి: మంత్రి ఉత్తమ్**




సూర్యాపేట ,మార్చి 13 (వుదయం)

కోదాడ మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని భారీనీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. గురువారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, చెత్త నిర్వహణ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, కేంద్ర నిధులు పొందేందుకు పూర్తి స్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సూచించారు. మున్సిపాలిటీలో ఉన్న సిబ్బంది, వనరులను సమర్థంగా వినియోగించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. అవసరమైతే రోడ్ క్లీనింగ్ మెషిన్లు వంటి ఆధునిక పరికరాల కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.అలాగే మున్సిపాలిటీలో సిబ్బంది అవసరం, ఆదాయ వనరులు, అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైతే ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసేలా ఏర్పాట్లు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇతర అభివృద్ధి చెందిన మున్సిపాలిటీల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి కోదాడలో అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కోదాడ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సదుపాయాలపై అధికారులు శ్రద్ధ చూపాలని సూచించారు. కోదాడను రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్‌పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ ఏ. రమాదేవి, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన





**ఎమ్మెల్యే జారె**

దమ్మపేట ,మార్చి 13 (వుదయం ప్రతినిధి ):

దమ్మపేట మండలంలో పలు గ్రామపంచాయతీలలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా నాచారం మారప్పగూడెం జగ్గారం పూసుకుంట గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలలో రూ.45.50 లక్షల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు గ్రామాల్లో మట్టి రోడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నాచారం గ్రామంలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ పారిశుధ్య కార్యక్రమాలలో అధికారులు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్ నరేష్ , సర్పంచులు చీకటి రమాదేవి , పూనెం వెంకటేశ్వరరావు , వంకా జానకీరాముడు , మోకాళ్ళ గురుమూర్తి , దానపు నరసింహారావు ,

యాట్ల రాజిరెడ్డి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ , చిన్నశెట్టి యుగంధర్ , ఉపసర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుదమ్మపేట మండలంలో అభివృద్ధి బాట: రూపురేఖలు మార్చేలా సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

## జనాభా గణనను పక్కాగా నిర్వహించాలి




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ , మార్చి 13 (వుదయం జిల్లా ప్రతినిధి) :

దేశాభివృద్ధికి, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కీలకమైన 'జనాభా గణన-2027' ప్రక్రియను జిల్లాలో అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున కలెక్టరేట్‌లో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన ముఖ్యాంశాలను వివరించారు. దేశంలోనే తొలిసారిగా జనాభా గణనను మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారు. మొదటి దశ తెలంగాణలో మే 11, 2026 నుండి జూన్ 9, 2026 వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో గృహ వసతులు, సౌకర్యాలకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తారు. రెండవ దశ (పాపులేషన్ ఎన్యుమరేషన్) ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుంది. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారు. ప్రజలు తమ వివరాలను తామే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు వీలుగా గణన ప్రారంభానికి 15 రోజుల ముందే ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తారు.అధికారులు సమన్వయంతో పనిచేసి, గణన బ్లాకుల విభజన నుంచి డేటా సేకరణ వరకు ప్రతి అంశంలోనూ జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, సి.పి.ఓ చంద్రకళ, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి

మధిర , మార్చి 13 (వుదయం జిల్లా ప్రతినిధి) :

మధిర పట్టణంలోని 15వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు,పరిశుభ్రత పరిస్థితులను ఆమె పరిశీలించారు.పిల్లల ఆరోగ్యం, పోషణ,విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని రాజేశ్వరితెలిపారు.

చిన్నారులకు నాణ్యమైన ఆహారం మరియు సరైన సంరక్షణ అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు.అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలతో మాట్లాడి వారికి ప్రేమగా ముచ్చటిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,స్థానిక మహిళలు పాల్గొన్నారు.వార్డ్ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వసతులు



- చండూరు సెంటర్‌లో ఆస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణానికి శ్రీకారం
- పారిశుధ్యకార్మికులకు హెల్త్ క్యాంప్, పీపీఈ కిట్ల పంపిణీ

చండూరు, మార్చి 13 (వుదయం విలేఖరి)

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం చండూరు పట్టణంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణానికి, పరిసర గ్రామాల నుంచి వచ్చే ప్రజల సౌకర్యార్థం మెయిన్ సెంటర్‌లో నూతన ఆస్పిరేషనల్ టాయిలెట్ నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు.అనంతరం స్థానిక గెస్ట్ హౌస్‌లో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, కార్యాలయ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు, సబ్బులు పంపిణీ చేశారు. అలాగే సాయిబాబా దేవాలయం, బస్టాండ్ వద్ద ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్.మల్లేశం మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని విధిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. చండూరు సెంటర్‌లో ప్రజల అవసరాల దృష్ట్యా ఆస్పిరేషనల్ టాయిలెట్లు నిర్మిస్తున్నామని, త్వరలో బస్సు షెల్టర్ కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని హెల్త్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ, PHC డాక్టర్ రాజు, కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్, వార్డు అధికారులు రాములు, సాయిరామ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్ రెడ్డి, ఆశా వర్కర్లు, ANMలు,పారిశుధ్య సిబ్బంది, బిల్ కలెక్టర్లు, వాటర్‌మెన్లు, ఎలక్ట్రిషియన్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన

*భూసారాన్ని రక్షించుకుందాం*

*సేంద్రీయ సాగుతో లాభాలు పొందుదాం!*

తుంగతుర్తి మార్చి 13 (వుదయం జిల్లా ప్రతినిధి) :

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలంలో ఎఫ్ పి ఓ ఆద్వర్యంలో ఆర్గానిక్ వ్యయసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సౌమ్య శృతి మాట్లాడుతూ...రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతుందని, రైతులు సేంద్రీయ ఎరువులు,జీవన ఎరువులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సౌమ్య శృతితో పాటు ఏఈఓ ఝాన్సీ ,ఆత్మ డివిజన్ కార్యదర్శి విక్రమ్ సందీప్, ఎఫ్ పి ఓ డైరెక్టర్ నిమ్మల కృష్ణమూర్తి , రైతులు పాల్గొన్నారు.

# పత్తిపాకలో 'కొత్త' క్రషర్ వద్దు

- ★ తహసీల్దార్‌కు పంచాయతీ పాలకవర్గ సభ్యుల వినతి
- ★ ఒక గుట్టను మింగేశారు.. మరో గుట్టపై కన్నేస్తారా..?
- ★ ఉప సర్పంచ్, 11 మంది వార్డు సభ్యుల ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు




హనుమకొండ/ శాయంపేట, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో ప్రకృతి సిద్ధమైన గుట్టలను అక్రమంగా తవ్వేస్తూ, కొత్తగా మరో స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న సన్నాహాలపై గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఈ మేరకు శుక్రవారం పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు, వార్డు మెంబర్లు నాలికె వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరపు సాయి లక్ష్మి , కొడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, చిట్టి రెడ్డి పద్మ జంగారెడ్డి, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు లిఖితపూర్వకంగా సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కు అందించారు. వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. ఇప్పటికే గ్రామంలో ఉన్న పాత క్రషర్ వల్ల ఒక పెద్ద గుట్ట పూర్తిగా కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గుట్ట అడుగు భాగం వరకు పాతాళాన్ని తలపించేలా తవ్వేశారని, ఇప్పుడు మరో కొత్త గుట్టపై క్రషర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఈ అక్రమ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.కొత్త క్రషర్ ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని, గ్రామ పంచాయతీ పాలకవర్గం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. పాత క్రషర్, డాంబర్ ప్లాంట్ వల్ల ఇళ్లు పగుళ్లు పడుతున్నాయని, విచ్చలవిడి బ్లాస్టింగ్స్ వల్ల జనం భయం గుప్పిట్లో బతుకుతున్నారని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పాత క్రషర్‌ను తక్షణమే నిలిపివేయాలని, కొత్త క్రషర్ ఏర్పాటు ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పత్తిపాక గ్రామ శివారులో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ ప్రయోజనాలను పక్కనబెట్టి క్రషర్లకు సహకరించాలని చూసే ఏ నాయకుడైనా తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకోవడానికి, రైతుల పొలాలను రక్షించుకోవడానికి ప్రజలంతా ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు.

## భద్రకాళి పునరుద్ధరణకు రూ. 16.10 కోట్లతో 'శ్రీకారం'






- ★ మే 15లోగా పూడికతీత పనులు పూర్తి చేయాలి
- ★ ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ, మార్చి 13 (వుదయం ప్రతినిధి):

చారిత్రక వరంగల్ నగరాభివృద్ధిలో భాగంగా భద్రకాళి చెరువు పూడికతీత, సుందరీకరణ పనులకు శుక్రవారం రోజున అధికారికంగా శ్రీకారం చుట్టారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కలిసి రూ. 16.10 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులను ప్రారంభించారు.

సుమారు 7 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను మే 15వ తేదీలోగా తొలగించాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయాన్ని జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, అందులో భాగంగా ఆలయం నుండి బండ్ వరకు గ్లాస్ వంతెన ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో జరిగిన పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో, ప్రస్తుతం పూర్తిస్థాయిలో పునరుద్ధరణ, మాఢ వీధుల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు.

చారిత్రక ప్రాధాన్యత: దాదాపు 70 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు భారీ స్థాయిలో పూడికతీత పనులు చేపట్టడం విశేషమని, నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ఇరిగేషన్, కూడా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమస్యల సాధన దిశగా ప్రజాపాలన

**నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

ర్యాలగూడ , మార్చి 13 (వుదయం జిల్లా ప్రతినిధి) :

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ లో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి పది ప్రధాన అంశాలను తీసుకొని వాటి పై అవగాహనతో పాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధి పై ప్రజలకు తెలియజేసేందుకు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించడం జరిగిందని, అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవోలు గ్రామ వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపించాలని, అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో,మున్సిపల్ పట్టణాలలో చర్చించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ -3 నుండి ఎల్- 1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని , ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 14 నుండి జరిగే ఎస్ ఎస్ సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని ,జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు, మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల అందరుకలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారు ఉన్నారని, వారికి విద్య ,వైద్యానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. యూరియాకు సంబంధించి మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా తమకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలు, మండలాలలో పర్యటించి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని, అంతేకాక సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధుల అంచనాలను రూపొంది సమర్పించాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు .ప్రజాభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, నియోజకవర్గంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని, ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో ఈఎన్టి ఆసుపత్రి,ప్రస్తుత ఆసుపత్రిని స్థాయి పెంచడం, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, రింగ్రోడ్డు ఏర్పాటు, విద్య ,వైద్యానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో. సంస్కరణలు తెచ్చిందని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ సుధ,వైస్ చైర్మన్ , తదితరులు మాట్లాడారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు హాజరయ్యారు.

## మౌలిక వసతుల పనులకు శ్రీకారం

*దాన్ ప్లాట్లలో విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు-మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన పనులు*

ఖమ్మం,మార్చి 13 (వుదయం జిల్లా ప్రతినిధి) :

ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌళిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది.ఇందులో ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ,

ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగామిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు



తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, పర్యవేక్షణ చేస్తున్నారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSS సెక్షన్ విధింపు

### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



కోరుట్ల మార్చి 13 (వుదయం ప్రతినిధి) : మార్చి 14 వ తేదీ నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు జిల్లా పరిధిలోని 68 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని తెలిపారు పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా ఉండరాదని సూచించారు అదే విధంగా పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఏలాంటి సభలు సమావేశాలు ర్యాలీ లకు మైకులు డిజేలతో ఉరేగింపులు ధర్నాలు నిర్వహించరాదని తెలిపారు పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్ జిరాక్స్ షాపులు ముసి వేయాలని సూచించారు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## పట్టణ సమస్యలపై దృష్టి సారించాలి





పెద్దపల్లి మార్చి 13 (వుదయం ప్రతినిధి) ఈరోజు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన బడ్జెట్ మరియు సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణ రావు గారు హాజరయ్యారు ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు మాట్లాడుతూ మున్సిపాలిటీకి సంబంధించిన ఆదాయం ఖర్చుల వివరాలు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు,మౌలిక వసతుల,అభివృద్ధి తాగునీటి సరఫరా పారిశుధ్యం రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిలర్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ మా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత ఈ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే గారికి మున్సిపల్ కమిషనర్ గారికి వైస్ చైర్ పర్సన్ గారికి మరియు గౌరవ కౌన్సిలర్లకు స్వాగతం తెలుపుతూ మొదటి సమావేశం సందర్భంగా ఎజెండా లోని మొదటి అంశం 500 రూపాయలకు అంత్యక్రియలు మా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం సంతోషకరమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ పట్టణంలో పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా రోడ్ల మనమత్తులు వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను ప్రాధాన్యంగా తీసుకొని అమలు చేస్తామని అన్నారు పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మా మున్సిపల్ కౌన్సిల్ పనిచేస్తామని అన్నారు సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారు మాట్లాడుతూ 36 వార్డుల్లో మీపై నమ్మకంతో గెలిపించుకున్న మీ వార్డు ప్రజలకు పై నమ్మకంతో మీరందరూ పనిచేయాలని గెలుపొందిన కౌన్సిలర్లు ప్రతి ఒక్కరూ వార్డు సమస్యలపై దృష్టి సారించాలని వార్డులో ప్రజలకు మౌలిక వసతులతో పాటు త్రాగునీరు,పారిశుద్ధం పై దృష్టి పెట్టి వార్డు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ప్రతి కౌన్సిలర్ పై ఉందని వారికి అన్ని విధాల సహకరించి వారి మన్ననలు పొందాలని అన్నారు అలాగే రానున్న వేసవికాలం దృష్ట్యా పట్టణంలో త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా భూగర్భ జలాలు అడుగంటి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ గారికి సూచించారు నీటి కొరత ఏర్పడినట్లయితే యుద్ధ ప్రాతిపదికన బోర్లు వేయడం,నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకోవడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అనంతరం నూతన కౌన్సిలర్ గా గెలుపొందిన వారందరినీ శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్,గౌరవ కౌన్సిలర్లు,మేనేజర్ లింగయ్య,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్,అకౌంటెంట్ నాగవేణి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురికి బడ్జెట్ ఆమోదం



### రూ. 22.50 కోట్లతో అంచనాలు..

### అభివృద్ధిపై పాలకవర్గం ధీమా..

ధర్మపురి,మార్చి 13 (వుదయం ప్రతినిధి): ధర్మపురి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే ఏడాదికి గాను రూపొం దించిన అంచనా వ్యయాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిం ది. సమావేశంలో సీనియర్ అకౌం టెంట్ రాందాస్ బడ్జెట్ వివరాలను సభ్యుల ముందు ఉంచారు.మున్సిపాలిటీకి వచ్చే అంచనా ఆదాయ,వ్యయాలు రూ. 3 కోట్ల 3 లక్షలుగా పేర్కొన్నారు.వివిధ పథకాలు,అభివృద్ధి పనుల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లు రూ. 19 కోట్ల 47 లక్షలుగా అంచనా వేశారు. మొ త్తంగా రూ. 22 కోట్ల 50 లక్షల భారీ అంచనాతో 202627 బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, సభలోని సభ్యులందరూ దీనికి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ,ధర్మపురి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ ఇందారపు. రామన్న, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల.శ్రీనివాసరావు,కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి ఒంటి పూట బడులు

### జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

పెద్దపల్లి, మార్చి-13 (వుదయం ప్రతినిధి) : ఈ నెల 16 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమస్త ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు , ప్రభుత్వ ఆమోదం పొందిన ప్రైవేటు పాఠశాలలు, కేజీబీవీ స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒంటి పూట బడులు నడపాలని తెలిపారు.పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఉన్నట్లయితే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలను నడపాలని, ఇట్టి నిబంధనలు ఏదైనా పాఠశాల యాజమాన్యం ఉల్లంఘించినట్లు దృష్టికి వస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పరీక్షల భయం వీడితే విజయం మీదే



- ఆర్కేపీ పట్టణ ఎస్సై శ్రీధర్

రామకృష్ణాపూర్ /మార్చి 13 (వుదయం ప్రతినిధి) పదో తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధమైంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేటి నుండి పరీక్షల నిర్వహణకు అధికార యంత్రం ఏర్పాట్లు చేసింది. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పట్రా ఎస్సై శ్రీధర్ తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షల భయం వీడితే విజయం మీదేనని విద్యార్థులకు తెలియజేశారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 163 బి ఎన్ ఎస్ ఎస్(144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పట్టణంలోని బిఎల్ ఆల్ఫాన్సా పాఠశాల, తవక్కల్ పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు విద్యాశాఖ నిర్వహిస్తుందని నేటి నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు ఉంటాయని ఉదయం తొమ్మిదిన్నర నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమి కూడదని, సభలు ,సమావేశాలు ర్యాలీలో ధర్నాలు చేయరాదని, పరీక్ష జరుగు సమయంలో 500 మీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ కేంద్రాలు ఏప్రిల్ 16 వరకు మూసివేయాలని ఎస్ఐ ఆదేశించారు. ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## మార్చి 16వ తేదీ చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి



పెద్దపల్లి మార్చి 13 (వుదయం ప్రతినిధి) : రాష్ట్రవ్యాప్త మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ పిలుపు మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం హైకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 17 వేల రూపాయలు ఇవ్వాలి నిత్యవసర వస్తువులు మొత్తం అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే విధంగా ప్రభుత్వమే సరఫరా చేయాలి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మధ్యాహ్న భోజన పథకం రోజుకు ఒక ప్రకటన చేస్తున్నారు మధ్యాహ్న భోజనంలో ఒకరోజు చాపల కూర అని మూడు రోజులు రాగిజావ మూడు రోజులు ఉదయం అని ఉదయం అల్పాహారం మూడు రోజులు ఇడ్లీ పూరి బోండా మూడు రోజులు కిచిడి పులిహోర జీరా రైస్ అని రోజుకు ఒక రకంగా స్టేట్మెంట్లు ఇస్తున్నారు పేపర్ ప్రకటనలకు మాత్రమే సరిపోతున్నాయి ప్రభుత్వం వచ్చి మూడు ఏళ్లు గడుస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి మార్పులు లేవు అట్టి ప్రకటనలు తప్ప మా ప్రభుత్వం వస్తే పదివేల రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెంచుతామని తెలిపిన ముఖ్యమంత్రి గారు ఇప్పటివరకు ఎలాంటి మాట చెప్పడం లేదు ఒక పూట భోజనంతో ప్రారంభమైన మధ్యాహ్న భోజనంలో పని పెంచుకుంటూ జీతం పెంచకుంటే ఎలా పనిచేస్తారు ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయి కనీస జీతం ఇవ్వకుండా ప్రభుత్వాలు మారిన కొద్దీ మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు రాగుల జావా అల్పాహారం మధ్యాహ్న భోజనం కోడిగుడ్ల ఉడకపెట్టి ఇవ్వడం ఏ ప్రభుత్వం వచ్చినా మధ్యాహ్న భోజన కార్మికులకు జీతభత్యాలు చెల్లించడంలో విఫలమైతుంది మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం నుండి మధ్యాహ్న భోజనంలో ఉదయం రాగి జావా మూడు రోజులు పాలు బిస్కెట్ విద్యార్థులకు ఇవ్వాలని ప్రభుత్వం సాగిస్తుంది అని అట్లాగే అల్పాహారం కూడా మూడు రోజులు ఇడ్లీ పూరి బోండా మిగిలిన మూడు రోజులు కిచిడి పులిహోర కిచిడి పెట్టుటకు సూచనలు జరుగుతున్నాయి మరి మధ్యాహ్న భోజన కార్మికులకు మాత్రం జీతాలను పెంచాలని ఆలోచన ఎక్కడ రావడం లేదు. మరి ఈ పనులు అన్ని చేయాలంటే కచ్చితంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి ఫుల్ టైమర్లుగా గుర్తించి కనీసం 17 వేల రూపాయలు ఇవ్వాలి మధ్యాహ్న భోజన మార్చి 16 తలపెట్టిన చలో అసెంబ్లీ రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెకు సైతం సిద్ధం అవుతున్నారు మళ్ళీ పాఠశాల ప్రారంభం వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు 17 వేలు ఇచ్చి నిత్యవసర వస్తువులు టిఫిన్ గాని రాగిజావ గాని గ్యాస్ గాని మొత్తం సరఫరా చేయాలి వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం వరకు సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాపిత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నావ్ ఇట్లు ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్.

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



ధర్మపురి, మార్చి 13 (వు దయం ప్రతినిధి): పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో మండలంలోని పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు తహశీల్దార్,ఎగ్జి క్యూటివ్ మేజిస్ట్రేట్ ఏరుకొండ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు బి.ఎన్.ఎస్. ఎస్ సెక్షన్-163 (పాత సీఆర్పీసీ 144) ప్రకారం ఆంక్షలు విధిస్తున్న ట్లు పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అమల్లో ఉంటా యని వెల్లడించారు. పరీక్షా కేంద్రా ల పరిధిలో 100 మీటర్ల వ్యాసా ర్థంలో గుంపులుగా చేరడం, అల్ల ర్లు సృష్టించడం నిషేధమన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థు లు,విధుల్లో ఉన్న సిబ్బంది, బందోబస్తులో ఉన్న పోలీసులు, అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు.మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా ల, జెడ్పీ ఉన్నత పాఠశాల ధర్మపురి,జెడ్పీ ఉన్నత పాఠశాల రాజారంలో పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని తహశీల్దార్ కోరారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



జన్నారం,మార్చ్13 (వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా శుక్రవారం రోజున జన్నారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు ఎల్పిజి గ్యాస్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ అధికారి శ్రీనివాస్ రావు వివరించారు.అగ్నిప్రమాదంలో చిక్కుకున్నవారిని ఎలా కాపాడాలో,వారికి శ్వాస అందకుంటే,శ్వాస ఎలా అందించాలి, తదితర అంశాలపై ప్రాక్టీకల్ గా చేసి వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సతీష్,వినోద్,ప్రశాంత్,కళ్యాణ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, మార్చి 13 (వుదయం):- జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుండి వచ్చే నెల 16 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పరీక్షా సమయమైన ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (గతంలో 144 సెక్షన్) అమలులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం పూర్తిగా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులను పరీక్షా సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని, పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బంది సైతం మొబైల్ ఫోన్లు వినియోగించరాదని ఎస్పీ కఠిన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన బందోబస్తు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పరీక్షల క్రమశిక్షణను కాపాడటంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి





కరీంనగర్ మార్చి 13 (వుదయం ప్రతినిధి): లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారుల, ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అధికారులకు మ్యాపింగ్ ప్రత్యేకపై విధివిధానాలను సూచించారు. పది రోజుల్లోగా 80 శాతం లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కామారెడ్డి జిల్లా పోలీసుల ఘనత



- 11 పతకాలతో (1 రజతం, 10 కాంస్యం) సత్తా చాటిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులు

కామారెడ్డి, మార్చి 13 (వుదయం):- సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 వరకు నిర్వహించిన 'తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్'లో కామారెడ్డి జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 11 పతకాలు (1 రజతం, 10 కాంస్యం) సాధించారు. జిల్లాకు గర్వకారణంగా నిలిచిన విజేతలను, టీం ఇంచార్జ్ అయిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించి, వారికి పతకాలు అందజేశారు. క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఒక దివ్యౌషధంలా పని చేస్తాయని, ఇవి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని" తెలిపారు. గెలుపు ఓటములు సహజమని పేర్కొంటూ, పతకాలు సాధించిన వారు జాతీయ స్థాయిలో రాణించేలా మరింత పట్టుదలతో కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.పోటీల ఫలితాల్లో భాగంగా, టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్‌లో పీసీ జి.తిరుపతి, రజత పతకం సాధించగా, ఆర్చరీలో పీసీ ఎన్. సరిచంద్, పవర్ లిఫ్టింగ్ 66 కిలోల విభాగంలో పీసీ జనకిరామ్, రెజ్లింగ్ 92 కిలోల విభాగాల్లో పీసీ బాలరాజ్, ఏఆర్‌పీసీ జె. అంకోష్, 97 కిలోల విభాగంలో ఏఆర్‌పీసీ ఎన్. ప్రభు కాంస్య పతకాలు గెలుచుకున్నారు. మహిళా విభాగంలో 30 కిలోమీటర్ల సైక్లింగ్‌లో డబ్ల్యూపీసీ ఎం. రజిత, కబడ్డీ పోటీల్లో డబ్ల్యూహెచ్‌సీ డి. బుజ్జి, డబ్ల్యూపీసీ బి. సవితారాణి, డబ్ల్యూపీసీ ఎం.రేఖ, డబ్ల్యూపీసీ కె.ప్రియాంకల బృందం కాంస్య పతకాలతో జిల్లా కీర్తిని చాటారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్







కామారెడ్డి, మార్చి 13 (వుదయం):- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం సదాశివనగర్ - కుప్రియాల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీవో మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డిఎల్పీవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత, పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంజన్న ఆశీర్వాద యాత్ర కు తరలిరండి

### కొండగట్టు వరకు పాదయాత్ర.

### తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి



కరీంనగర్ మార్చి 13 (వుదయం ప్రతినిధి): కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శుక్రవారం నాటి సమావేశంలో కోరారు.ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకొని మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా కొండగట్టు అంజన్న కు మొక్కులు అప్పజేప్పే క్రమంలో ఈ పాదయాత్ర ను తలపెట్టినట్లు పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ పై మొదటిసారి కాషాయపు జెండా ఎగిరేలా సహకరించిన అంజన్న భక్తులకు, హిందుత్వ వాదులకు సేవచేసే భాగ్యం కల్పించిన ఆ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.పాదయాత్ర లో పాల్గొనేవారంతా శనివారం ఉదయం 6:30 గం.లకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకొని, అల్పాహారం ముగించుకొని బండి సంజయ్ తో పాదయాత్ర లో పాల్గొనాలని సూచించారు. హనుమాన్ భక్తులు, హిందుత్వ వాదులు,ధర్మాన్ని నమ్ముకున్నవారు, బీజేపీ కార్యకర్తలు తదితర వర్గాల ప్రజలంతా తప్పకుండా హాజరై ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఎల్పీజీ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు

- గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు సరఫరాలో లోటు రానివ్వం
- జిల్లాలో సాగు, తాగునీటి సమస్య లేదు
- పంటలు చేతికి వచ్చే వరకు విద్యుత్, సాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్






**నాగర్ కర్నూల్ మార్చి 13 (వుదయం ప్రతినిధి)** జిల్లాలోని గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

శుక్రవారం ఎల్.పి.జి సరఫరా, వ్యవసాయ పంటలకు సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ కు సంబంధించి రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు.

ఇరాన్ పై యుద్ధం, హర్మూజ్ గుండా రావాల్సిన చమురు నౌకలు ఆగిపోవడం వంటి సమస్యల వల్ల ఎల్.పి.జి సిలిండర్ల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలెండర్ల సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకునేందుకు జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేస్తూ తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లను సూచించారు. జిల్లాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిలిండర్ల వినియోగం, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . గృహావసరాలకు వాడే సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, కమర్షియల్ వినియోగాలకు డొమెస్టిక్ సిలిండర్లు వాడకుండా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ ద్వారా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఇరిగేషన్ పై సమీక్షిస్తూ రబీ పంటలు కోతలు పూర్తి అయ్యే వరకు రైతులకు సాగు నీటి సమస్య అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగు నీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగు తాగునీటికి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బోరు బావుల పై ఆధారపడిన రైతులకు విద్యుత్ సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులు కేవలం వరి పంట సాగు మాత్రమే చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను సూచించారు. పామాయిల్ పంటల సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### 2,50,277 ఎల్పీజీ కనెక్షన్లు

కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాలో 2,50,277 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని, గృహావసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, గృహావసరాలకు, విద్యాలయాలకు, వైద్య ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎల్.పి.జి. 15 రోజులకు బదులు 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగింది తప్ప ఎక్కడ సమస్య లేదని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 411002 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, జవారి , వేరుశెనగ వివిధ రకాల పంట సాగు జరిగిందని, పంట సాగుకు కావలసిన సాగునీటి వినియోగానికి కావలసిన నీటి సరఫరా కి ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ లో 72.4928 టీఎంసీల నీటి నిల్వ ఉందని, రానున్న వేసవి కాలంలో జిల్లాలో త్రాగునీటి సాగునీటికి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రబీ సీజన్ కు సంబంధించి త్వరలో కోతలు ప్రారంభం అవుతాయని అప్పటి వరకు సాగు నీటికి ఎక్కడ సమస్యలు లేవన్నారు. తాగు నీటికి సైతం సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తుగానే గోదాములు చూసుకోవడం, అవసరం మేరకు గన్ని బ్యాగులు సమకూర్చుకోవడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులకు వెల్లడించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ అమరేందర్, ఇరిగేషన్ సి. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఎస్ .ఈ పార్థసారథి, నీటిపారుదల శాఖ అధికారి మురళి, సివిల్ సప్లై అధికారి నరసింహారావు, వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు బిపిఎల్ డిస్ట్రిబ్యూటర్ సచిన్ పాల్గొన్నారు.

## వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా సరఫరా

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి)** గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ల ను కొరత లేకుండా వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గ్యాస్ సిలిండర్ల, రబీ పంటలకు సాగునీరు సరఫరా, వరి ధాన్యం కొనుగోలు అంశాలపై శుక్రవారం హైదరాబాదు నుంచి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంటల కోత వరకు లష్కర్ స్థాయి నుంచి సిఈ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగునీటి సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంబంధిత నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రైతుల పంటలు చేతికొచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకుంటూ గృహవసరాలకు వినియోగించే గ్యాస్ సరఫరాలో వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని, పంటల స్టోరేజ్ పాయింట్స్ గుర్తించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయిల్ పామ్, ఉద్యాన పంటలపై రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల కొరతపై కొన్ని మీడియా, సామాజిక మాధ్యమంలో వస్తున్న వార్తల పట్ల ప్రజలు అపోహలకు గురికాకుండా సంబంధిత శాఖల అధికారులు గ్యాస్ ఏజెన్సీలపై పర్యవేక్షణ చేయాలన్నారు. గ్యాస్ నిల్వలు తగ్గిపోతాయనే అపోహతో కొంతమంది వినియోగదారులు ముందుగానే గ్యాస్ బుకింగ్ చేసుకోకుండా బుకింగ్ పీరియడును 15 రోజుల నుంచి 25 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం 99 రోజుల పాటు నిర్విఘ్నంగా కొనసాగించాలని ఆదేశించారు. ఏప్రిల్ రెండవ తేదీన గ్రామ, వార్డు సభలను నిర్వహించి అందులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు. గద్వాల ఐడిఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధించిన శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో రబీలో పంటలు వేసుకున్న రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పామ్ పంటల సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కలిగించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. రబీ పంటలకు స్టోరేజ్ పాయింట్స్ కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, పిజెపి ఎస్ఈ రహీముద్దీన్, ఈఈ శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఎక్లాస్‌పూర్ పంచాయతీ కార్యదర్శి



**అలంపూర్ మార్చి 13 (వు దయం ప్రతినిధి)** గద్వాల జిల్లా అయిజ మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. రంగన్న రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసిబి వారికి పట్టుబడ్డాడు. ఇందిరమ్మ ఇంటి బిల్లులకు సంబంధించి 20వేలు డిమాండ్ చేయగా చివరికి 15వేల కు ఒప్పందం కుదుర్చుకున్నాడు. శుక్రవారం 15వేల రూపాయలు ఎంపిడివో కార్యాలయం తీసుకోగా ఏసీబీ డిఎస్పీ బాలకృష్ణ వారు నగదు తో సహా పట్టుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064కు, సోషల్ మీడియా ఫేస్ బుక్, ట్విట్టర్, క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు దారుని పేరు గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.




## ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచండి

**సాయి కృప ఆసుపత్రి సీజ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ మార్చి 13(వుదయం ప్రతినిధి)** జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, కమిటీ సభ్యులు ఐ.ఎం.ఏ డిస్టిక్ ప్రెసిడెంట్ డాక్టర్ చెన్నయ్య, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి నాయక్, అధికారులు పాల్గొన్నారు. కొల్లాపూర్ పట్టణంలో ఉన్న సాయికృప ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల ఒక బాలికకు అక్రమంగా అబార్షన్ నిర్వహించారనే ఆరోపణలపై కమిటీ చర్చించింది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆసుపత్రిని సందర్శించి సమర్పించిన నివేదికలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కమిటీ నిర్ణయం మేరకు సాయికృప ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో ఎక్కడైనా ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్కానింగ్ సెంటర్ల ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు లేదా అక్రమ అబార్షన్లు నిర్వహించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 38 స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ లో పొందుపరిచిన నిబంధన మేరకు ఆసుపత్రులు కొనసాగుతున్నాయా లేదా అన్న అంశంపై వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ జరపాలని కోరారు. స్కానింగ్ సెంటర్ల పై పటిష్ట నిఘా పెట్టాలని, ఇబ్బందులు ఉంటే పోలీసుల సహకారం తీసుకోవాలని కోరారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రిజిస్ట్రేషన్ మరియు రెగ్యులేషన్ చట్టం, 2010 ప్రకారం, ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు మరియు నర్సింగ్ హోమ్‌ల నిర్వహణ తదితర అంశాలపైనా దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ డిమో రాజగోపాల్ చారి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణను వేగంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**సంగారెడ్డి, మార్చి 13, వుదయం:** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదు కాకుండా జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించడంతో పాటు బీఎల్ఓలకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ సవరణ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని, ఇదే ఉత్సాహంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. డీఎస్ఈ పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓ పటాన్ చెరువు అంబదాస్ రాజేశ్వర్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి , ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా..

**గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి)** ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు ఉండకుండా ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలన్నారు. అన్ని బూత్ లెవల్ అధికారులకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న ఫార్మ్స్, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని, ఇదే విధంగా కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు. డీఎస్ఈ (డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్) పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్ఓలు అంకితభావంతో పనిచేయాలని, సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, తహసిల్దార్ హరికృష్ణ, సి సెక్షన్ సూపరిడెంట్ మంజుల, ఎన్నికల విభాగం అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.7,500కు పెంచాలని డిమాండ్







**సంగారెడ్డి వుదయం :** ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్‌ను రూ.7,500కు పెంచాలని జాతీయ సంఘర్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సిద్దేశ్వర్ సులుగంటి డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు శ్రీ అశోక్ రావత్, ప్రధాన కార్యదర్శి శ్రీ వీరభద్ర సింగ్ రజావత్, ప్రధాన సమన్వయకర్త శ్రీ రమాకాంత్ నర్దండ్, తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ కరవదే, ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. కనీస పెన్షన్ పెంపు జరిగే వరకు ధర్నాలు, ఆందోళనలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్లమెంట్ సభ్యులు కనీస పెన్షన్ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తూ, తదుపరి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల ప్రతినిధులతో పాటు మెదక్ జిల్లా తరపున నరసింహులు, కాశి రాములు, పాండురంగ, విజయభాస్కర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**నేటి నుంచి పరీక్షలు**

**భారీ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు**




**గద్వాల మార్చి 13 (వుదయం ప్రతినిధి)** పదో తరగతి పబ్లిక్ పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈనెల 14వ తేదీ నుంచి మొదలయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లాలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలపై ఆయా మండలాల తహసిల్దార్ లు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో వారి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లి దండ్రులతో పాటు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, వైద్య చికిత్స, తదితర ఏర్పాట్లపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎస్పి శ్రీనివాసరావు, డిఇఓ విజయలక్ష్మి , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం పర్యటనకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం గద్వాలలో పర్యటిస్తున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు గద్వాలకు వస్తున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వెనుక ఉన్న హెలిప్యాడ్ వద్ద ఎస్పి శ్రీనివాసరావు తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం కళ్యాణ వేదిక వద్దకు కలెక్టర్ చేరుకుని సీఎం పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి వివాహ వేదిక వద్ద సీఎం పర్యటనకు చేసిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ కు వివరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, డిఎస్పి మొగిలయ్య, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# టీకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



వర్ధన్నపేట: ఐనవోలు(వుదయం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామంలోని పశువుల వైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం నిర్వహిస్తున్న ఉచిత FMD టీకాల కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూరాష్ట్రంలో పశు సంపదను పెంచడం, పశువులను వ్యాధుల నుండి రక్షించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి FMD టీకాలను ఉచితంగా వేస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. పాడి పంట వ్యవసాయానికి అనుబంధంగా ఆవులు, బర్రెల పెంపకం చాలా కాలంగా కొనసాగుతోందని, రైతులు పాడి సంపదను పెంచి పాల ఉత్పత్తిని అధికం చేయాలని కోరారు.నా సతీమణికి పశువులపై ఎంతో మక్కువ ఉందని, తాను ఎమ్మెల్యే అయ్యే ముందు సుమారు 50కు పైగా బర్రెలు, ఆవులతో ఒక ఫామ్ నిర్వహించామని తెలిపారు.పిల్లలు కల్తీ పాలకు దూరంగా ఉండి మంచి పాలు అందించాలనే ఉద్దేశంతో పశువుల పెంపకం చేపట్టామని చెప్పారు.

అయితే ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో తగినంత సమయం కేటాయించలేక ఆ ఫామ్‌ను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. త్వరలోనే డాక్టర్ల మరియు నిపుణుల సలహాలతో మళ్లీ ఫామ్ ఏర్పాటు చేసి పిల్లలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పాలు అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండే విధంగా ఆవులు, బర్రెల కొనుగోలుకు ప్రభుత్వం సహకరిస్తోందని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో పాడి సంపదను పెంపొందించడంలో రైతులు భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం గ్రామ నాయకులు గ్రామ పంచాయతీ, పశువుల వైద్యశాలకు కాంపౌండ్ హాల్, మరియు మహిళా భవన నిర్మాణం కోసం కృషి చేయాలని కోరాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి వాటిని పరిశీలించి మంజూరూ చేస్తాను ఆమె ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్ భూపాల్, నర్సింహులగూడెం గ్రామ సర్పంచ్ పోలేపల్లి శివ శంకర్ రెడ్డి, ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్,బండి మహేందర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారీ రాధాకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారులు మండల, గ్రామ నాయకులు , రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక



**ఫాతిమా మాత ఆశీస్సులతో సంతోషంగా ఉండాలి**
**ఫాతిమా ఫీస్ట్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని**

కాజీపేట, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :
ఫాతిమా నగర్ చర్చి లో నిర్వహించిన ఫాతిమా మాత మహోత్సవ వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు, క్రైస్తవ మత పెద్దలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ వరంగల్ నగరం అనేది ఎప్పటి నుంచో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యతతో జీవించడం వరంగల్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో కాథలిక్ క్రైస్తవులు నిర్వహించే ఫాతిమా మాత మహోత్సవం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని, భక్తులందరికీ ఫాతిమా మాత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్,మాజీ కార్పొరేటర్ అబూబకర్,సీనియర్ నాయకులు పాల్ ఆనంద్, కార్డినల్ పూనా అంతోని, విశ్రాంత బిషప్ జోసెఫ్, పాలనాధికారి ఫాదర్ విజయపాల్, ఫాతిమా చర్చి గురువుకు మర్రెడ్డి స్థానిక క్రైస్తవ మత పెద్దలు, చర్చి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో రాజకీయ విలువలను పెంపొందించిన ఓంకార్



**మార్చి 17 చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి**
**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

వరంగల్ జిల్లా మార్చి 13 (వుదయం ప్రతినిధి) :
రాజకీయాల్లో విలువలను పెంపొందించేందుకు చట్టసభల్లో ఓంకార్ పాత్ర ఎంతో ఆదర్శనీయమని, ఈ క్రమంలో చట్టసభల్లో ఓంకార్ పాత్ర అనే అంశంపై మార్చి 17న హైదరాబాదు రవీంద్ర భారతిలో సభ నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. ఈ సభను జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ కన్నం వెంకన్న అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఓట్లు సీట్లు అధికారం సంపాదననే ధ్యేయంగా రాజకీయ విలువలను భ్రష్టు పట్టించిన విధానాలను నిరసిస్తూ, నీతి నిజాయితీ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన మార్క్సిస్టు మహా నాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ జీవిత చరిత్రను ఆదర్శ రాజకీయాలను చట్టసభలలో ఆయన పాత్రను నెమరు వేసుకునేందుకు కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా మార్చి 17న హైదరాబాదులోని రవీంద్రభారతిలో సభ నిర్వహిస్తున్నట్లు దీనికి అధికార ప్రతిపక్ష వామపక్ష పార్టీలు సామాజిక సంఘాల ముఖ్య నాయకత్వాన్ని ఆహ్వానించినట్లు ఈ సభను జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని తగిన విధంగా సమీకరణ చేయాలని కోరారు. వర్గ సామాజిక ప్రజా ఉద్యమాలను ఉద్యతం చేసి నీతి నిజాయితీ ప్రత్యామ్నాయ రాజకీయాలను పెంపొందించేందుకు కామ్రేడ్ ఓంకార్ అనుసరించిన ప్రత్యేక అనుసరణ విధానాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మండల జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయాలి

**మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్**



రాయపర్తి మార్చి 13వుదయం ప్రతినిధ:
విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు వ్రాయాలి అని మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయనున్న విద్యార్థులకు మండల విద్యాధికారి బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు పరీక్షలకు ముందు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు చేసిన చదువుపై నమ్మకం ఉంచి ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.

అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. మండల యంత్రాంగం పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల , పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించామని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని మండల విద్యాధికారి సూచించారు.ఈ సందర్భంగా పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని మండల అధికారి ఆకాంక్షించారు.

# ఆయుష్ మందుల నాణ్యతపై లోక్‌సభలో ఎంపీ కావ్య



వరంగల్, మార్చి 13 (వుదయం జిల్లా ప్రతినిధి) :
వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రుల్లో మందుల నాణ్యత, సరఫరా తీరుపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శుక్రవారం రోజున లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. గత మూడేళ్లలో జిల్లాలోని ఆయుష్ కేంద్రాల్లో జరిగిన నాణ్యత తనిఖీలు, సేకరించిన నమూనాల వివరాలను ఆమె కోరారు. నాసిరకం మందులు సరఫరా చేసే సంస్థలపై తీసుకున్న చర్యలు, డిజిటల్ స్టాక్ మానిటరింగ్ వ్యవస్థ అమలుపై వివరాలు తెలియజేయాలని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖను కోరారు. కేంద్ర మంత్రి ఎంపీ ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ సమాధానమిచ్చారు. ప్రజారోగ్యం రాష్ట్ర పరిధిలోని అంశమని, వరంగల్‌తో సహా తెలంగాణలోని అన్ని ఆయుష్ ఆసుపత్రులకు నాణ్యమైన మందుల సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మందుల నమూనాలను బ్యాచ్ వారీగా సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారని, నాణ్యత తేలిన మందులనే సరఫరా చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో 'ఈఔషధి' (eAushadhi) అనే డిజిటల్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

ఈ పోర్టల్ ద్వారా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు ఆన్‌లైన్‌లో మందుల ఇండెంట్ పెట్టవచ్చని, దీనివల్ల నిల్వల్లో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. వరంగల్ ప్రజలకు మెరుగైన ఆయుష్ వైద్య సేవలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

# భద్రాది రాముని కళ్యాణానికి సిద్ధమైన తలంబ్రాలు



**భద్రాది రామునికి సమర్పణ**
**ఆలయ శాశ్వత చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు**

ఖానాపురం,మార్చి12 (వుదయం ప్రతినిధి):
మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గత మూడు నెలలుగా గ్రామంలోని భక్తులు గోటితో వలసిన తలంబ్రాలను నేడు భద్రాదిరామునికి సమర్పించడానికి తీసుకువెళుతున్నట్లు ఆలయ శాశ్వత చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు తెలిపారు.

గోటితో వలసిన తలంబ్రాలుకు ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముత్తైదువలచే పసుపు కొట్టించడం చేసినట్లు అర్చక స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోటితో తలంబ్రాలను వలసిన భక్తులందరూ పాల్గొన్నారు.

# ఎఫ్. ఎస్. ఎస్. ఏ. ఐ.లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా

జయశంకర్ భూపాలపల్లి మార్చి 13(వుదయం జిల్లా ప్రతినిధి):
ఈనెల 16వ తేదీన ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా నిర్వహిస్తున్నట్టు ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి సందీప్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ. లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళా మార్చి16 సోమవారం నిర్వహించడం జరుగుతోంది. ఈ లైసెన్స్ మేళా ను సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయము (ఐ డి ఓ సి) రూమ్ నెంబర్ ఏఫ్19 లో ఉదయం 11:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార పరిరక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతోందని అన్నారు ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ. లైసెన్స్ రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కొరకు ఆహార భద్రత అధికారి: 7032716925. గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్: 9985820544. ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ ఆఫీసర్ : 7382112427. ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుని తండ్రి మృతి



**మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన సర్పంచ్, మాజీ ఎంపీపీ**

ఖానాపురం, మార్చి 13( వుదయం ప్రతినిధి)
మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గడ్డమీది అశోక్ తండ్రి గడ్డమీది సారంగం(67) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, ఎండి అజహర్, ఆర్ఎంపి పిఎంపి వైద్యుడు మాటూరి కుమారస్వామి, నాయకులు డెంకల వెంకటేశ్వర్లు, చిన్నపెల్లి వెంకటేశ్వర్లు, గంగాపురం రాజు, కాసోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పై- డే

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్.**

నర్సంపేట మార్చి 13 (వుదయంి)
గణితశాస్త్రంలోని ప్రముఖ స్థిరాంకమైన 'పై' ప్రత్యేకతను అవగాహన చేసుకోవడానికి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల(ఏ) నర్సంపేట గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పై డే వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ విద్యార్థులతో గణిత శాస్త్రం పైన అవగాహన పెంపొందించుకోవడం, సృజనాత్మకత ఆలోచనలను ప్రోత్సహించడము, గణిత శాస్త్రజ్ఞుల పరిశోధన అంశాలను చర్చించుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు గణితంలో నిష్ణాతులై ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. పై విలువకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను విజ్ఞాన శాస్త్రంలో దాని యొక్క పాత్రను గణిత శాస్త్ర అధ్యాపకులు రుద్రాణి వివరించారు. ఈ కార్యక్రమంలో అకడామిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ సంధ్య , గణేష్ విద్యార్థులు మరియు ఇతర కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్పెషలిస్ట్ వైద్య శిబిరం



– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య

హనుమకొండ, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :
ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సిద్ధాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం భారీ స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని పర్యవేక్షించారు. 196 మందికి వైద్య పరీక్షలు – ఉచితంగా మందుల పంపిణీ ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల కోసం ప్రభుత్వం ఆరు రకాల స్పెషలిస్ట్ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. శిబిరంలో మొత్తం 196 మందికి నిపుణులైన వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. 36 మంది రోగుల రక్త నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల కోసం 'టి హబ్'కు పంపారు. 'టీబీ ముక్త భారత్ అభియాన్'లో భాగంగా బాధితులకు ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వరంగర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పి వి టీకా ప్రాముఖ్యతను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. "14 ఏళ్ల వయస్సు గల బాలికలకు అత్యంత ఖరీదైన హెచ్ పి vi టీకాను హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పరకాల ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నాం. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డి.ఎం.హెచ్.ఓ సూచించారు.

ఆసక్తి గల వారు నేరుగా ఆసుపత్రులలో గానీ, లేదా UWIN పోర్టల్ (selfRegistration. Mohfw.gov.in) ద్వారా స్వయంగా పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ సాయి ప్రసన్న, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, సిద్ధాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీపాల్, ఎంజీఎం స్పెషలిస్ట్ వైద్యులు, హెల్త్ సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల సైరవిహారం

ఖానాపురం, మార్చి 12 (వుదయం ప్రతినిధి):
మండలంలోని బుధారావుపేట గ్రామంలోని కుక్కలకు గజ్జిలేచి, పిచ్చిఎక్కి గ్రామంలోని పలువురిని చిన్నలను పెద్దలను కరవడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. తక్షణమే అధికారులు ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రతినిధులు స్పందించి గజ్జిలేచి పిచ్చిఎక్కిన కుక్కలను గ్రామంలో లేకుండా నిర్మూలించాలని అధికారులను ప్రజా ప్రతినిధులను గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలోని పిచ్చి లేసిన కుక్కలు కరిచిన బాధితులు గద్దల పోచమ్మ, గద్దల భాస్కర్, మాచర్ల ప్రేమ్ చందు, సోమారపు హరీష్ తోపాటు పలువురిని కరిచినట్లు వారు ఆరోపించారు.

# ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వాణపై అవగాహన



**మండల విద్యాశాఖ అధికారి చరణ్ సింగ్**

ఖానాపురం, మార్చి 13 (వుదయం ప్రతినిధి)
మండలంలోని బుధరావుపేట శివారు మోడల్ స్కూల్ లోని శనివారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్లకు మండల విద్యాశాఖ అధికారి మాలోత్ చరణ్ సింగ్ అవగాహన కల్పించారు. అనంతరం పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ నేటి నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు విద్యార్థులు పరీక్షా కేంద్రానికి పరీక్షల టైం కంటే అరగంట ముందే చేరుకోవాలని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఈఓ తెలుపుతూ, ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలుపుతూ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు బెంచీలను, విద్యుత్ లైటింగ్ను, ఫ్యాన్లను, మంచినీటి సౌకర్యంతో పాటు విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఎంఈఓ తెలుపుతూ, నేటి పరీక్ష నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్ , డిపార్ట్మెంట్ ఆఫీసర్, 11 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేసి వారికి పరీక్షల నిర్వహణపై అవగాహన శిక్షణ ఇచ్చినట్లు ఎంఈఓ తెలుపుతూ, మండల వ్యాప్తంగా 11 స్కూల్స్ లోని 271 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నట్లు తెలుపుతూ, మోడల్ స్కూల్ లోని 221 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని, అలాగే 50 మంది విద్యార్థులు నర్సంపేటలోని పరీక్ష కేంద్రానికి హాజరవుతారని ఎంఈఓ తెలిపారు.

# మాతృభాషల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత



– ప్రముఖ సాహితీవేత్త శ్రీ రామా చంద్రమౌళి

ములుగు, మార్చి 13 (వుదయం ప్రతినిధి) :
ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో, పీఎం ఉషా (PMUShA) మరియు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆర్థిక సౌజన్యంతో నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ఘనంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొప్పుల మల్లేశం అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశానికి విశిష్ట అతిథులు హాజరయ్యారు. రామా చంద్రమౌళి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, 'లివింగ్ లెజెండ్' రామా చంద్రమౌళి మాట్లాడుతూ, సమాజమే సాహిత్యానికి ముడిసరుకని పేర్కొన్నారు. ప్రజలసుఖదుఃఖాలు, పోరాటాలు మరియు మానవ మనుగడలోని వైవిధ్యాలే సాహితీ సృజనకు మూలమని తెలిపారు. యువ రచయితలు వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్షరబద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**భాషా వైవిధ్యం - పత్ర సమర్పణ**

సదస్సు రెండవ రోజున దాదాపు 150 మంది అధ్యాపకులు ఆన్లైన్, ఆఫ్లైన్ వేదికల ద్వారా తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, సంస్కృతం, మలయాళం, తమిళం, కన్నడ మరియు ప్రాకృతం వంటి వివిధ భారతీయ భాషల్లో ఈ ప్రక్రియ సాగింది. అంతర్జాతీయ, జాతీయ ప్రతినిధుల ప్రసంగాలు సంజీవ నరసింహా ఆన్లైన్ ద్వారా పాల్గొని, విదేశాల్లో తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణ గురించి వివరించారు. ప్రాకృత భాషలో ప్రసంగిస్తూ, అంతరించిపోతున్న మాతృభాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రొఫెసర్ అమిత్ కుమార్ గుర్తుచేశారు.డాక్టర్ బొలుగాని రాములు మాట్లాడుతూ కథా సాహిత్యం మానవ మనుగడలో పోషించే కీలక పాత్రను తన వాక్చాతుర్యంతో వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు పి.డి. సుజాత, జి. చంద్రకళ, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్. భాస్కర్ తదితరులు ప్రసంగించారు. సదస్సు సంచాలకులు డాక్టర్ బి. బాలయ్య మాట్లాడుతూ సదస్సు విజయవంతానికి సహకరించిన విద్యాశాఖ కమిషనర్ దేవసేన, చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి కి కళాశాల అధ్యాపక బృందానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతాలాపనతో సదస్సు ముగిసింది.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**చీఫ్ సూపర్డెంట్ లు ఆలూరి రామచందర్ పున్నెం యాకుబ్ రెడ్డి**
**ఎం.ఈ.ఓ.పాపమ్మ**

చెన్నారావుపేట మార్చి. 13 ( వుదయం న్యూస్ ప్రతినిధి )
చెన్నారావుపేట మండలం లోని పదవ తరగతి పరీక్ష సెంటర్ల ను చీఫ్ సూపర్డెంట్ లు ఎం.ఈ.ఓ. పరిశీలించడం జరిగింది.ఈ పదవ తరగతి వార్షిక పరీక్షలకు మండలం నుండి మొత్తం 448 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.ఈ పరీక్షలకు బాలురు 211మంది బాలికలు 237 మంది విద్యార్థులు హాజరు కానున్నారు.ఈ మండలం లో అమీనాబాద్ మోడల్ పాఠశాలలో270 మంది విద్యార్థులు మరియు చెన్నారావుపేట హైస్కూల్ యందు 178 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు.మోడల్ స్కూల్ అమీనాబాద్ యందు 13 మంది ఇన్విజిలేటర్ లు చెన్నారావుపేట హైస్కూల్ యందు 9 మంది ఇన్విజిలేటర్ లు హాజరు కానున్నారు అని మండల విద్యాశాఖ అధికారిణి మానుపాటి పాపమ్మ తెలిపారు.ఈరోజు పరీక్ష నిర్వహణ పై ఇన్విజిలేటర్ లకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించడం జరిగింది. పరీక్ష కేంద్రం లలో అన్ని ఏర్పాట్లను త్రాగునీటి వసతి,కరెంట్,ఫర్నిచర్,శానిటేషన్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో చీఫ్ సూపర్డెంట్ లు యాకుబ్ రెడ్డి రామచందర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లు వేముల కిషోర్ ,అశోక్ మరియు ఇన్విజిలేటర్ లు పోలేపల్లి రవి , ఇల్ల సూరయ్య , తగరం యాకయ్య,సుష్మా,పద్మ, వెంకటేశ్వర్లు, రాజు అనురూప,సరోజ,కిరణ్ కుమార్, కార్తీక్, మహమ్మద్ జార,ప్రత్యూష మరియు సీఆర్పీ సంపత్, బాలు,శిల్ప, స్వామి ఆఫీసు సిబ్బంది గుల్లపెల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శన

మధిర మార్చి 13, (వుదయం ప్రతినిధి)
మధిర పట్టణంలోని 15వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు,పరిశుభ్రత పరిస్థితులను ఆమె పరిశీలించారు.పిల్లల ఆరోగ్యం, పోషణ,విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని రాజేశ్వరితెలిపారు.చిన్నారులకు నాణ్యమైన ఆహారం మరియు సరైన సంరక్షణ అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు.అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలతో మాట్లాడి వారికి ప్రేమగా ముచ్చటిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,స్థానిక మహిళలు పాల్గొన్నారు.వార్డ్ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని కౌన్సిలర్ నకిరేకంటి రాజేశ్వరి తెలిపారు.

# మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా నేరుగా సంప్రదించండి

మధిర, మార్చి 13, వుదయం ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపై అధికారులు ప్రేత్యేక ద్రుష్టిసారించి శాశ్వత పరిస్కారం చూపాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధిర మున్సిపాలిటీ ఇల్లందరపాడులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి చైర్మన్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించారు.మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇల్లందులపాడు వ్యాప్తంగా ఉన్న కాల్వలను శానిటేషన్ సిబ్బంది శుభ్రపరిచారు.అదే విధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ ,పరిశుభ్రతే ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు.మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను శుభ్రం చేయించడం ద్వారా దోమల బెడద





తప్పుతుందనిచెప్పారు.మున్సిపాలిటీ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు అనునిత్యం నిర్వహిస్తూ మోడల్మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,ఇందుకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు.మధిర మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా ప్రజలు తనను నేరుగా సంప్రదించాలని,ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,సామినేనిరామనాథం,వాసిరెడ్డినాగేశ్వరావు,కోట డేవిడ్,తాళ్లూరి రాధా కుమార్,బోడెపుడి గోపి,నంద్రుశ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## మెంతులు.. లాభాలు మాత్రం బోలెడు

మెంతులు అనేక ఔషధ గుణాలు కలిగిన దివ్యౌషధం. ఇవి మధుమేహ నియంత్రణ, మలబద్ధకం నివారణ, కీళ్ల నొప్పుల ఉపశమనానికి తోడ్పడతాయి. జలుబు, శరీర ఉష్ణోగ్రత, కొలెస్ట్రాల్ నియంత్రణలోనూ, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యానికి మెంతులు ఎంతగానో సహాయపడతాయి. ప్రసవించిన తల్లుల్లో పాల ఉత్పత్తిని పెంచడంలోనూ ఇవి ఉంచవచ్చు. మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి మెంతులు మంచి పరిష్కారం. దీనిద్వారా జీర్ణక్రియ మరింత మెరుగుపడుతుంది. జలుబు లేదా ఒంటి నొప్పులు ఉన్నప్పుడు గోరువెచ్చని నీటిలో మెంతులు కలిపి తాగితే ఉపశమనం లభిస్తుంది. మెంతులు శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడతాయి. బాలింతల్లో పాల ఉత్పత్తిని



కీలక పాత్ర పోషిస్తాయి. మనం నిత్యం వంటల్లో రుచి, సువాసన కోసం ఉపయోగించే మెంతులు కేవలం వంట దినుసులే కాకుండా ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. అల్లం, వెల్లుల్లి, యాలకులు, లవంగాలు, కరివేపాకు, పుదీనా, కొత్తిర వంటి ఇతర సుగంధ ద్రవ్యాల మాదిరిగానే మెంతులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. పచ్చి చేపల కూరలలో సువాసన కోసం, నిల్వ పచ్చళ్లలో చలదనం కోసం వాడే ఈ మెంతులలో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. చిన్నగా కనిపించే ఈ గింజల్లో శరీరానికి మేలు చేసే ఎన్నో లాభాలు ఉన్నాయి. మెంతుల గింజల్లో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, విటమిన్ ః6 పుష్కలంగా ఉన్నాయి. అలాగే, వీటిలోని ఫైటోకెమికల్స్ అనే సహజ పదార్థాలు వల్ల శరీరంలో ఉన్న హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడంలో ఇవి సహకరిస్తాయి. మెంతులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించవచ్చు. నానబెట్టిన మెంతులను తినడం ద్వారా మధుమేహాన్ని అదుపులో పెంచడంలో మెంతులు ఎంతగానో తోడ్పడతాయి. మెంతులు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (ఊఆఒ) ను పెంచడంలో సహాయపడతాయి. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు తమ ఆహారంలో మెంతులను చేర్చడం ద్వారా దీర్ఘకాలిక లాభాలను పొందవచ్చు.నిత్యం మెంతులు తీసుకోవడం వలన కీళ్ల నొప్పులు తగ్గుతాయి. కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యానికి ఇవి చాలా అవసరం. నెలసరి సమయంలో వచ్చే కడుపు నొప్పికి గోరువెచ్చని నీటిలో మెంతులు తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. అంతే కాకుండా, మెంతులు కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన మెంతులను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ఎంతో మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మెంతులను ఆహార పదార్థాల్లో ఉపయోగించడంతో పాటు.. మెంతులను నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు..

## కొబ్బరి నూనె కాదు... నీళ్లు!



ఎండలు బాగా ముదురుతున్నాయి. వేడికి ఎన్ని నీళ్లు తాగినా దప్పిక తీరదు. వాటికి ప్రత్యామ్నాయంగానూ పోషకాలు అందుతాయనీ కొబ్బరినీళ్లు తాగుతుంటాం. ఎండ ప్రభావం మనమీదే కాదు కురుల మీద చూపే దుష్ప్రభావాలూ చాలానే. అందుకే వాటిని కురులకీ పట్టించండి. కొబ్బరి నూనే కాదు నీళ్లు చేసే మేలూ చాలానే! కొబ్బరినీళ్లు చెమట, వేడి కారణంగా నిర్జీవమైన మాడు, కురులకు తేమను అందిస్తాయి. వీటిల్లోని కె, సి విటమిన్లు, మినరల్స్ కుదుళ్లకు పోషణను అందించి, జుట్టు పెరగడంలో సాయపడతాయి. చిట్లడాన్నే కాదు దురద, దద్దుర్లు, చుండ్రు వంటివాటినీ తగ్గిస్తాయి. ఎలా ఉపయోగించాలంటే... షాంపూ చేశాక కొన్ని కొబ్బరినీళ్లను మాడు నుంచి కురుల వరకూ పట్టించాలి. పది నిమిషాలయ్యాక నీటితో కడిగేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. అరకప్పు పెరుగు లేదా రెండు పండు అరటికాయల గుజ్జుకు రెండు స్పూన్ల కొబ్బరి నీళ్లను కలపండి. దీన్ని మాడుకు పట్టించి, పావుగంటయ్యాక మైల్డ్ షాంపూతో తలస్నానం చేస్తే సరి. మంచి హెయిర్ మాస్క్‌లా పనిచేస్తుంది. సమాన పాళ్లలో నీళ్లు, కొబ్బరినీళ్లు తీసుకుని స్ప్రే బాటిల్‌లో పోసుకోవాలి. దీన్ని మాడుకి స్ప్రే చేయండి. జుట్టు నిగనిగలాడుతూ కనిపించడమే కాదు, చిక్కులు విడిపోవడంలోనూ సాయపడుతుందట. తలస్నానానికి ముందు కొబ్బరినూనెకు కొబ్బరి నీళ్లు చేర్చి మాడుకి పట్టించండి. కురులకు కావాల్సిన పోషకాలను అందిస్తుంది. వీలుని బట్టి, ప్రయత్నించి చూడండి.

## మినప సున్నుండలు.. ఉక్కులాంటి బలం.. ఆరోగ్యానికి ఆరోగ్యం

మినప సున్నుండలు శారీరక బలానికి, సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడే అద్భుతమైన సాంప్రదాయ వంటకం. నల్ల మినుములను, బెల్లం, నెయ్యి ఉపయోగించి తయారుచేసే ఈ సున్నుండలు పిల్లల ఎదుగుదలకు, పెద్దలకు శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రుచికరమైన, ఆరోగ్యకరమైన ఈ సున్నుండలను సులభంగా తయారు చేసుకోవచ్చు. మినప సున్నుండలు.. నల్ల మినుములతో తయారుచేసే బలవర్ధకమైన, ఆరోగ్యకరమైన సాంప్రదాయ పిండి వంటకం.. ఇవి రుచికరంగా ఉండటమే కాకుండా, శారీరక శక్తిని, ఆరోగ్యాన్ని పెంపొందించడంలో గొప్పగా సహాయపడతాయి. ముఖ్యంగా పిల్లలకు బలాన్నిచ్చి, పెద్దలలో నడుము నొప్పి, కాళ్ళ నొప్పులు, నీరసం వంటి సమస్యలను తగ్గించడానికి సున్నుండలు చాలా ఉపయోగపడతాయి. మినప లడ్డులో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

ఈ ఆరోగ్యకరమైన సాంప్రదాయ లడ్డూల్లో.. మినపప్పు, బెల్లం, నెయ్యి ఉండటం వల్ల, ఇవి ఎముకల బలానికి, జీర్ణక్రియకు, చిన్న పిల్లల ఎదుగుదలకు, నడుము నొప్పి తగ్గడానికి చాలా మంచిది. ఇవి యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి.. ఇవి తక్షణ శక్తిని అందివ్వడంతోపాటు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ మినపలడ్డు బాలింతలకు నడుము నొప్పి తగ్గించి, బలాన్ని ఇస్తుంది. పిల్లల ఎదుగుదలకు, జ్ఞాపకశక్తికి మంచిది. అంతేకాకుండా.. గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. అంతేకాకుండా.. కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతుంది. ఎముకల బలానికి సహాయపడుతుంది. బెల్లం సున్నుండలు తీసుకోవడం వల్ల రక్త హీనత సమస్య కూడా దూరమవుతుంది. మినప సున్నుండల తయారీ ఇలా.. సున్నుండలు తయారు చేయడానికి నల్ల మినుములను మాత్రమే ఉపయోగించడం మంచిది. సుమారు ఒకటిన్నర కిలోల నల్ల మినుములను తీసుకుని, వాటిని ఒకేసారి లేదా కొన్ని కొన్ని భాగాలుగా విడదీసి వేయించుకోవాలి. స్టవ్ ను సిమ్ లో లేదా డియం ఫ్లేమ్ లో పెట్టి ఐదు నుండి పది నిమిషాల పాటు వేయించుకోవాలి. మినుములు మంచి సువాసన వచ్చి, రంగు మారిన తర్వాత ఒక గిన్నెలోకి తీసుకుని చల్లార్చాలి. ఈ విధంగా మిగిలిన మినుములను కూడా వేయించుకోవాలి. ఇలా వేయించడం వల్ల సున్నుండలు రుచికరంగా ఉండటంతో పాటు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి. వేయించిన మినుములను మర పట్టి లేదా మిక్సీలో మెత్తటి పొడిగా చేసుకోవాలి. అదే విధంగా, ఒకటిన్నర కిలోల బెల్లంను కూడా తీసుకుని.. పాకం తయారు చేసుకోవాలి. తురిమిన బెల్లం, నెయ్యి కలిపి ఈ లడ్డూలు తయారు చేసుకోవాలి.. పాకం లేదా బెల్లం, మినప పొడిని పొడిని ఒక పెద్ద పాత్రలో వేసి, ఉండలు లేకుండా చేత్తో లేదా గరిటెతో బాగా కలపాలి. ఇది సున్నుండల తయారీలో ముఖ్యమైన దశ, ఎందుకంటే పొడులు సమానంగా కలవకపోతే ఒక దగ్గర తీపి ఎక్కువగా, ఇంకో దగ్గర తక్కువగా ఉండవచ్చు. పొడులు బాగా కలిపిన తర్వాత, కొద్దికొద్దిగా వేడి చేసిన నెయ్యిని కలుపుతూ సున్నుండలను చుట్టుకోవాలి. నెయ్యి వేడిగా ఉంటే ఉండలు చక్కగా వస్తాయి. నెయ్యి కూడా తక్కువ పడుతుంది. నచ్చిన పరిమాణంలో సున్నుండలను తయారు చేసుకోవచ్చు. కావాలనుకుంటే, సువాసన కోసం యాలకుల పొడిని కూడా కలుపుకోవచ్చు.. అయితే కలపకపోయినా రుచి బాగుంటుంది. ఇలా తయారుచేసిన సున్నుండలను నిల్వ ఉంచుకుని, రోజుకు ఒకటి లేదా రెండు తినడం ద్వారా శారీరక బలాన్ని పొందవచ్చు.



## 15 రోజులు వెల్లుల్లిని ఇలా తింటే శరీరంలో వచ్చే మార్పులు

వెల్లుల్లి మన భారతీయ వంటకాల్లో ఒక ముఖ్యమైన పదార్థం. కేవలం రుచిని పెంచడమే కాకుండా, ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేదం చెబుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బను సరైన పద్ధతిలో తీసుకుంటే, శరీరంపై అద్భుతమైన ప్రభావం చూపుతుంది. మన ఇళ్లల్లో సాధారణంగా లభించే వెల్లుల్లి కేవలం వంటకు రుచిని అందించే పదార్థం మాత్రమే కాదు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక అద్భుత ఔషధం. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బను తీసుకోవడం ద్వారా ఆరోగ్యంలో అద్భుతమైన మార్పులను గమనించవచ్చు. ఆయుర్వేదం ప్రకారం, వెల్లుల్లి అనేక అనారోగ్య సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిని దంచినప్పుడు లేదా చిన్న ముక్క లుగా కట్ చేసినప్పుడు, దాని నుండి అలసిన్ అనే శక్తివంతమైన కాంపౌండ్ విడుదల అవుతుంది. ఈ అలసిన్ సహజమైన యాంటీబయాటిక్, యాంటీవైరల్, యాంటీఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది.



ఇది శరీరంలో జలుబు, దగ్గు, వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వంటి వాటిని సమర్థవంతంగా అడ్డుకుంటుంది. అలసిన్ రక్తంలోకి చేరినప్పుడు, బ్లాక్ అయిన రక్తనాళాలను తెరిచి రక్త ప్రవాహాన్ని సులభతరం చేస్తుంది. దీనివల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.. జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అలాగే శరీరంలోని భయంకరమైన ఇన్ఫెక్షన్లను కూడా నాశనం చేస్తుంది. ఫలితంగా, రోగనిరోధక శక్తి బలపడి, శరీరం రోజంతా శక్తివంతంగా, చురుకుగా ఉంటుంది. ఉదయాన్నే నిద్ర లేవగానే, ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బను తీసుకొని చిన్న ముక్కలుగా కట్ చేయండి లేదా కచ్చాపచ్చాగా దంచండి. దానిని నోట్లో పెట్టుకుని నములుతూ మింగేయాలి. లేకపోతే వెల్లుల్లి పొట్టు తీసి.. అలానే నమిలి తినాలి. అనంతరం వెంటనే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగాలి. వెల్లుల్లి వాసన లేదా రుచి నచ్చని వారు దంచిన వెల్లుల్లిని గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగవచ్చు. వెల్లుల్లి శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది.

## దానిమ్మ జ్యూస్ తాగుతున్నారా?

ఒక దానిమ్మ పండు వంద వ్యాధులను నయం చేస్తుంది.. ఇది సామెత మాత్రమే కాదు..! వాస్తవం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. దానిమ్మ పండుతో పాటు ఈ మొక్కలోని ప్రతి భాగం మనకు ఉపయోగపడుతుంది. అది దానిమ్మ పువ్వు అయినా, దాని బెరడు అయినా, దాని వేర్లు అయినా లేదా దాని పండు అయినా. దానిమ్మ రసం మన శరీరంలోని వివిధ రకాల జీవ, సేంద్రీయ పక్రియలను సానుకూలంగా ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం, దానిమ్మలో ఉండే వివిధ పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు దీనిని ఔషధ



పండుగా చేస్తాయి. లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. దానిమ్మ ఒక సూపర్ ఫుడ్ కంటే తక్కువ కాదు. జ్యూసిగా ఉండి ఎర్రటి విత్తనాలతో నిండిన ఈ పండు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాల నిధి. అందువల్ల, ఇది ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం ప్రారంభిస్తే ఆరోగ్యానికి ఎంత మేలు జరుగుతుందో కు తెలుసా? అవును, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల శరీరం పోషకాలను వేగంగా గ్రహించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాస్ దానిమ్మ రసం తాగడం వల్ల జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రేగులు శుభ్రపడి, టాక్సిన్లు బయటకు వెళ్లి లివర్ పనితీరు మెరుగుపడుతుందంటున్నారు. ఇందులో విటమిన్ అ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి, ఇన్ఫెక్షన్లను తట్టుకునే శక్తిని పెంచి, వాపులను తగ్గిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దానిమ్మ రసం తాగడం వల్ల జీర్ణక్రియ సరిగ్గా పనిచేస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దానిమ్మపండు తినడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) తగ్గుతుంది. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దానిమ్మలో విటమిన్‌సి, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. దానిమ్మలో ఉండే మంచి ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

## ఒంటికి చలువ చేసే పచ్చి ఉల్లి తింటున్నారా?



వేసవి మొదలైంది. వేసవిలో ఆహార అలవాట్లు మార్చుకోవడం తప్పనిసరి. ఈ కాలంలో ఆహారం మార్చుకోకపోతే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఉల్లిపాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అందరికీ తెలుసు. ఉల్లిపాయలు శరీరానికి నేరుగా మేలు చేసే అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ఉల్లిపాయ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఉల్లిపాయ తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. వీటిల్లోని పోషకాల కారణంగా ఉల్లి ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. ముఖ్యంగా వేసవిలో ఆహారంలో ఉల్లిపాయలను చేర్చుకోవాలి. వేసవిలో పచ్చి ఉల్లిపాయ తినడం ఎంత తాపం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేసవి మొదలైంది. వేసవిలో ఆహార అలవాట్లు మార్చుకోవడం తప్పనిసరి. ఈ కాలంలో ఆహారం మార్చుకోకపోతే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఉల్లిపాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అందరికీ తెలుసు. ఉల్లిపాయలు శరీరానికి నేరుగా మేలు చేసే అనేక పోషకాలను కలిగి ఉంటాయి. పచ్చి ఉల్లిపాయల్లో విటమిన్ సి ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. వాటిలో పెద్ద మొత్తంలో కొల్లాజెన్ కూడా ఉంటుంది. ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. కణాల నిర్మాణం, ఆఔం అభివృద్ధిలో ఫోలేట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే రోజువారీ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను చేర్చుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఉల్లిపాయలోని క్వర్సిటిన్ అనే పదార్థం, వేడివల్ల వచ్చే బొబ్బలూ దద్దుర్లకి కారణమైన హిస్టమైన్ అనే పదార్థానికి విరుగుడుగా పని చేస్తుంది. అందుకే వేసవిలో పచ్చి ఉల్లిపాయని తినడం మేలనీ దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందనీ అంటారు.

## చప్పట్లు కొడితే గుండె జబ్బులు రావా?

మనం సాధారణంగా సంతోషంగా ఉన్నప్పుడో లేదా ఎవరినైనా అభినందించేటప్పుడో చప్పట్లు కొడతాం. కానీ కేవలం 15 నిమిషాల పాటు చప్పట్లు కొట్టడం వల్ల శరీరంలోని ఎన్నో అనారోగ్య సమస్యలు మటుమాయమవుతాయని కు తెలుసా? దీనినే క్లాపింగ్ థెరపీ అంటారు. జిమ్‌లో గంటల తరబడి శ్రమించలేకపోయినా, ఈ చిన్న అలవాటు గుండె ఆరోగ్యాన్ని, రోగనిరోధక శక్తిని అద్భుతంగా మెరుగుపరుస్తుంది. మన అరచేతుల్లో దాదాపు 28 ఆక్యుప్రెషర్ పాయింట్లు ఉంటాయి. ఇవి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి వివిధ అవయవాలతో ముడిపడి ఉంటాయి. మనం గట్టిగా చప్పట్లు కొట్టినప్పుడు, ఈ పాయింట్లు ఉత్తేజితమై ఆయా అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, రక్త నాళాల్లోని అడ్డంకులు తొలగిపోవడానికి సహాయపడుతుంది.రోజూ 15-20 నిమిషాల పాటు చప్పట్లు కొట్టడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మెరుగైన రక్త ప్రసరణ వల్ల గుండెపై ఒత్తిడి తగ్గి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ధమనుల్లో రక్తం గడ్డకట్టకుండా చూడటంలో ఈ చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది. చప్పట్లు కొట్టడం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల బాడీ ఇమ్యూనిటీ పెరిగి, వైరల్ ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా ఉంటాయి. అంతేకాకుండా ఊపిరితిత్తులకు ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల ఉబ్బసం, దీర్ఘకాలిక దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి. మెదడులోని హ్యాపీ హార్మోన్లను ఉత్తేజపరిచే శక్తి చప్పట్లకు ఉంది. ఇది ఆందోళన, ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. మానసిక ఉల్లాసం కోసం ఉదయాన్నే ఈ థెరపీని చేయడం ఎంతో మేలు.



## సమ్మర్‌లో బాడీని కూల్‌గా ఉంచే పండ్లు!

వేసవిలో శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండాలంటే ప్రకృతి సిద్ధమైన పండ్లను మించిన ఆహారం లేదు. ఇవి మనకు తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా, చర్మాన్ని మెరిసేలా చేస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

వేసవి కాలం వచ్చిందంటే చాలు, భానుడి భగభగలకు శరీరం విలవిలలాడుతుంది. కేవలం చల్లని నీళ్లు తాగడం లేదా ఏసీ గదుల్లో ఉండటం వల్ల మాత్రమే శరీరానికి ఉపశమనం లభించదు. ఎండలు పెరిగే కొద్దీ మన శరీరానికి నీటి అవసరం కూడా పెరుగుతుంది. ప్రకృతి ప్రసాదించిన కొన్ని రకాల పండ్లు మనల్ని కేవలం చల్లబరచడమే కాకుండా, శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు, విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. పుచ్చకాయ: వేసవి అంటేనే పుచ్చకాయ! ఇందులో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. దాహాన్ని తీర్చడంతో పాటు విటమిన్ ఎ, సి, లైకోపీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి, చర్మ రక్షణకు ఎంతో మేలు చేస్తుంది. ముక్కలుగా కోసుకుని లేదా పుదీనాతో కలిపి జ్యూస్‌లా తీసుకుంటే చాలా బాగుంటుంది.కర్బూజా: దీనిని



కాంటాలోప్ అని కూడా పిలుస్తారు. ఇందులో నీటి శాతంతో పాటు ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా ఉంటాయి, ఇవి ఎండలో మన శక్తి తగ్గకుండా చూస్తాయి. పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉండే ఈ పండును స్మూతీలలో కూడా వాడుకోవచ్చు. మామిడి పండు: పండ్లలో రాజు అయిన మామిడి పండు కేవలం రుచికే కాదు, హైడ్రేషన్ కోసం కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్, విటమిన్ సి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మిల్క్ షేక్స్ కంటే కూడా పండును నేరుగా తినడం వల్ల ఎక్కువ పోషకాలు అందుతాయి. అనాస పండు: పైనాపిల్‌లో నీటి శాతంతో పాటు 'బ్రోమెలైన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది మంటను తగ్గించడానికి, జీర్ణక్రియకు సహాయపడుతుంది. మధ్యాహ్నం స్నాక్స్‌లా తీసుకుంటే ఇది చాలా రిఫ్రెషింగ్‌గా ఉంటుంది.బొప్పాయి: బొప్పాయిలో నీరు, విటమిన్ ఏ, సి, ఈ సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే 'పాపైన్' అనే ఎంజైమ్ వేసవిలో వచ్చే జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో దీనిని తీసుకోవడం ఉత్తమం. స్ట్రాబెర్రీలు: వీటిలో నీటి శాతం, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయి. వీటిని పెరుగు లేదా సలాడ్లలో కలిపి తీసుకోవచ్చు. నారింజ: నారింజ పండ్లు మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, పొటాషియంను అందిస్తాయి. ఇవి శరీరంలోని నీటి నిల్వలను సమతుల్యం చేస్తాయి. రసం తీయడం కంటే తొనల రూపంలో తింటే పీచు పదార్థం కూడా శరీరానికి అందుతుంది. వేసవిని ఆరోగ్యంగా ఎదుర్కోవాలంటే కేవలం కృత్రిమ పానీయాల ద ఆధారపడకుండా, ఇలాంటి ప్రకృతి సిద్ధమైన పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోండి. ఇవి మిమ్మల్ని లోపలి నుంచి చల్లబరిచి, ఉత్సాహంగా ఉంచుతాయి.

## 40 ఏళ్లు దాటిన మహిళల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?

మహిళల ఆరోగ్యం విషయంలో 40 ఏళ్లు అనేది ఒక కీలకమైన మలుపు. ఈ సమయంలో శరీరానికి తగినన్ని పోషకాలు అందకపోతే అది రక్తహీనతకు దారి తీస్తుంది. రయన్ ఫెర్నాండో ప్రకారం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి12 అనేవి ఒక జట్టుగా పనిచేస్తాయి. వీటిలో ఏ ఒక్కటి తగ్గినా మిగిలినవి సరిగ్గా పనిచేయవు. వయసు పెరుగుతున్న కొద్దీ మన శరీరంలో అనేక మార్పులు సంభవిస్తుంటాయి.



ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన మహిళల్లో తరచుగా నీరసం, ఎముకల నొప్పులు, అకస్మాత్తుగా లేచి నిలబడినప్పుడు కళ్లు తిరగడం లేదా కళ్ల ముందు నల్లటి చుక్కలు కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది వీటిని కేవలం అలసటగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. కానీ, ఇవి శరీరంలో పోషకాల లోపానికి సంకేతాలు కావచ్చని ప్రముఖ ఒలింపిక్ స్పోర్ట్స్ న్యూట్రిషనిస్ట్ రయన్ ఫెర్నాండో హెచ్చరిస్తున్నారు. అనుష్క శర్మ వంటి తారలకు డైట్ ప్లాన్ రూపొందించిన ఫెర్నాండో, 40 దాటిన మహిళలకు అవసరమైన కీలక పోషకాల గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు.ఐరన్– శరీరంలోని ఎర్ర రక్త కణాలు ఆక్సిజన్‌ను అన్ని భాగాలకు చేరవేయడానికి ఐరన్ చాలా అవసరం. ఐరన్ లోపిస్తే రక్తహీనత ఏర్పడి విపరీతమైన నీరసం, బలహీనత కలుగుతాయి. రోజుకు 18 మి.గ్రా ఐరన్ తీసుకోవాలి. బచ్చలికూర, గుప్పెడు డ్రై ఫ్రూట్స్, ఆర్గాన్ ట్స్ ద్వారా దీనిని పొందవచ్చు.ఫోలేట్ – ఫోలేట్ లేకపోతే శరీరం ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలను తయారు చేయలేదు, ఐరన్‌ను సరిగ్గా గ్రహించలేదు. రోజుకు 400 మి.గ్రా ఫోలేట్ అవసరం. ఒక బీట్‌రూట్, ఒక నారింజ పండు లేదా ఒక కప్పు ఉడికించిన బ్రోకలీని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఈ లోపాన్ని అధిగమించవచ్చు. విటమిన్ బి12– మెదడు, నరాల ఆరోగ్యాన్ని కాపాడటంలో, అలాగే డీఎన్ఏ తయారీలో బి12 కీలక పాత్ర పోషిస్తుంది. ఇది శరీరంలో ఫోలేట్ సరిగ్గా ఉపయోగపడటానికి సహాయపడుతుంది. బి12 లోపిస్తే గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు ఎముకల బలహీనత వచ్చే ప్రమాదం ఉంది. రోజుకు 2.6 మైక్రోగ్రాములు. పాలు, చేపలు లేదా ఫోర్టిఫైడ్ ఆహార పదార్థాల ద్వారా బి12 లభిస్తుంది. ఫోలేట్, విటమిన్‌బి12 రెండూ ఒకేచోట లభించే అద్భుతమైన ఆహారం గుడ్డు. రోజుకు కేవలం రెండు గుడ్లు తినడం వల్ల ఈ పోషకాల లోపాన్ని సులభంగా భర్తీ చేయవచ్చని న్యూట్రిషనిస్ట్ సూచిస్తున్నారు. వయసుతోపాటు వచ్చేశారీరక మార్పులను గమనిస్తూ, తగిన ఆహారపు అలవాట్లను మార్చుకోవడం చాలా ముఖ్యం.

## ధరలను పెంచిన ఆడి ఇండియా



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి ఇండియా తన కార్ల ధరలను పెంచుతున్నట్టు గురువారం ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అన్ని కార్ల ధరలను 2 శాతం వరకు పెంచనున్నట్లు తెలిపింది. వాహనాల తయారీలో కీలకమైన ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం, కరెన్సీ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని పాక్షికంగానైనా భర్తీ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కంపెనీ వివరణ ఇచ్చింది. ధరల పెంపు విధానం కారు మోడల్, వేరియంట్‌ను వేర్వేరుగా ఉంటుందని, కార్ల ఎక్స్-షోరూమ్ ధరలపై ఈ పెంపు అమలవుతుందని ఆడి ఇండియా డైరెక్టర్ బల్బీర్ సింగ్ దిల్లో స్పష్టం చేశారు.




# 3.21 శాతానికి పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం



దేశ రిటైల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలకు సంబంధించి వినియోగదారుల ధరల ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం(సీపీఐ) 3.21 శాతానికి చేరుకుంది.దీనికి ప్రధానంగా అంతర్జాతీయంగా వాణిజ్య, భౌగోళిక రాజకీయ పరిణామాల ప్రభావంతో పాటు కీలక ఆహారపదార్థాలు, దుస్తులు, వినియోగ వస్తువుల ధరలు పెరగడమే కారణం. ఈ మేరకు కేంద్ర గణాంక కార్యాలయం(ఎన్ఎస్ఓ) గురువారం డేటాను విడుదల చేసింది. కొత్త 2024 బేస్ ఇయర్ సిరీస్ ప్రకారం.. జనవరిలో 2.75 శాతంగా నమోదైన రిటైల్ ద్రవ్యోల్బణం, గత నెలలో 47 బేసిస్ పాయింట్లు పెరిగింది. అయితే, ఇప్పటికీ సీపీఐ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) 4 శాతం లక్ష్యం కంటే తక్కువగానే ఉంది. ఎన్ఎస్ఓ డేటా ప్రకారం, ముఖ్యంగా రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకు ఆహార పదార్థాలు, బంగారం, వెండి లాంటి విలువైన లోహాల ధరలు పెరగడం, ఇదే సమయంలో మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు పుంజుకోవడం వంటి అంశాలు ప్రభావితం చేశాయి. ఫిబ్రవరిలో కూరగాయలు, తృణ ధాన్యాల ధరలు పెరగడంతో ఆహార ద్రవ్యోల్బణం 3.75 శాతానికి చేరింది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాల్లో ధరల ఒత్తిళ్లు కొంచెం ఎక్కువగా ఉండటంతో పట్టణ ద్రవ్యోల్బణం 3.32 శాతంగా, గ్రామీణ ద్రవ్యోల్బణం 3.07 శాతంగా నమోదైంది.

### ఫుడ్ డెలివరీలపై తీవ్ర ప్రభావం
## చూపుతున్న ఎల్‌పీజీ సంక్షోభం



పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే రెస్టారెంట్లు, చిన్న చిన్న హోటళ్లు ఎల్‌పీజీ గ్యాస్ కొరత వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.ఈ పరిస్థితి కొన్ని రంగాలలో ధరలు పెరుగుదల, తక్కువ ఉత్పత్తి లాంటి ఆందోళనలను రేకెత్తిస్తోంది. అయితే, ఈ సంక్షోభం ఫుడ్ డెలివరీ రంగంపైనా ఎక్కువగా ఉందని, పూర్తిగా ఈ రంగం కార్యకలాపాలు దెబ్బతినేల ఉన్నాయని గిగ్ వర్కర్స్ యూనియన్ చెబుతోంది. దీనికి సంబంధించి గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ సర్వీస్ వర్కర్స్ యూనియన్(జీఐపీఎస్‌డబ్ల్యూయూ) సోషల్ డియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఎల్‌పీజీ గ్యాస్ కొరత ఎక్కువ సమస్యను సృష్టించింది. దీనివల్ల డెలివరీ ఏజెంట్లకు పనుల్లేవని పేర్కొంది. రెస్టారెంట్లు, ధాబాలు, క్లౌడ్ కిచెన్‌లు, క్యాటరింగ్ సేవలు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులు తమ దుకాణాలను మూసేయాల్సి వచ్చింది. ఇప్పటికే జొమాటో, స్విగ్గీ లాంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఆర్డర్లు 50-60 శాతం క్షీణించాయి. డెలివరీ ఏజెంట్ల నుంచి తమకు పెద్ద ఎత్తున ఎంక్వైరీలు వస్తున్నాయి. రోజుకు 30 డెలివరీలు చేసే ఉద్యోగులు కూడా ఇప్పుడు 5-10 మాత్రమే చేస్తున్నారు. డెలివరీలు తగ్గిపోవడం వల్ల కంపెనీలు కూడా ఏజెంట్ల ఐడీలను ఇన్-యాక్టివ్ చేసే ప్రమాదం ఉంది. దీని పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని యూనియన్ తెలిపింది. గిగ్ కార్మికులకు స్థిరమైన వేతనాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు లేవని, సరఫరా షాక్‌లు, ఆర్థిక అంతరాయాల సమయంలో వారు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అత్యవసర జోక్యం కోరుతూ కేంద్ర కార్మిక శాఖకు లేక రాశామని యూనియన్ పేర్కొంది.

# రూ.49,999 కే టీవీఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్



టీవీఎస్ మోటార్ కంపెనీ తన సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ టీవీఎస్ ఆర్బిటర్ ద్వారా భారత ఈవీ మార్కెట్లో సరికొత్త విప్లవానికి తెరలేపింది. పెట్రోల్ ధరల భారం పెరుగుతున్న తరుణంలో, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ అనే వినూత్నమైన సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల వినియోగదారులు స్కూటర్ కొనేటప్పుడు బ్యాటరీ ధరను చెల్లించాల్సిన అవసరం లేదు. ఫలితంగా, టీవీఎస్ ఆర్బిటర్ వీ1 బేస్ వేరియంట్‌ను కేవలం ?49,999 (ఎక్స్‌షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధరకే సొంతం చేసుకోవచ్చు. ఒకవేళ రు బ్యాటరీని కూడా కొనుగోలు చేయాలనుకుంటే, ఈ స్కూటర్ ధర ?84,500 గా ఉంటుంది. ఈ స్కీమ్ కింద బ్యాటరీ కోసం నెలకు కేవలం రూ. 862 నుండి ప్రారంభమయ్యే అద్దె ప్లాన్లను కంపెనీ ఆఫర్ చేస్తోంది. దీనివల్ల స్కూటర్ కొనుగోలు చేసేటప్పుడు అయ్యే ప్రారంభ పెట్టుబడి గణనీయంగా తగ్గుతుంది. సాంకేతిక వివరాల్లోకి వెళితే, టీవీఎస్ ఆర్బిటర్ ప్రధానంగా రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. ఆర్బిటర్ వీ1 మోడల్ 1.8 *చిష్త బ్యాటరీతో వస్తుంది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 86 కిలోటర్ల (ఎఆఅ) రేంజ్ ఇస్తుంది. ఇక ప్రీమియం మోడల్ అయిన ఆర్బిటర్ వీ2 ధరను కంపెనీ 99,900 గా నిర్ణయించింది. ఇందులో అమర్చిన 3.1 *చిష్త భారీ బ్యాటరీ ద్వారా ఏకంగా 158 కిలోటర్ల మేర ప్రయాణించవచ్చు. ఈ రెండు స్కూటర్లలోనూ 34 లీటర్ల విశాలమైన 'అండర్ సీట్ స్టోరేజీ' ఉంది, ఇది రెండు హెల్మెట్లు పెట్టుకోవడానికి వీలుగా డిజైన్ చేయబడింది. అదనంగా, ఈ స్కూటర్లకు 5 ఏళ్లు లేదా 70,000 కిలోటర్ల వరకు బ్యాటరీ వారంటీని కంపెనీ అందిస్తోంది. వినియోగదారులకు బ్యాటరీ లైఫ్, అలాగే నిర్వహణపై పూర్తి భరోసాను ఇస్తుంది. ఈ స్కూటర్ కేవలం బడ్జెట్ ధరకే పరిమితం కాకుండా, అత్యున్నత సాంకేతిక ఫీచర్లతో నిండి ఉంది. ఇందులో 5.5 అంగుళాల ఎల్‌సీడీ క్లస్టర్ ఉంది. ఇది స్మార్ట్‌కనెక్ట్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అందిస్తుంది. దీని ద్వారా కాల్, ఎస్సెమ్మెస్ అలర్ట్‌లు, టర్న్ బై టర్న్ నావిగేషన్ వంటి సదుపాయాలను రైడర్ పొందవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా, టీవీఎస్ ఇందులో వాట్సప్ ద్వారా పేరెంట్ కంట్రోల్ అనే ప్రత్యేక ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. దీని ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలు స్కూటర్ నడిపేటప్పుడు వారి ప్రయాణాన్ని పర్యవేక్షించవచ్చు. హిల్ హోల్డ్ అసిస్ట్, క్రూయిజ్ కంట్రోల్, రివర్స్ పార్క్ అసిస్ట్ వంటి ఫీచర్లు నగర ట్రాఫిక్‌లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయి.

## ఆగని స్టాక్ మార్కెట్ల నష్టాలు



భారతీయ ఈక్విటీ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. పెరుగుతున్న చమురు ధరలు, బలహీన గ్లోబల్ మార్కెట్లు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు కొనసాగుతుండటంతో ఈక్విటీలపై ఒత్తిడి పెరిగింది. క్రూడ్ ధర ల ప్రభావం మనదేశంపై ఎక్కువగా ఉంటుంది. ఇది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను పెంచుతాయని, కరెంట్ ఖాతా లోటును పెంచుతాయనే ఆందోళనలు నెలకొన్నాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 829.29 పాయింట్లు క్షీణించి 76,034కు, నిఫ్టీ 227.70 పాయింట్లు నష్టపోయి 23,639 వద్ద ముగిశాయి. కీలక ఆటో, బ్యాంకింగ్, కేపిటల్ గూడ్స్ రంగాలలో అనేక కీలక కంపెనీల స్టాక్‌లలో అమ్మకాలు కనిపించాయి. దీనివల్ల ఇన్వెస్టర్లు ఒక్క రోజే రూ. 5.63 లక్షల కోట్లు నష్టపోయారు. బీఎస్ఈ మార్కెట్ క్యాప్ రూ. 436.27 లక్షల కోట్లకు చేరుకుంది.

# సమంత ఫ్యాషన్ బ్రాండ్ 'ట్రూలీ SMA' పాంటలూన్స్‌లోకి..




భారతదేశంలో అత్యంతగా అభిమానించే, విశ్వసనీయ ఫ్యాషన్ రిటైలర్ అయిన పాంటలూన్స్ తాజాగా నటి, ఫ్యాషన్ ఐకాన్ సమంతా రూత్ ప్రభు స్థాపించిన సమకాలీన ఫ్యాషన్ లేబుల్ ట్రూలీ SMA ఆవిష్కరణను ప్రకటించింది. పాంటలూన్స్‌లో ట్రూలీ SMA ఈ మొదటి ఆవిష్కరణ కార్య క్రమం అనేది పాంటలూన్స్ ప్రచారకర్తగా నటితో ఈ బ్రాండ్ కొనసాగుతున్న అనుబంధాన్ని కూడా నిర్మిస్తుం ది, భాగస్వామ్యాన్ని మరింత లోతుగా మిళితం చేస్తుంది. ఆధునిక భారతదేశ మారుతున్న శైలిని ప్రతిబింబించే ఆలోచనాత్మకంగా క్యూరేటెడ్ లేబుల్స్‌ను కస్టమర్లకు అందించే పాంటలూన్స్ నిబద్ధతను ఈ బ్రాండ్ ప్రవేశం మరింత బలపరుస్తుంది. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ నుండి వచ్చిన పాంటలూన్స్ అనేది యువతకు నచ్చే ఉల్లాసభరితమైన, సరికొత్త ఫ్యాషన్ గమ్యస్థానం.నేటి మహిళలు తన వార్డ్‌రోబ్ నుండి ఏమి కోరుకుంటున్నారో స్పష్టంగా అర్థం చేసుకుని, పాంటలూన్స్ తన ఫ్యాషన్ పోర్ట్‌ఫోలియోను ఆకాంక్ష మరియు ప్రాప్యతను సమతుల్యం చేసే బ్రాండ్‌లతో విస్తరిస్తూనే ఉంది. నిజంగా SMA ఈ ప్రయాణానికి ఒక సహజమైన జోడింపు, ఇది విశ్వాసం, సౌకర్యం, వ్యక్తిత్వంలో పాతుకు పోయిన దృక్పథాన్ని తీసుకువస్తుంది.హైదరాబాద్‌లోని ఫ్లాగ్‌షిప్ పాంటలూన్స్ స్టోర్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సమంత ప్రత్యేక సులభ శైలిని, అధిక-నాణ్యత, రోజువారీ కార్యాచరణతో మిళితం చేసే బ్రాండ్‌ను మొదటిసారిగా చూడటానికి అభిమా నులు, ఫ్యాషన్ ఔత్సాహికులు ఈ కార్యక్రమానికి భారీగా హాజరయ్యారు. హై-ఎనర్జీ రిటైల్ సెట్టింగ్‌లో అతి థులు ట్రూలీ SMAని దగ్గరగా అనుభూతి చెందడంతో, వ్యక్తిగత శైలి, స్వీయ-వ్యక్తీకరణ, సులభమైన డ్రెస్సింగ్ గురించిన సంభాషణలతో పాంటలూన్స్ స్టోర్ ప్రాణం పోసుకుంది.ఈ ఆవిష్కరణ గురించి పాంటలూన్స్ మరియు OWND! చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంగీత తన్వాని మాట్లాడు తూ, "పాంటలూన్స్‌లో, మా కస్టమర్లతో మమేకమయ్యే ఫ్యాషన్‌ను తీసుకురావడంపై మా దృష్టి ఉంది. నిజంగా SMA ఒక సులభ శైలికి ఆధునిక సున్నితత్వాన్ని కలిగి ఉంది. ఇది మా దార్శనికతకు అందంగా సరిపోతుంది. ఎంపిక చేసిన స్టోర్‌లలో బ్రాండ్‌ను పరిచయం చేయడానికి, హైదరాబాద్‌లో ప్రత్యేక ఆవిష్కరణ తో ఈ మైలురాయిని వేడుక చేసుకోవడానికి మేం సంతోషిస్తున్నాం. ఇది సమంతతో మా కొనసాగుతున్న అనుబంధంలో ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని కూడా సూచిస్తుంది'' అని అన్నారు. సమంతా రూత్ ప్రభు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "నిజంగా SMA నాకు చాలా ముఖ్యమైనది. నేను ప్రామాణికమైన, సాధికారత కలిగించే దుస్తులను సృష్టించాలనుకున్నాను – అవి రోజువారీ జీవితంలో మీతో కదిలే భాగాలు. పాంటలూన్స్‌లో ట్రూలీ SMAని ప్రారంభించడం చాలా బాగుంది ఎందుకంటే ఇది బ్రాండ్‌తో నా అనుబంధాన్ని ముందుకు తీసుకెళుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న మహిళలకు ట్రూలీ SMA కలెక్షన్‌ను అందించడానికి ఇది మాకు వీలు కల్పిస్తుంది. హైదరాబాద్ ఈ ప్రయాణంలో ప్రారంభ వరుసలో ఉండటం నిజంగా ప్రత్యేకమైనదిగా అనిపిస్తుంది'' అని అన్నారు. సమంతా వ్యక్తిగత ప్రామాణికత, బుద్ధిపూర్వక జీవన తాత్వికత నుండి పుట్టిన ట్రూలీ SMA సరళంగా, సులభంగా, బహుముఖంగా ఉండేలా రూపొందించబడింది. తొలి కలెక్షన్‌లో బహుముఖ కో-ఆర్డ్స్, టాప్స్, డ్రెస్సులు, సెపరేట్‌లతో సహా రోజువారీ వార్డ్‌రోబ్ అవసరాల శ్రేణి ఉంది. ఇవి సౌకర్యం, రిపిటీషన్, సులభ శైలి కోసం రూపొందించబడ్డాయి – నిజ జీవితంలో సజావుగా కదిలే భాగాలు.పాంటలూన్స్‌లో ప్రారంభించడం ద్వారా, ట్రూలీ SMA ఇప్పుడు ప్రధాన భారతీయ మెట్రోలలో తక్షణ ఉనికిని పొందింది.




## అలాంటివి జట్టు బలోపేతంకి కృషి చేసాయి



టీ20 ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, మూడోసారి భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. భారత జట్టు ఈ విజయంతో మూడు టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన తొలి జట్టుగా చారిత్రక రికార్డును నెలకొల్పింది. ప్రపంచకప్ గెలిచిన తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, జట్టు పుంజుకున్న తీరు వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ, దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి తర్వాత జట్టును తిరిగి గాడిలో పెట్టేందుకు తెర వెనుక జరిగిన ప్రయత్నాలను వివరించాడు. "ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ ప్రాక్టీస్ సెషన్లలో అత్యుత్తమ ఫీల్డర్‌కు రూ.10,000 నగదు బహుమతిని ప్రవేశపెట్టారు. ఇది ఆటగాళ్లలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అలాగే, సౌతాఫ్రికాతో ఓటమి తర్వాత మా వీడియో అనలిస్ట్ గత రెండేళ్ల ప్రదర్శనతో పది నిమిషాల వీడియోను చూపించారు. బ్యాటర్ల కోసం బాహుబలి పాటతో, బౌలర్ల కోసం 'ఓ షేరా తీర్ తే తాజ్' పాటతో ఆ వీడియోలను రూపొందించారు.

# హైజంప్‌లో క్లీన్‌స్వీప్
## 16 స్వర్ణ పతకాలతో టాప్‌లో భారత్




ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ఫ్రిలో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. తొలిరోజు భారత్‌కు రెండు స్వర్ణపతకాలతో సహా ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఫైనల్‌కు చేరి పతకాలు ఖాయం చేశారు. తొలిరోజు పోటీల్లో భాగంగా గురువారం జరిగిన హైజంప్‌లో భారత పారా అథ్లెట్లు పతకాలన్నీ సాధించి క్లీన్‌స్వీప్ చేశారు. పురుషుల హైజంప్ టి-42లో సైలేష్ (1.84.) స్వర్ణ పతకం కైవసం చేసుకోగా.. రామ్‌సింగ్ భారు(1.65.), లోకేశ్ మాత్రా (1.60.) రజత కాంస్య పతకాలను సాధించారు. హైజంప్ టి-44 విభాగంలో ప్రవీన్ కుమార్ స్వర్ణ పతకంతో సత్తా చాటాడు. 1.96. జంప్ చేసి అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా.. ఉన్ని రేణు (1.86.), బంటి (1.83.) రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఇక మహిళల 100. టి-35/టి-37 విభాగంలో ప్రీతిపాల్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఆమె 14.46సెకన్లలో గమ్యానికి చేరి ప్రథమస్థానంలో నిలువగా.. రష్యాకు చెందిన మార్గరిటా 16.25 సెకన్లు రెండో స్థానంతో రజత పతకం, కరినా మఛుల్కాయా 17.38సెకన్లలో గమ్యానికి చేరి మూడో స్థానంతో కాంస్య పతకాన్ని సాధించారు. పురుషుల డిస్కస్ త్రో లోనూ భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విభాగంలో మూడు పతకాలూ భారత ఆథ్లెట్లకే దక్కాయి. ఎఫ్-11/ఎఫ్-12 విభాగంలో మోను 34.30. త్రో చేసి ప్రథమ స్థానంలో నిలువగా.. ప్రవీణ్ శర్మ(32.90.), సంజరు రెడ్డి నీలమ్ (30.15.) రెండు, మూడు స్థానాలతో పతకాలను సాధించారు. ఇక పురుషుల డిస్కస్ త్రో ఎఫ్-37లో రిషి రాజ్, మహిళల 1500. టి-11/టి-12లో సౌమ్య 5నిమిషాల 18:94సెకన్లు గమ్యానికి చేరి భారత్‌కు స్వర్ణ పతకాలను అందించారు. ఇక పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-43, ఎఫ్-44, ఎఫ్-45 విభాగాల్లో పారిస్ పారా ఒలింపిక్స్ ఛాంపియన్ సుమిత్ అంటిల్ స్వర్ణ *తకంతో మెరిసాడు. గురువారం జరిగిన ఫైనల్లో సుమిత్ 69.25. విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఇక పుష్పేంద్ర సింగ్(56.91.), పూనమ్ రామ్(49.48.) రజత, కాంస్య పతకాలను సాధించారు. దీంతో ఈ విభాగంలోనూ భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. దీంతో రెండోరోజు పోటీలు ముగిసేసరికి భారత్ 16స్వర్ణాలతో పాటు 43పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## కిరాణా షాపు నడిపిస్తోన్న వరల్డ్ కప్ హీరో !



టీ20 ప్రపంచ కప్ 2026 టైటిల్ సాధించిన భారత జట్టులో వరుణ్ చక్రవర్తి ఉన్న సంగతి తెలిసిందే. మిస్టరీ స్పిన్నర్ గా భారత జట్టుకు సెలెక్ట్ అయిన వరుణ్ చక్రవర్తి, టీ20 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించాడు. ఇండియాకు వరల్డ్ కప్ తేవడంలో తన వంతు కృషి చేశాడు. ఇక టైటిల్ గెలిచిన తర్వాత తన సొంతూరు చెన్నైకి వెళ్ళిపోయాడు వరుణ్ చక్రవర్తి. ఈ సందర్భంగా ఓ కిరాణా కొట్టులో కూర్చొని అందరికీ షాక్ ఇచ్చాడు. బీదర్ లో పుట్టి పెరిగిన వరుణ్ చక్రవర్తి, చెన్నైలో సెటిల్ అయ్యాడు. వరుణ్ చక్రవర్తిది మిడిల్ క్లాస్ ఫ్యామిలీ. ఆర్కిటెక్ట్ చదివిన వరుణ్ చక్రవర్తి ఆ తర్వాత క్రికెట్ వైపు అడుగులు వేశాడు. ఈ తరుణంలోనే ఐపిఎల్ టోర్నమెంట్ లో రాణించి.. భారత జట్టులోకి ప్రవేశించాడు. అందరూ స్పిన్నర్ల కంటే వరుణ్ చక్రవర్తి చాలా భిన్నం. అతని బౌలింగ్ అర్థం చేసుకోవాలంటే, సాధన చేయాల్సిందే. అందుకే భారత జట్టులో అతనికి సముచిత అవకాశం వస్తుంది. కుల్దీప్ యాదవ్ లాంటి ప్లేయర్స్ ను పక్కకు పెట్టి మరి, వరుణ్ చక్రవర్తికి అవకాశాలు ఇస్తున్నారు. అయితే మొన్న వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ప్రస్తుతం తన సొంతూరులోనే ఉంటున్నాడు వరుణ్. ఈ సందర్భంగా ఓ కిరాణా కొట్టులో దర్శనమిచ్చాడు. దీంతో వరల్డ్ కప్ హీరో కిరాణా కొట్టు నడిపిస్తున్నాడని సోషల్ డియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే వరుణ్ చక్రవర్తికి సంబంధించిన సన్నిహితులదే ఆ దుకాణం. చిన్నప్పటి నుంచి అక్కడే తిరిగేవాడు వరుణ్ చక్రవర్తి. అయితే సక్సెస్ అయి ఉన్నత స్థాయికి వెళ్లిన తర్వాత కూడా తన మూలాలను మర్చిపోకుండా సింప్లిసిటీని ప్రదర్శించాడు. ఎప్పటిలాగానే, ఆ కిరాణా షాప్ లో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నాడు.

## యువరాజ్ ట్రైనింగ్ లో మరో భారత క్రికెటర్

లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ వచ్చే ఐపీఎల్ సీజన్‌లో అద్భుతంగా రాణించే దిశగా అడుగులు వేస్తున్నాడు. ఇందులో భాగంగానే గంటల తరబడి ప్రాక్టీస్ కూడా చేస్తున్నాడు. ముఖ్యంగా



యువరాజ్ సింగ్ ఆధ్వర్యంలో రిషబ్ మంత్ ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టాడు. ఇప్పటికే నాలుగు రోజుల పాటు ముంబైలో బ్యాటింగ్ సెషన్లు జరిగాయి. గతంలో అభిషేక్ శర్మ, భారత వన్డే కెప్టెన్ గిల్ లాంటి ప్లేయర్లకు యువరాజు శిక్షణ అందించిన సంగతి తెలిసిందే. యువరాజు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఈ ఇద్దరు ప్లేయర్లు, ఇప్పుడు భారత జట్టును ఏలుతున్నారు. అయితే ప్రస్తుతం రిషబ్ పంత్ దారుణమైన ఫామ్ లో ఉన్నాడు. ఇలాంటి నేపథ్యంలో యువరాజు సింగ్ ( జబీలతీజీత *తినిణష్త) ఆధ్వర్యంలోర నింగ్ తీసుకుంటున్నాడు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ గా మారాయి. అయితే ఇవి చూసిన క్రికెట్ అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. ఇకపై రిషబ్ పంత్ 2.0 వెర్షన్ చూడబోతున్నామని వెల్లడిస్తున్నారు. యువరాజ్ సింగ్ ఆధ్వర్యంలో రిషబ్ పంత్ కచ్చితంగా రాటు తేలుతాడని అంటున్నారు. ఈ శిక్షణ ప్రతిఫలం ఐపీఎల్ 2026లో స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు. మరి యువరాజు సింగ్ ఆధ్వర్యంలోర నింగ్ తీసుకుంటున్న రిషబ్ పంత్... మరో అభిషేక్ శర్మ లాగా ఆడతాడా? లేక ఎప్పటి లాగా విఫలమవుతాడా అనేది చూడాలి.

### 'సన్‌రైజర్స్' జట్టులోకి
## పాక్ స్పిన్నర్ అబ్రార్..

ఇంగ్లాండ్‌లో గురువారం జరిగిన 'ది హండ్రెడ్' లీగ్ వేలంలో పాక్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన సన్‌రైజర్స్ లీడ్స్ కొనుగోలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ రూ.2.34 కోట్లకు జట్టులోకి తీసుకుంది. మరో ఫ్రాంచైజీ ట్రెంట్ రాకెట్స్‌తో పోటీపడి మరి అతన్ని దక్కించుకుంది. వేలంలో కావ్యా మారన్ కూడా పాల్గొంది. 2009 లో ఐపీఎల్ నుంచి పాక్ క్రికెటర్లను నిషేధం విధించినప్పటి నుంచి ఓ పాక్ క్రికెటర్‌తో భారత్‌కు చెందిన ఫ్రాంచైజీ ఒప్పందం చేసుకోవడం ఇదే తొలిసారి. అబ్రార్‌ను 'సన్‌రైజర్స్' కొనుగోలు చేయడంపై భారత అభిమానులు మండిపడుతున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత అబ్రార్ భారత్‌ను అవమానించాలే పోస్టు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ.. కావ్య మారన్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. వేలంలో 13 మంది



పాక్ ప్లేయర్లు పాల్గొన్నారు. మరో స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్‌ను బర్మింగ్‌హామ్ సొంతం చేసుకుంది. హారిస్ రవూఫ్, షాదాబ్ ఖాన్, సైమ్ అయూబ్‌లపై ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు.

## ఒక ఇంటివాడు కాబోతున్న కుల్దీప్ యాదవ్



టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన చిన్ననాటి స్నేహితురాలు వంశికతో కలిసి ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రం ముస్సోరీ వేదికగా రేపు వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.ఈ హై-ప్రొఫైల్ వివాహం కోసం ముస్సోరీలోని చారిత్రక సావోయ్ హోటల్‌లో ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. పెళ్లి కోసం హోటల్‌ను మొత్తం బుక్ చేశారు. ఈ హోటల్‌లోని 80 గదులతో పాటు సపంలోని ఇతర లగ్జరీ హోటళ్లలో కూడా గదులను రిజర్వ్ చేశారు. అతిథులు, కుటుంబ సభ్యులు, భద్రతా సిబ్బంది కోసం ఈ భారీ ఏర్పాట్లు చేసినట్లు హోటల్ యాజమాన్యం వెల్లడించింది. రెండు మూడు రోజుల పాటు ఈ హోటల్ ఇతరులకు అందుబాటులో ఉండదని స్పష్టం చేసింది. ఈ వేడుకకు టీమిండియా ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా సహా పలువురు ప్రముఖులు హాజరు కానున్నారని తెలుస్తోంది.

వుదయం సినిమా
MOVIE TIME!

## నెట్‌ఫ్లిక్స్ ఐలైన్‌ను లాంచ్ చేసిన సీఎం

హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్ కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు, హీరో నిర్మాత రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఇండియా హెడ్ మోనికా షెర్గిల్ పాల్గొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్యాలయం ప్రారంభం కావడం హైదరాబాద్‌లో ఎంటర్టైమెంట్ రంగానికి ఒక గర్వకారణమైన ఘట్టంగా నిలిచింది. ఈ స్టూడియో ప్రారంభంతో హైదరాబాద్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మరింత బలపడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ ప్రారంభంతో ఓటీటీ కంటెంట్ ప్రొడక్షన్, టెక్నాలజీ, క్రియేటివ్ అవకాశాలు మరింత విస్తరించనున్నాయి.



# వృషకర్మ
## బిటిఎస్ స్టిల్స్ రిలీజ్



యువ సామ్రాట్ నాగ చైతన్య తన అప్ కమింగ్ నెవర్ బిఫోర్ మిథికల్ స్పెక్టకిల్ 'వృషకర్మ' కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నారు. 'విరూపాక్ష'తో బ్లాక్ బస్టర్ సాధించిన కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్‌విసిసి, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ వెంచర్‌ను సమర్పిస్తున్నారు. బివిఎస్ ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు.

ఇటీవల విడుదలైన 'వృషకర్మ' గ్లింప్స్ అన్ని ప్లాట్‌ఫామ్‌లు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను పొందింది. వెంటనే వైరల్ అయ్యి భారీ సంచలనాన్ని సృష్టిస్తోంది. ఇంటెన్స్ విజువల్స్, పవర్ ఫుల్ వరల్డ్ బిల్డింగ్ అందరినీ ఆశ్చర్యపరిచాయి, సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.

మేకర్స్ ఈరోజు యువ సామ్రాట్ నాగ చైతన్యను ఫియర్సెస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో ప్రజెంట్ చేసే సరికొత్త బిటిఎస్ స్టిల్‌స్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫోటోలు పాత్ర కోసం ఆయన చేసిన కఠినమైన ట్రాన్స్‌ఫర్మేషన్, అలాగే అర్జున్ పాత్రను సహజంగా తెరపై చూపించేందుకు పెట్టిన అంకితభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

ఒక బిటిఎస్ స్టిల్‌లో చైతన్య ఇంటెన్స్ గా వర్కౌట్ చేస్తూ కనిపిస్తున్నారు. ఆ ఫోటోలో ఆయన ప్రత్యేకంగా ఈ పాత్ర కోసం తీర్చిదిద్దుకున్న లీన్, చిసెల్డ్ ఫిజిక్ స్పష్టంగా కనిపిస్తోంది. వృషకర్మ ప్రపంచంలో పావర్ ఫుల్ అర్జున్ పాత్రను పోషించేందుకు ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం ఈ ట్రాన్స్ ఫర్మేషన్ ద్వారా వెల్లడవుతోంది.

మరో స్టిల్‌లో చైతన్య గాయాలతో, యుద్ధానికి సిద్ధమైన యోధుడిలా కనిపిస్తున్నారు. ఈ రఫ్ అండ్ రగ్డ్ లుక్ సినిమాలో ఉండబోయే హైఆక్టేన్ యాక్షన్‌తో పాటు ఎమోషన ని సూచిస్తోంది. ఇది చైతన్య కెరీర్‌లో ఇప్పటివరకు ఎన్నడూ కనిపించని ఇంటెన్స్ ఆన్‌స్క్రీన్ అవతార్‌లలో ఒకటిగా నిలవనుంది. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా మిస్టరీ, మైథాలజీ, యాక్షన్ అంశాలను కలిపి ఒక గొప్ప సినీమాటిక్ అనుభూతిని అందించబోతుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో వృషకర్మపై ఆసక్తి మరింత పెరిగింది. బిగ్ స్క్రీన్ పై నాగ చైతన్య పవర్ ఫుల్, విభిన్నమైన నటనను చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా జోరుగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల థియేట్రికల్ హక్కులు సుమారు ₹45 కోట్లకు అమ్ముడయ్యాయి. ఈ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది.

# బైకర్ కోసం శర్వా ట్రైనింగ్



చార్మింగ్ స్టార్ శర్వా మోస్ట్ ఎవైటెడ్ స్పోర్ట్స్ డ్రామా బైకర్ ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో, ప్రతిష్టాత్మక బ్యానర్ యువి క్రియేషన్స్ నిర్మాణంలో భారతదేశపు మొట్టమొదటి కంప్లీట్ మోటోక్రాస్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ప్రతి కొత్త అప్‌డేట్ తో ఉత్సాహాన్ని పెంచుతూనే ఉంది. క్యారెక్టర్ గ్లింప్స్, సినిమాలోని మొదటి రెండు సింగిల్స్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శర్వా బైకర్ కోసం టాప్ గేర్‌లోకి మారారు. ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ వీడియో చూస్తే ఈ ప్రాజెక్ట్ కోసం ఎంత కష్టపడ్డారో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పుడాయన శరీరం మరింత లీన్‌గా, అథ్లెటిక్‌గా కనిపిస్తోంది. చక్కగా తీర్చిదిద్దిన మిడ్ సెక్షన్, కట్ షోల్డర్స్, డిఫైన్డ్ అప్పర్ బాడీ ఆయన నెలల తరబడి చేసిన కఠినమైన ట్రైనింగ్‌ను చూపిస్తున్నాయి. ఇది కేవలం లుక్ కోసం చేసిన మార్పు కాకుండా, పద్ధతిగా ప్లాన్ చేసిన ఫిట్ నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్. మోటోక్రాస్ రేసింగ్ ప్రపంచాన్ని నిజంగా చూపించేందుకు శర్వా ప్రత్యేకమైన ట్రైనింగ్‌ను తీసుకున్నారు. ఆయన వర్కౌట్ స్‌లో స్ట్రెంగ్త్ సర్క్యూట్స్, కోర్ స్టెబిలైజేషన్ ఎక్సర్‌సైజులు, ఎక్స్‌ప్లోసివ్ పవర్ డ్రిల్స్ ఉన్నాయి. భారీ టార్క్ ఉన్న మోటార్ సైకిళ్లను అత్యంత వేగంతో నియంత్రించాల్సిన మోటోక్రాస్ రేసింగ్ కి తగినట్లు ఈ ట్రైనింగ్ రూపొందించబడింది.



# ఆయా షేర్ కోసం 2.5 ఎకరాల భారీ సెట్







'ది ప్యారడైజ్' చిత్రంలోని "ఆయా షేర్" పాట ఈ ఏడాది బిగ్గెస్ట్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. పలు భాషల్లో మిలియన్ల వ్యూస్ సాధించడంతో పాటు, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో వైరల్ గా రీక్రియేట్ అవుతోంది. ఈ పాటలో చూపించిన ప్రపంచాన్ని తీర్చిదిద్దేందుకు మేకర్స్ ఒక భారీ స్లమ్ సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఇందులో హీరోను స్లమ్‌ల సామ్రాట్‌లా చూపించేలా ప్రత్యేకంగా సెట్స్ రూపొందించారు.

టీజర్ విడుదలైనప్పటి నుంచి ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ప్రేక్షకుల నుంచి వచ్చిన అద్భుతమైన స్పందనతో పాటు సోషల్ మీడియాలో భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. ది ప్యారడైజ్ ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటిగా నిలిచింది

ఇటీవల విడుదలైన "ఆయా షేర్" పాట రా ఎనర్జీ, స్ట్రైకింగ్ విజువల్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ పాటకు వచ్చిన గ్రాండ్ లుక్ వెనుక ప్రధాన కారణం ఆర్ట్ డిపార్ట్‌మెంట్ రూపొందించిన అద్భుతమైన సెట్స్. గ్రాండియర్‌తో పాటు సహజత్వాన్ని కలిపి ఈ సెట్స్ రూపొందించారు.

అత్యంత ఆకట్టుకునే సెటప్‌లలో ఒకటి హీరో హౌస్ (కమాన్ సెట్). హీరో పవర్‌ఫుల్ డిప్ మోమెంట్ కోసం ప్రత్యేకంగా ఈ భారీ నిర్మాణాన్ని రూపొందించారు. ఈ నిర్మాణం వెడల్పు 60 అడుగులు, ఎత్తు 45 అడుగులు, లోతు 25 అడుగులతో నిర్మించబడింది. మొదట ఈ సెట్‌ను 30 అడుగుల వెడల్పుతో నిర్మించగా, తర్వాత ఇరువైపులా 15 అడుగుల చొప్పున విస్తరించి మొత్తం వెడల్పును 60 అడుగులకు పెంచారు. దాదాపు 25 మంది కార్మికులు సుమారు 20 రోజుల పాటు శ్రమించి ఈ భారీ నిర్మాణాన్ని పూర్తి చేశారు. సెట్ చుట్టు పక్కల వాతావరణంలో సహజంగా కలిసిపోయేలా ప్రత్యేక ఏజింగ్ టెక్నిక్స్ ఉపయోగించి దాన్ని మరింత సహజంగా కనిపించేలా తీర్చిదిద్దారు.

వాటర్ బాడీ విలేజ్ సెట్ మరో హైలెట్. ఇది 2.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడింది. ఇందులో డమ్మీ నిర్మాణాలు కాకుండా పూర్తిగా నిర్మించిన 60 ఇళ్లు ఉన్నాయి. దా దా పు 50 మంది కార్మికులు 30 రోజుల పాటు శ్రమించి ఈ గ్రామాన్ని నిర్మించారు. ఒకేసారి సుమారు 500 మంది ఉండేలా ఈ గ్రామాన్ని డిజైన్ చేశారు. వాటర్ బాడీ కోసం 100 ట్యాంకర్ల నీటిని తీసుకువచ్చి ఏడు రోజుల పాటు నింపారు. అదనంగా నీటిని నిల్వ ఉంచేందుకు 20 అడుగులు × 20 అడుగుల పరిమాణంతో, 20 అడుగుల లోతు ఉన్న ఒక చెరువును కూడా నిర్మించారు.

నిర్మాణంలో భాగంగా మరో భారీ డంప్ యార్డ్ సెట్ కూడా నిర్మించారు. ఇది 120 అడుగుల పొడవు, 50 అడుగుల వెడల్పు, 30 అడుగుల ఎత్తుతో రూపొందించబడింది. దాదాపు 25 మంది సభ్యులతో కూడిన బృందం 30 రోజుల పాటు శ్రమించి ఈ సెట్‌ను నిర్మించింది. నిజమైన డంప్ యార్డ్ వాతావరణాన్ని ప్రతిబింబించేలా సహజమైన, నివసిస్తున్నట్లు అనిపించే లుక్ వచ్చేలా దీనిని డిజైన్ చేశారు.

ఈ సెట్స్ ను మరింత ప్రత్యేకంగా నిలిపింది ఏమిటంటే, ప్రకృతిని ఎక్కడా దెబ్బతీయకుండా నిర్మించారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ చాలా జాగ్రత్తగా ఈ నిర్మాణాలను సహజ భూభాగంలో కలిసిపోయేలా తీర్చిదిద్దింది. రియలిజం, సహజత్వం పెరగడానికి సహజ టెక్స్చర్లు, ఏజింగ్ టెక్నిక్స్ విస్తృతంగా ఉపయోగించారు. ప్రతి సెటప్‌ను అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసి రూపొందించారు. అవసరమైన అన్ని అనుమతులు పొందిన తర్వాతే ఈ నిర్మాణాలను పూర్తి చేశారు. ఈ అద్భుత నిర్మాణలతో ప్రేక్షకులకు "ఆయా షేర్" పాటలో చూసిన విజువల్ వరల్డ్ మెస్మరైజ్ చేసింది . "ది ప్యారడైజ్" వరల్డ్ బిగ్ స్క్రీన్ పై ఎంత గొప్ప అనుభూతిని అందించబోతోందో 'ఆయా షేర్' సాంగ్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది.





# మా రాముడు అందరివాడు నుంచి ఇడిసెల్లిపోయావా..



ఈ చిత్రాన్ని అనుముల ప్రొడక్షన్స్, శ్రీరామ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మిస్తున్నారు. యద్దనపూడి మైకేల్ దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాత అనుముల లక్ష్మణరావు ఈ చిత్రంలో విలన్ గా నటిస్తున్నారు. శ్రీరామ్ సరసన స్వాతి హీరోయిన్ గా కనిపించనుంది. సుమన్, సమ్మెట గాంధీ, నాగ మహేష్, బాహుబలి ప్రభాకర్, ఆనంద్ భారతి, జబర్దస్ అప్పారావు, చిట్టి బాబు, గడ్డం నవీన్, కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలో "మా రాముడు అందరివాడు" సినిమా పాన్ ఇండియా రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి చేతుల మీదుగా ఈ సినిమాలోని 'ఇడిసెల్లిపోయావా..' సాంగ్ లాంఛ్ చేశారు. ఈ పాటకు డైరెక్టర్ యద్ధనపూడి మైఖేల్ సాహిత్యాన్ని అందించి, నల్లగొండ గద్దర్ గా ప్రసిద్ధమైన నర్సారెడ్డి గారితో కలిసి పాడారు. 'ఇడిసెల్లిపోయావా..' సాంగ్ లాంఛ్ కార్యక్రమంలో హీరో శ్రీరామ్, నిర్మాత, నటుడు అనుముల లక్ష్మణరావు, డైరెక్టర్, సాంగ్ రైటర్ యద్ధనపూడి మైఖేల్, సింగర్ నల్లగొండ గద్దర్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"మా రాముడు అందరివాడు" సినిమాలో తండ్రిని కోల్పోయిన కొడుకు అలాగే గొప్ప వ్యక్తిని కోల్పోయామని ఊరి ప్రజలు కలిసి విషాధంతో పాడుకునే ఒక అద్భుతమైన పాట 'ఇడిసెల్లిపోయావా..'. ఈ పాట చాలా బాగుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ప్రశంసించారు. 'ఇడిసెల్లిపోయావా..' పాటను, పాట పోస్టర్స్ ను ఆయన లాంఛ్ చేసి, సాంగ్ విన్నారు. "మా రాముడు అందరివాడు" మూవీ మంచి విజయం సాధిస్తుందని ఆయన తన శుభాకాంక్షలు తెలిపారు.

# దిష్టిబొమ్మ ట్రైలర్ విడుదల !



కె.ఎస్.సినిమాస్ బ్యానర్ పై పూండ్ల ఉమాపతి సమర్పణలో శ్రీ అలిమేలుమంగమ్మ వారి ప్రొడక్షన్స్ లో ఆర్.గోపు నిర్మాణంలో రాబోతున్న చిత్రం దిష్టి బొమ్మ. ఆర్.గోపు బాలాజీ దర్శకత్వంలో , పుండాల ఉమాపతి, ఆర్.గోపు నిర్మాతలుగా ఉమేష్ రాయల్, గాయత్రి , మౌనిక, మురళి, అమిదాబ్, ముఖ్య పాత్రలుగా ఈ సినిమా రొపొందించబడింది.

ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు వి.ఎన్ ఆదిత్య విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "త్వరలో విడుదల కాబోతున్న దిష్టి బొమ్మ సినిమా సక్సెస్ అవ్వాలని, అందరికి మంచి పేరు రావాలని " తెలిపారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.